(b) Whether the Government deposited the cost of acquisition in the Court; and if so why the sites were not handed over to the Harijans till to-day ?

The Hon. Sri D. SANJIVAYYA:—

(a) No.

(b) Does not arise.

Salur - Mukkuba Road

* Q- 74. Sri P. GUNNAYYA:—Will the Hon. the Minister for Local Administration be pleased to state, whether the Government have any proposal to repair the Salur — Mukkuba Road and the Parvathipuram - Narayanapatnam Road from 1 to 8 miles ?

The Hon. Sri P. THIMMA REDDI :— The answer is in the negative. దీనికి ప్రభుత్వముయొక్క జవాబు వ్యతిరేకమండి.

Agricultural Demonstrators.

* Q - 75. Sri G. YALLAMANDA REDDY :— Will the Hon. the Minister for Agriculture be pleased to state whether the Govern. ment propose to appoint additional Agricultural demonstrators throughout the province in bigger taluqs ?

The Hon. Sri P. THIMMA REDDI :— Additional Agricultural Demonstrators are already working in 47 taluks in this state which have been considered heavy. The Government do not propose to appoint additional Agricultural Demonstrators in any more taluks at present.

47 తాలూకాలలో యెక్కువ పనివుందనే వుద్దేశ్యముతో అదనంగా Demonstrators యేర్పాటు చేయబడినారు. మిగతా తాలూకాలలో కూడా అదనంగా Demonstrators యేర్పాటును ప్రస్తుతం చేయటానికి

ప్రభుత్వం వుద్దేశించలేదు. కాని, ప్రత్యేకంగా ఆపని అప్పుడు ప్రభుత్వము చేయలేకపోయింది.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :— On a point of order, Sir ఇందాక agriculture పై మాట్లాడేటప్పుడు సంజీవయ్యగారు జవాబు చెప్పారు. ఇప్పుడు తిమ్మారెడ్డిగారు జవాబుచెప్పారు. వారిలో యెవరెవరు యే యే పోర్టుఫోలియోలు తీసుకొన్నారు? Agriculture కు యెవరు? దీని విషయమై information ఇస్తారా? (Laughter.)

[NOTE:—An asterisk (*) at the Commencement of speech indicates revision by the Member]

Budget For The Year 1953-54-Cont.

Voting on Demands for Grants for 1953-54 Cont.

1. DEMAND NO. XIV,. POLICE.—CONT.

Mr. SPEAKER .— Now we go to the next item of business in the agenda, "Debate on Police Demand"

Sri P. SYAMASUNDARA RAO.— అధ్యక్షా! యీ 'Police Demand' మీద పెట్టబడుతున్న Cut motion ను నేను బలపరుస్తున్నాను. నేను Assembly లో వున్న శాసనసభ్యులలో చిన్నవాడను. సంజీవరెడ్డిగారు అడగగా ఆనాటికి 26 సంవత్సరములు అని చెప్పాను, అని అనుకొంటున్నాను. అయితే, పోలీసువారుచేస్తున్న పనులు చూస్తుంటే చాల ఆశ్చర్యము కలుగుతోంది. ఒక important విషయం మా తాలూకాలో జరిగినదాన్ని మీకు నేను చెప్పదలచుకొన్నాను. నాకు time ఎంతవుంటుందో తెలియదు.

Mr. SPEAKER .— I have already amounced as "10 minutes"

Sri P. SYAMASUNDARA RAO .— నర్సాపురం తాలూకాలో ఈమధ్యను కొన్నిసంగతులు జరిగాయి. అది మంత్రిగారికి అక్కడి ఆఫీసర్లు కూడా తెలియజేశాము. bus workers union యజమానుల తగాదా విషయము ఒకటివున్నది. అది అందరికి తెలిసినవిషయమే. దానికముందు ఒకవిషయం చెప్తున్నాను. నర్సాపురంలో చిక్కాల నాయుడుగారియింట్లో 8 వేలరూపాయలు చోరీ జరిగిందట. ఆ చోరీ 4-వతేదీన రాత్రి జరిగిందని చెప్పారు. 8 వేల రూపాయలు దొంగిలించబడినవని చెప్పుకుంటున్నారు. నేను ఆచంట Bus లో వెళ్ళుచున్నప్పుడు ఒక Head Constable ని ఒకరు ప్రశ్నించగా పై నాయుడుగారి యింట్లో చోరీ జరిగిందని 8 వేల రూపాయల విలువ చేసే టటువంటి 1 ఉంగరం, చేతిగడియారం దానిగొలుసు, చోరీజరిగినసొమ్ము అని చెప్పాడు. ఆ మూడు అంత ఖరీదుచేయగలవా అని బస్‌లోకూర్చున్న అవ్యక్తి ప్రశ్నించగా, కావచ్చునని Head constable చెప్పాడు. అది ఆశ్చర్యముగావుంది. దానికి పోలీసులు వారింట్లోని నౌకర్లను 4-తేదీరాత్రి తీసుకుపోయి, తెల్లవారినతరవాత rest house కు తీసుకువెళ్ళి, నిర్బంధించినవారిలో rest house కాపలావాని కుమారుని, కాపలావానిని అతని భార్యను, (అతనికుమారుడు సుమారు 13, 14సం||లు వయస్సుగల్గినవాడు) పట్టుకొనిపోయి rest house వరండాలో కొట్టడంప్రారంభించారు. Circle Inspector, Sub-Inspector, Head Constable, Narasapuram Panchayat Board President చిక్కాలనాయుడుగారు దగ్గరుండి ఈ హింసాకాండ ప్రారంభించారు. ముందు rest

(Sri P. Syamasundararao) [8th January 1954

house వరండాలో ఈ కార్యక్రమం జరిగింది. రోడ్డుపైన వెళ్ళే ప్రజలందరు ఈదృశ్యాన్ని చూడడానికి, రోడ్డుపైన మూగి, చూడడం ప్రారంభించారు. అందరికి ళ్ళ పడిపోతుందనే భయంతో rest house గదిలోకి తీసుకుపోయి కొట్టడం ప్రారంభించారు. నరసాపురంలోవున్న పత్రికావిలేఖరులు వార్త తెలుసుకొనడంకోసమై వెళ్ళి కనుగొనగా, ఆచూకీతీయుచున్నామని S. I. చెప్పెను. ఆచూకీతీయుటం నేమే కావచ్చు కాని వారిని కొట్టడం మొదలగు హింసావిధానాన్ని అనుసరిస్తున్నమాట నిజమేనా యన్న ప్రశ్నకు జవాబుచెప్పడాన్కి తటపటాయించాడు S. I. నీకు పూర్తిరిపోర్టు C. I. గారు ఇస్తారు వారు ఇంటివద్దవున్నారు అని S. I. గారుచెప్పారు. సరేనని విలేఖరులు వచ్చేస్తుండగా C. I. గారు rest house గదిలోనేవున్నారని, మమ్ములను రమ్మనిచెప్పడాన్కి ఆయన ఆజ్ఞపై నేను వచ్చియున్నానని చెప్పి ఒక constable విలేఖరులను తిరిగి తీసుకువెళ్ళాడు.

విలేఖరులు C. I. ని కలుసుకున్నప్పుడు చెప్పిందిది. మేము కేవలం ఆచూకీ తీస్తున్నాము. ఈ కూపీలాగే కార్యక్రమంలో ఎవరూ అడ్డురావద్దనిచెప్పడం ప్రారంభంచేసరికి మీ కూపీలాగే కార్యక్రమానిక ఎవరూ అడ్డుపడరని మేము పత్రికావిలేఖరులుగా విషయాన్ని తెలుసుకోవడంకోసరం వచ్చియున్నామనిచెప్పారు. కూపీలాగే పేరట హింసస్తున్నమాట నిజమేనాయని నొక్కినొక్కి అడిగినమీదట, నేనురాకముందు ఏమి జరిగిదో నాకుతెలియదుగాని నేనువచ్చినతరువాత అలాంటిదేమీ జరగలేదని C. I. చెప్పారు. మీకు పూర్తిరిపోర్టు సాయంత్రం చెబుతాననికూడా చెప్పారు. పగలంతా హింసించి వారిని 5 వ తేదీరాత్రి పోలీస్ స్టేషన్ కు తీసుకొనివెళ్ళారు. రాత్రి తీసుకెళుతూండగా చూచినవారు అడిగితే పోలీస్ స్టేషన్ కు తీసుకెడుతున్నట్లు ఆ కానిస్టేబిల్ చెప్పాడుకూడా. వాళ్ళను మరునాడుఉదయం పోలీస్ స్టేషన్ కుపోయి S. I. గార్ని వారివిషయమై విచారించగాఅక్కడే వారిని వదలివేశామనీ, వారు స్వేచ్ఛగానే తిరుగుతున్నారని చెప్పాడు. పోలీస్ కస్టడీలోకి తీసుకున్నట్లు తెలియవచ్చిందని వారు బయటలేరనిచెప్పగా, వదలివేసినమాట నిజమేనని, C. I. గారియింటివద్ద యిప్పుడు వుండవచ్చునికూడా S. I. చెప్పాడు. C. I. ఇంటికెళితే వూరువెళ్ళారని చెప్పారు. rest house కాపలావాని యింటివద్దకనుగొనగా పోలీస్ పైముగ్గురినీ 5వ తేదీరాత్రి తీసుకుపోయినట్లు చెప్పారు. ఆతరువాత అనేకసార్లు సర్కిల్ యినస్పెక్టరు, సబ్ ఇనస్పెక్టర్లు యిరువురు పైముగ్గురూ నిర్దోషులనీ, వారేమీ ఎరుగరనీ పదేపదే చెబుతూవచ్చారు. అయినప్పుడు వాళ్ళను ఎవ్వరికీకనపడకుండా దాయడాన్కి గల కారణమేమిటి? దీనినిబట్టి గట్టిగా చిదగగొట్టినట్లు అర్థంకావడంలేదా? ఈవిధంగా ఎందరిని చితకగొట్టో లేక ప్రాణాలుతీసియో కనపడకుండాచేస్తారు? పైగాభోజనం ఇంటివద్దనుండే (కాపలాయింటినుండి) ఒక కుర్రవానిచేత ప్రతిదినం పోలీస్ వాడు పట్టించికెళ్ళి ఈ విషయం ఎక్కడైనాచెబితే నీసంగతి కనుక్కుంటామని బెదిరించాడు. యిదంతా కలెక్టరుకు తెలియజేయగా కలక్టరు నిష్పక్షపాతంగా విచారించలేదు. సర్కిల్ ఇన్స్పెక్టరును పిలిచి నాకు రిపోర్టులువచ్చినవోయీ అనిచెప్పి జాగ్రత్త పడమన్నట్లుగా హెచ్చరికచేశాడు. సర్కిల్ యినస్పెక్టరు దాచిపెట్టిన కాపలావానికుటుంబాన్ని తీసుకొచ్చి తమరు ఎవరూ ఏమీఅనలేదనీ, కొట్టలేదని తమకెలాంటినష్టంజగగలేదని వ్రాయించుకుని, కలక్టరుఎదుటకూడా అదేవిధంగా చెప్పవలెనని బెదరించి, కలక్టరుఎదుట అలా నిర్బంధించి అనిపించాడు. అప్పటిదాకా వాళ్ళశరీరంపై దెబ్బలున్నాయి. కుర్రవాని చెవినుండి చీము రక్తం పడుతూనేవుంది. అలా కలక్టరుకూడా తనకర్తవ్యాన్ని నెరవేర్చకుండా పోలిస్ వాండ్ల, ఆఫీసర్ల నీచకృత్యాన్ని బయటకురాకుండా కాపాడారు. ఇలాంటి

అవినీతి డిపార్టుమెంటులలో జీర్ణించుకుపోయింది. వీటన్నింటివల్ల ఒక్కటి స్పష్టమౌతుంది, న్యాయాన్ని కాపాడలేని ప్రభుత్వయంత్రంలోని బలహీనత అసమర్థత పూర్తిగా బయటపడిపోయింది. కాబట్టి ప్రభుత్వం పోలీసువారు ఎటువంటి బాధ్యతలువహిస్తున్నారో వారిపాలన ఏవిధంగాజరుగుతున్నదో ప్రభుత్వంగుర్తించాలి.

రెండవవిషయము బస్సు వర్కర్సువిషయము. 5 నెలల వర్కర్ల జీతం ఎగవేసిన బస్‌యజమాని, వారిని ఎలాంటి నోటీసుకూడాలేకుండా తొలగించివేశాడు. యివిరెండూ చట్టవిరుద్ధమేకాబట్టి స్థానికాధికార్లను ఎన్నిసార్లు తమకు అండగావుండవలసిందని బస్‌యజమానులుకోరినా, వారు నిరాకరిస్తూవచ్చారు. పైన చిక్కాలనాయుడు, తన పలుకుబడిని ఉపయోగించి, పోలీసువారిద్వారా, ఏదో ఒక అన్యాయపుకేసు తలమీదపెట్టి, ఆ వర్కరును కొట్టించారు. దీన్నిబట్టి ధనికవర్గమువారు పోలీసువారిసహాయముతో బస్సు వర్కరును ఏవిధంగా బాధించారో ప్రభుత్వం గుర్తించగోరుచున్నాను.

[Doputy Speaker occupied the Chair.]

రెండవ విషయం బస్సు వర్కరుల సంగతి సంజీవరెడ్డిగారికి చెప్పినాము. విస్సాకోడేరువద్ద సబ్ఇన్‌స్పెక్టరుగారు కమ్యూనిష్టుపార్టీ జండాను పీకిచింపి పారవేసి మా పార్టీజండాను, పార్టీని అగౌరవపరచాడు. ఈ విషయం D. I. G. కి తెలియ జేయగా చర్యతీసుకుంటా నని చెప్పారు. దానికింతవరకూ ఏలాంటి న్యాయమైన విచారణ జరగలేదు. మరి ప్రజా పాలననుగూర్చి ఎన్నిచెప్పినా ఎలా నమ్మేది? నర్సాపురంలో బస్‌యజమానుల, వర్కర్ల తగాయిదాగా తయారయిన సమస్యఉంది. ఒకబస్ యజమాని 5 నెలల జీతం వర్కర్లకీయవలసింది ఎగవేసి, హటాత్తుగా ఒకరోజునవారి నౌఖరీలకు కూడా స్వస్తిచెప్పి పైగా మాకు సహాయపడ వలసిందని 144 శెక్షన్ జారీచేయ వలసిందనీ స్థానికాధికారులను వేడుకున్నారు. గతింనుండి అనేక విషయాలలో క్రమవిరుద్ధంగా నడుస్తున్న యజమానులకు ఏలాంటి సహాయం చేయకండా స్థానికాధికార్లు నిరాకరిస్తూ వచ్చారు. గత్యంతరంలేక 2 సార్లు వర్కర్లతో రాజీచేరాలకై యజమానులు వర్కర్లవద్దకు రావడం రాజీవిఫలం కావడం జరిగింది. యీ విషయంలో ఒకటి గమనించాలి. గతింలో జరిగిన అనేక అగ్రిమెంటులనుకూడా యజమానులు నిరాకరిస్తూ (break చేస్తూ) వచ్చారు. అలా 10 రోజులు జరిగిపోయాయి. యింతలో ప్రకాశంగారు (ముఖ్యమంత్రి పర్యటనకురావడం యజమానులపక్షంగా సహజంగా తమకువుండే స్వభావాన్ని బయట పెడుతూ కార్మికులపై చర్యతీసుకోకుండా వూరుకున్నఅధికారులపై చర్య తీసుకుంటూ రనడంతోటే భంగారుపడిన అధికార్లు కార్మికుల్ని తమ యూనియన్‌ను రద్దుచేసుకోవలసిందని, లేకుంటే న్యాయం జరగదనిచెప్పి తమజీతం, ఉద్యోగాల కోసం శాంతియుతంగా సత్యాగ్రహంచేస్తున్న వర్కర్లను 29 గురిని అరెస్టుచేయించారు. కేసులుబనాయించారు. ఇంతవరకు యజమానుల అన్యాయాన్ని గమనించి ఏమీ చేయలేనిపరిస్థితిలోనున్న ఆఫీసర్లకు ప్రకాశంగారిచ్చిన హుషారుతో పట్టపగ్గాలులేకపోయాయి. ఒక ప్రధాన బాధ్యతలోనున్న మంత్రి, రెండుకోట్ల జనంయొక్క పరిపాలకుడు అక్కడ యజమానులు ఏదో చెప్పేటప్పటికి యిరుపక్షాలను విచారించాలనే ఏమాత్రం జ్ఞానంలేకుండా, అక్కడకూడ వున్న ఉద్యోగులతోనైన కనీసం సంప్రదించకుండా కేవలం యజమానులప్రతినిధిగా దాడీ చేయడం యిది ఏ ప్రజాస్వామికసూత్రాలపై ఆధారపడ్డచర్యయో చెబుతారాయని సూటిగాప్రశ్నిస్తున్నా. తరువాత ఈ విషయం నేను టెలిగ్రాంయిచ్చాను, ప్రకాశంగారు నర్సాపురంవచ్చినప్పుడు మెమోరాండంకూడా యిచ్చాను. అప్పుడైనా తమ ఉప

న్యాసంలోని దాడిని ఉపసంహరింప ప్రయత్నమేమీ జరగలేదు. అందుచేత వీరు అనుసరించబోయేపద్ధతి, లేక పాలసీ ఎటువంటిదో స్పష్టం చేయాలని ముఖ్యంగా కోరుతున్నాను. తప్పు దిద్దుకోకున్న యిలాంటిప్రభుత్వం మనజాలదని ఖచ్చితంగా ఈ సభకు తెలియజేయ దలచుకున్నాను.

Sri M. RAJESWARA RAO.—ఉపాధ్యక్షా ! డిమాండును సపోర్టు చేస్తూ ఒకటి రెండు విషయాలు ప్రభుత్వదృష్టికి తేవాలని అనుకుంటున్నాను. బడ్జెటులో పోలీసు పద్దుక్రింద కేటాయించిన డబ్బు అంత ఎక్కువగాలేదు. మన ప్రతిపక్షసభ్యులు పోలీసు రాజ్యం అని చెపుతున్నంతగా పోలీసుపద్దుక్రింద డబ్బు కేటాయించలేదనుకుంటున్నాను. తదితర ప్రజాస్వామిక రాజ్యాలు పోలీసువారికి ఎంత ఖర్చు చేస్తున్నారో అంతకంటె ఏ మాత్రం మనరాష్ట్రం పోలీసుశాఖమీద ఎక్కువ ఖర్చు పెడుతున్నట్లు యీ బడ్జెటులో కానరాదు. ఒకవేళ దీనినికూడా తగ్గించడానికి ప్రయత్నం చేస్తే చెయ్యవచ్చును కాని దేశంలో అనేక రకాలైన అభిప్రాయాలు దృక్పథాలు ఉన్నప్పుడు ఇంతకంటె పోలీసు ఎక్కువ అవసరం కావచ్చును. మన అభిప్రాయాలు మారి రాష్ట్రాన్ని చక్కని మార్గాన నడిపిస్తే ఈ ఖర్చుతగ్గించుకోవచ్చును.

ఈ సందర్భంలో కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తేదలచుకున్నాను. పోలీసు వారు కొంతవరకు అక్రమంగా ప్రవర్తించుటలేదని అనలేము. కాని యీ అక్రమచర్యలను మనము ఏవిధముగా అరికట్టవలెనో ఆలోచించవలెను. మొదటగా వారి Service conditions లో కొన్ని సంతృప్తికరమైన మార్పులను తేగలిగితే, వారి అక్రమచర్యలను కొంతవరకు అరికట్టగలుగుతాము. ఎక్కడ చూచినా పోలీసువారి వల్ల దౌర్జన్యచర్యలు, లంచగొండితనము ప్రబలివుందని వింటున్నాము. కాని ఒక్క విషయం ఆలోచించాలి. ఒక కానిస్టేబులు 40/- లేక 50/- రూ. ల జీతముతో బ్రతికడం ఎంతకష్టమో మనకు తెలుసు కాబట్టి ముందు వారి జీతాలను పెంచాలి. ఈ పోలీసుశాఖలో అనగా పెద్ద ఉద్యోగస్తులలో Totalitarianism, autocracy బాగా కానవస్తుంది. చిన్న ఉద్యోగస్తులు ఏ చిన్న తప్పుచేసినా పెద్ద పెద్ద శిక్షలు. ఈ శిక్షలను గస్టుచేయువలెనని వాటిని మెరిట్ (merit) మీద విచారణజరిపి సరియైన న్యాయం జరిపించుటలేదు. అప్పీళ్ళుచేస్తే క్రిందటిసంవత్సరం administration రిపోర్టుచూస్తే మొత్తంరాష్ట్రంలో చేసినఅప్పీళ్ళలో 5 అప్పీళ్ళుమాత్రం అంగీకరించబడినవి. క్రింది ఆఫీసర్ల తీర్పే ఖాయం చేసున్నారు. ఇది చాలా అన్యాయం అక్రమము కాబట్టి యికమీదటనైన యీ అప్పీళ్ళను న్యాయంగా విచారణ చేయవలెనని మనవిచేస్తున్నాను. పోయిన సంవత్సరం చాలా అన్యాయం జరిగింది. 5, 6 సంవత్సరాలు సబ్ఇన్స్పెక్టర్లుగా ఉన్నవారిని హెడ్ కానిస్టేబుల్సుగా రివర్టు చెయ్యడం అనగా తగ్గించడం జరిగింది. Direct recruitment ఎక్కువ చెయ్యడం వల్ల ఈ రివర్షన్లు వచ్చాయంటున్నారు. ఇది చాలా అన్యాయమని పోయినసారే అసెంబ్లీలో చెప్పాను. మరొకసారి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. పోలీసు స్టాండింగు ఆర్డర్ల ప్రకారం ప్రమోషన్లలో 100 కి 30 మందిని డిపార్టుమెంటునుండి తీసుకోవాలి. కాని నేడు ఆవిధంగా జరగటంలేదు. మద్రాసు అసెంబ్లీలో నా ప్రశ్నకు సమాధానంచెబుతూ మంత్రి సుబ్రహ్మణ్యంగారు, డైరెక్టు రిక్రూటుమెంటు అధికంగా జరగడం వలన 100 కి 12 మందిని మాత్రమే డిపార్టుమెంటునుండి ప్రమోటుచేయడం ,జరిగిందని చెప్పారు. ఇది అన్యాయమే కాకుండా అక్రమము కూడాను. కాబట్టి యికముందైనా ప్రమోషన్ల విషయంలో 100 కి 30 మందని డిపార్టుమెంటునుండి తీసుకుంటారని ఆశిస్తున్నాను.

8th January 1954] (Sri M. Rajeswara Rao)

ఇపుడు తగ్గించబడిన వారందరికి ప్రమోషనులు వచ్చేవరకు డైరెక్టు రిక్రూటుమెంటు ఆపు చేయాలని కూడా మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలోనే మరో విషయంకూడా సభవారి దృష్టికి తేదలచుకున్నాను. ఈ పోలీసుశాఖలో హరిజనులకు ప్రాతినిధ్యం చాలా తక్కువగా వుంది. Dy. S. P. లు చాలా తక్కువ. D. S. P. ఒకరుకూడా లేరు.

హరిజనులకు ఈ పోలీసు డిపార్టుమెంటులో ఎక్కువ ఉద్యోగాలిస్తే వారు అస్పృశ్యతా నివారణకు ఎక్కువ తోడ్పడగలరని నా వ్యక్తిగతాభిప్రాయం. అస్పృశ్యతా నివారణచట్టం సరిగా అమలు జరగాలంటే హరిజనులు ఎక్కువమంది Police Department లో ఉండడం చాలా అవసరమని నేను పదే పదే చెబుతూవస్తున్నాను. ఇపుడు వున్న కొద్దిమంది హరిజన సబ్‌యిన్స్పెక్టర్లనుకూడా రెగ్యులర్ స్టేషన్‌లలో వెయ్యక ఎక్కడో స్పెషల్ డ్యూటీలలో వేయడం జరుగుతున్నది. అలా కాకుండా సాధ్యమైనంత వరకు వారిని రెగ్యులర్ పోలీస్ స్టేషన్‌లలోనే వేసినట్లైతే గ్రామాలలో హరిజనులకు సవర్ణహిందువులవలన కలిగే అన్యాయాలు కొంతవరకు తగ్గటానికి వీలవుతుందని అభిప్రాయ పడుతున్నాను. నేటికిని గ్రామాలలో అస్పృశ్యత చాలా ఉధృతంగానే వుంది ఉదాహరణకు మా జిల్లాలో కొవ్వూరుతాలూకా వాదాలకుంట అనే గ్రామంలో గవర్నమెంటు వారు త్రవ్వించిన ఒక బావిలో నీరు తోడుకొనుటకు హరిజనులు పోగా వారిని సవర్ణ హిందువులు కొడతామని భయపెట్టి నీరు తోడకుండా చేశారు. గ్రామంలో వేరేచోట నీళ్ళు లేక హరిజనులు నానాబాధలు పడుతున్నారు. ఈ విషయమై నేను స్వయంగా ళికూ దర్యాప్తుచేశాను. నా సమక్షంలో కూడా హరిజనులు నీళ్ళు తోడకుండా సవర్ణులు టినిపెట్టారు. ఈ విషయమై నేను స్వయంగా జిల్లాకలెక్టరుగారితో చెప్పాను. డి. వో. ళ్ళ వెడా వ్రాసాను కాని యింతవరకు ఏవిధమైన చర్య తీసుకోలేదు. ఈ సంఘటన లన్నిండ్నూ దేపురస్కరించుకునే అస్పృశ్యత నివారణచట్టం సరిగా అమలుజరగడంలేదని ప్రభుత్వాన్ని అపపదే ఆరోపిస్తూ వచ్చాను. కాని ప్రభుత్వం ఏమాత్రం యీ విషయంలో శ్రద్ధ తీసుకోవడంలేదు. ఈవిధంగా యింకా కొంతకాలం జరిగితే చాలా ప్రమాదాలుకూడా సంభవిస్తవని హెచ్చరిస్తున్నాను. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుంది. కాబట్టి యికమీదటనైనా, యీ పోలీసుశాఖలో ఎక్కువమంది హరిజనులను తీసుకోవడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

మరో విషయం కూడా యీ సభవారి దృష్టికి తేదలచుకున్నాను. ఈ పోలీస్ శాఖలో constables ను పదేపదే, దూరప్రాంతాలకు transfer చేయటంవలన వారు తక్కువ జీతంగలవారగుటవల్ల చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. N. G. O. లందరిలో చాలా తక్కువ జీతం సంపాదించే ఉద్యోగస్థులు యీ పోలీసు కాన్‌స్టేబుళ్ళేనని మనకు తెలుసు. అందుచేత యీ చిన్న వుద్యోగస్తులను తఱచుగా ట్రాన్సుఫర్ చేయకూడదని మనవిచేస్తున్నాను. ఒకవేళ మార్చినచో మే, జూన్ నెలలలో మాత్రమే మార్చాలని కూడా కోరుతున్నాను. లేకపోతే స్కూళ్ళలో చదువుకుంటున్న వారి బిడ్డలు నానా అవస్థలు పడవలసివస్తుంది. మరొక విషయం కూడా యీ సభవారు జాగ్రత్తగా పరిశీలించవలసివుంది. పోలీసు కాన్‌స్టేబుల్సుకు యిపుడు యిస్తున్న జీతాలు చాలా తక్కువ, వారికిచ్చే D. A. లు కూడా చాల తక్కువ ఇంత తక్కువగా వారికి జీతభత్యములిస్తే వారు బ్రతకడమే దుర్లభం. కాబట్టి యీ జీతభత్యాలను హెచ్చించే విషయంలో వెంటనే ప్రభుత్వం తగినచర్య తీసుకోవాలనికోరుతున్నాను. police శాఖవారు దేశంలో శాంతిభద్రతలు కాపాడే విషయంలో చాల ప్రముఖపాత్ర వహిస్తున్నారు. అందు

చేతనే వారిసర్వీసు నిబంధనల్లో తగినమార్పులను కలుగజేసి వారికితగిన సౌకర్యములు కల్గించక పోయినట్లైతే వారు చాలా బాధలకు గురియై, విసిగి, వేసారి చివరకు ప్రభుత్వమునే ఎదు ర్కొనే ప్రమాదంకూడా లేకపోలేదు. వారు ఎదురుతిరిగితే దేశంలో శాంతిభద్రతలకు దేశ మనుగడకే ముప్పు వాటిల్లగలదని హెచ్చరిస్తున్నాను. అందుచేతనే, ప్రభుత్వం వెంటనే హీనస్థితిలోనున్న యీ పోలీసు వుద్యోగస్థుల జీవనపరిమాణాన్ని అభివృద్ధిచేసి, యీ పోలీసుడిపార్టుమెంటులో ప్రబలిన అక్రమాలను, అన్యాయాలను, లంచగొండితనాన్ని రూపుమాపడానికిని, ప్రజలకును పోలీసువారికిని మధ్య అవినాభావ సంబంధ మేర్పడే టందుకును కృషి చేయాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri M. VENKATASUBBA REDDI :— గౌరవాధ్యక్షా ! ఈ పోలీస్ Demand గురించి కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. Police Constables బందోబస్తు duty పైన వచ్చినప్పుడు వారికి రోజుకు 12 అణాలు మాత్రమే బత్తాలుయిస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వమునకు 50 మంది శాసనసభ్యు లకు పైగా సంతకములుచేసి ఒక మెమోరాండాను సమర్పించారు. వారికి రోజుకు 12 అణాలు బత్తాలుగా యివ్వడం చాలా అక్రమమైనది. చాలా అన్యాయంకూడాను మానవుడు అయినతరువాత రోజుకు 2 పూటలైనా భోజనంచేయాలి. అలాంటి పరిస్థితిలో వారికి కనీసం రు 1-8-0 అయినా వారికి బత్తాలివ్వాలి. Police Constables ఏదైనా duty కి వెళ్ళినప్పుడు 12 అణాలు మాత్రమే బత్తాలిస్తే అది ఒక పూట భోజనమునకు మాత్రమే సరిపోతుంది. వారికి 2 వ పూట భోజనమునకుకూడా సరిపోదు. మానవుడన్న వాడు రోజుకు 2 పూటలు భోజనం చేస్తేనేకాని ఉండలేడు. వారికి భోజనమేకాక ఇంకా పైఖర్చుకు కనీసం 2 అణాలు అయినా ఉండాలి. కనీసం పైఖర్చుకు లేక పోయినా 2 పూటల భోజనానికి సరిపడు రు. 1-8-0 బత్తా అయినా వారికి యివ్వ వలసిఉంటుంది. అలా యివ్వడం కొంత వరకు సక్రమం, న్యాయం అని HOME మంత్రిగారికి మేము ఇదివరలో విజ్ఞప్తి చేశాము. కాని ఇంతవరకు ఆ విషయం గురించి ఏమి జరిగినదో మాకు తెలియదు. Police శాఖలోని Police Constables చాలా తక్కువ జీతాలతో చాలా కష్టపడుతున్నారు. వారు పడేకష్టాలు, సమస్త సౌఖ్యము లను అనుభవిస్తూ సౌభాగ్య వంతులైన మంత్రుల కెలా తెలుస్తాయి ? Police Constables 10 మైళ్ళకు లోపుకాని, 10 మైళ్ళుకాని duty కి వెళ్ళినట్లైతే వారికి బత్తాలు యివ్వరట. వాళ్ళుకనుక 10 మైళ్లు duty కి ఉదయంవెడితే మరల వాళ్ళు సాయంకాలానికి గాని తిరిగి రాలేరు. అట్టి పరిస్థితిలో వారు ఉదయంవేళ భోజనానికి బత్తాలేకుండా వారు స్వంతడబ్బుతో భోజనం చేయవలసిందేనా ? ఈ విధంగా వారికి సౌకర్యములు లేనందువల్ల వారు చాలా యిబ్బందులకు లోనవుతున్నారు. వారు మనదేశంలో శాంతి భద్రతలను కాపాడడానికి చాలా కష్టపడి పనిచేస్తున్నారు. వారు సక్రమంగా బందో బస్తు పనులను నిర్వహించి మన ఆంధ్ర దేశంలోశాంతి భద్రతలను రక్షించుచున్నారు. వారు మనదేశ ప్రజలకు అనేక విధాలుగా సేవచేస్తున్నారు. అని Home మంత్రిగారు చెప్పారు. కాని వారిజీతాల విషయంగురించి, వారి సౌకర్యములగురించి, వారుపడే యిబ్బందుల గురించి ఎప్పుడైనా ఆలోచించారా ? మంత్రుల జీతాలు 500 రూపాయలని శాసనసభక్రిందటి సమావేశంలో నిర్ణయించితే దానిని ఎలాగైనా మార్చాలని యిప్పుడు వారు ప్రయత్నిస్తున్నారు. వారికి 500 రూపాయలు చాలనపుడు, Police Constables మరీ కొద్దిజీతాలతోనూ, రోజుకు 12 అణాల బత్తాలతోనూ ఎలాగడుపు తున్నారో, ఎలాంటి యిబ్బందులకు పాలౌతున్నారో ఆలోచించవలసియున్నది. మన

రాష్ట్రంలో ఆంధ్రేతరులు, మనరాష్ట్ర ప్రజలుకాక ఇతరులు Police Department లో పెద్దపెద్ద ఉద్యోగాలలో, Gazetted Officers గా ఉంటున్నారు. అంటే మనకు ఆంధ్రరాష్ట్రం వచ్చినాకూడా మనప్రజలకు ఏమాత్రం ప్రయోజనం కల్గడంలేదు. ఆంధ్రేతరులైనవారు, ఇక్కడ పుట్టామనో, ఏమూలో cent భూమి ఉందనో, ఎకరంభూమి ఉందనో, లేకపోతే ఆంధ్రదేశంలోనే marriage అయిందనో చెప్పడంవల్ల వారు ఆంధ్రులైపోయారా ? ఈమధ్య దాదాపు 500 మంది Sub-Inspectors ను సర్వీసులోనుంచి తీసివేయడం జరిగింది. వారిలో చాలామంది సార్జెంట్లుగాఉండి, Head Constables గా ఉండి Promotion ద్వారా Sub-Inspector ఉద్యోగాలలోనికి వచ్చారు. వారు promote అయిన తరువాతకూడా 8 సంవత్సరముల సర్వీసుగల వారున్నారు. వారు ఆసర్వీస్‌లోనుంచి తొలగింపడానికి కారణం ఏమిటంటే ఈమధ్య చాలామందిని direct గా Sub.Inspectors గా recruit చేయడంవల్ల. అసలు కొంతకాలం ఆ Department లో సర్వీసుఉన్న వారికి పైఉద్యోగాలలోకి promote చేయవలెనని Constitution లో స్పష్టంగా ఉన్నది. Constitution లో ఈవిషయమై వ్రాయబడి యున్నది. Sub.Inspector గా ఉండి, అసర్వీస్‌నుంచి తొలగించబడిన వారి విషయమై ప్రభుత్వంవారు పునరాలోచించి వారికి తిరిగి ఆ ఉద్యోగము లిచ్చుటకు తగు ఏర్పాట్లను చేయమని కోరుతూ ఈవిషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. అసలు Department లో చాలా కాలంనుంచీ సర్వీసులో ఉన్నవారికి 36% ఎంతో promotion యిచ్చి మిగతా posts కు మాత్రం direct గా recruit చేయాలని Constitution లోఉన్నది. ఈవిషయం స్పష్టంగా Constituion లో వ్రాయ బడిఉన్నది. దానిని ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చుటకై చదివి విరమిస్తాను. ఉన్నఅధికారులను రివర్టు చేయడానికి వీలుండదని కాన్‌స్టిట్యూషన్‌లో నేఉంది. ఆ పాయింట్ ఇక్కడ చదివి వినిపిస్తాను.

"(2) No such Person as aforesaid shall be dismissed or removed or reduced in rank until he has been given a reasonble opportunity of showing cause against the action proposed to be taken in regard to him " ఇది స్పష్టంగా వివరిస్తూ నేఉంది.

* Sri K. PATTABHI RAMAYYA :— ఉపాధ్యక్షా! ఇటువంటి ప్రధాన సమస్యమీద సంజీవరెడ్డిగారు సులువుగా చెప్పేశారు. ఈ విషయం చాలా ప్రాముఖ్యమైనది. ఇప్పుడు పోలీసుశాఖను చాలా పెంచారని దీనివల్ల law and order ఉంటుందని చెప్పారు. మన రాజకీయాలు సరిగాఉంటే లా అండ్ ఆర్డరు సరిగా ఉంటుందనే కాని సిబ్బందిని పెంచడంవల్ల అంతగా ప్రయోజనంలేదు. ప్రజలకువ్యతిరేకంగా ఎంత పోలీసు సిబ్బందిఉన్నా ప్రయోజనంలేదు. నేడుకూడా బ్రిటిషు సామ్రాజ్యవాదులహయాంలో ఉన్నటువంటి పోలీసు పాలనావిధానాన్నే అనుసరిస్తున్నారుగాని దాన్ని సక్రమమైన పద్ధతిలో సరిదిద్దలేదు. ఉదాహరణకు ఈ పోలీసుశాఖలో సార్జెంట్లుఅని, జమేదారులని రెండురకాలఉద్యోగులు ఉన్నారు. ఈనాడుకూడా రెండురకాలు ఎందుకు? ఒక్క Rank ఉంటేచాలదా ? పూసపాటివారు, కళావారు, సంజీవరెడ్డిగారు మంత్రులుగా ఉన్నటువంటికాలంలో వారు పోలీసుసిబ్బందిని విపరీతంగా పెంచుటద్వారా ఒక పెద్ద మాన్‌స్టర్‌ను సృష్టించారు. అది ప్రజలనేకాకుండా వారినికూడా మింగేసేటట్లు తయారయింది. Deputy Superintendents ఉద్యోగాలకు Direct రిక్రూట్‌మెంట్

కంటె Department లో ఉన్న Senior Sub-Inspector ను ప్రమోట్ చేస్తేవచ్చు. ఇప్పుడు 130 మంది Sub Inspector లు అదనంగాఉన్నారు. వీళ్ళుకాక S.A.P. కూడా ఉంది. పాపం వీళ్ళందరిని ఏమిచేయడానికి తోచడంలేదు. అందుచేత ఇదివరకున్న Direct రిక్రూట్ మెంట్ పద్ధతి కొంతవరకు తగ్గించి Department ద్వారా తీసుకుంటే ఈ ఉద్యోగులలోఉన్న వొత్తిడి కొంత తగ్గించవచ్చు. ఇక పోలీసు స్టాపులో హెడ్ రైటర్లు ఉన్నారు. వాళ్ళకు ప్రమోషన్ ఏమీలేదు. వారు ఏ Department కు చెందారో తెలియదు. ఇక C.I.D. Department వాళ్ళనుచూస్తే మనకంటె ఎక్కువమంది యిక్కడఉన్నారు. ఇందులో సర్కిల్ ఇనస్పెక్టర్ rank వాళ్ళు ఉన్నారు. ఇదిఅంతా కూడా ప్రభుత్వంయొక్క డబ్బును దుర్వినియోగంచేస్తూ, ఉన్న లా అండ్ ఆర్డర్ను చెడ గొట్టడానికి ఉపయోగపడుతున్నారు. పోలీసులకుకూడా విపరీతంగా పని పెంచ్చుగా ఉంది. పని గంటలవిషయంలోకూడా గోలపెడుతున్నారు. వాళ్ళ కిష్టసుఖాలు చెప్పు కోడానికి వీలులేకుండా Disobedience అని వాళ్ళను నోరెత్తకుండా చేస్తున్నారు. కాబట్టి పోలీసులు ఒక యూనియన్ను ఏర్పాటుచేసుకోవడానికి సావకాశంకల్పించాలి. ఈరోజున Casual leave కూడా వాళ్ళకు దొరకడం కష్టంగావుంది. వాళ్ళు లంచం ఇస్తేగాని Casual leave అమలుచేస్కోడానికి వీలులేకుండాఉంది. ఇది జాగ్రత్తగా అమలుజరగవలసివుంది. ఇక వీరిభత్యాలవిషయంలో ఒకరోజు రెండురూపాయలు, మరొకరోజు మరోరూపాయలును. West Godavari- లో ఇచ్చే allowance లను ఒకటిన్నర రూపా యినించి 12 అణాలకు తగ్గించారు. భీమవరం Camp లో తిరుగుతున్నారు. అందుచేత దీన్నికూడా జాగ్రత్తగా ఆలోచించవలసివుంది. ఈశాఖను సక్రమంగా నడపడానికి ఒక కమిటీని ఏర్పాటుచేసి, పునర్నిర్మాణానికి వుపయోగించేరిపోర్టు సేకరించాలి. పోలీసులను ప్రజా వ్యతిరేకశక్తులుగాగాక, ప్రజలయొక్క రక్షకులుగా తయారుచేయవలసివుంది.

* Sri T. MALLAYYA :— ఉపాధ్యక్షా! మొదటినుండి ఈ పోలీసుడిమాండుమీద జరుగుతున్న చర్చఅంతా నేను చూస్తున్నాను. నాకు తెలిసినంతవరకు సభ్యులు ఎవరుకూడా దీనిమీద దృష్టి కేంద్రీకరించినట్లులేదు. కారణం మనస్సుఅంతా కూడా తిగవావెడిమాండు మీద ఉంది. నామటుకు నేను ఆలోచించుకుంటే సభ్యులు అందరుకూడా దానిమీద దృష్టి వదలి దీనిమీద చర్చ సాగించాలని కోరుతున్నాను. పోలీసు డిమాండ్ మీద చర్చ కాబట్టి కొన్ని ముఖ్యమైన విషయాలు నాకు తట్టాయి. పోలీసులు ఈనాడు తమ చేతిలో పెట్టిన పరిపాలన ఎంతవరకు సక్రమంగాను, న్యాయంగాను సాగిస్తున్నారు అనేది పోలీ సులు సక్రమంగా తమ విధిని నిర్వహించాలంటే కేసుల యొక్క పత్తా సరిగా తీయడం లోనే ఉన్నదని చెపుతున్నాను. ఎంతమంది ఎన్ని అక్రమాలు చేసినప్పటికి పోలీసుల నుండి తప్పించుకొని తిరగగలమనే ధైర్యం ఉన్నప్పుడు ప్రజలకు పోలీసులమీద ఉన్నటు వంటి అభిమానం విశ్వాసం పోతుందని అనుకుంటున్నాను. మా కాన్స్టిట్యూఎన్సీలో ఇంతకుముందు జరిగిన ఒక కేసు విషయంలో గవర్నమెంట్ దృష్టికి తీసుకురాలేదు. ఆ కేసు విషయంలో పోలీసు ఆఫీసర్లకు నేను తెలిపాను. ఆ విషయంలో వారు అనుస రించిన విధానం నాకు చాలా అసంతృప్తి కలిగించింది. ఆ పోలీసుఆఫీసర్ని అడిగితే ఆ కేసు నేను తీసుకున్నాను. కాని డాక్టరు సరియైన certficate ఇవ్వలేదు అందుచేత కేసు ప్రూవుకాలేదని చెప్పారు. ఈవిధంగా పోలీసులు తమ కేసు మంజూరుకావడానికి డాక్టరుమీద ఆధారపడవలసివస్తున్నది. డాక్టరుకు పోలీసులకు లేనటువంటి సహకారం వల్ల ఈనాడు పోలీసులు తమయొక్క కేసులు రుజువుచేస్కోలేకుండా ఉన్నారు. అఖి

నప్పటికి ఒక డిపార్టుమెంటుకు ఇంకో డిపార్టుమెంటుకు లేనటువంటి సహకారం వల్ల ప్రభుత్వంమీద ఒక విధమైన అవిశ్వాసానికి కారణం అవుతున్నది. దీన్ని సరైన పద్ధతిలో పెట్టాలి. మొన్నకూడా ఆదోనిలో ఒక సంఘటన జరిగింది. ఒక జీపుకారుక్రింద ఒక పిల్లవాడు పడ్డాడు కాసేపు అయిన తరవాత ఆ పిల్లవాడిని ఆస్పత్రిలో చేర్పించారు. తరవాత ఆ పిల్లవాడు కొంతసేపట్లో చచ్చిపోయాడు. అప్పుడు ఆ డాక్టరు ఏమన్నాడంటే కారుక్రిందపడిన దెబ్బకు ఆ పిల్లవాడు చావలేదు. రోడ్డుమీద ఉన్న రాయి గుచ్చుకున్నందుకు చచ్చిపోయాడని సర్టిఫికెట్ ఇచ్చాడు. అదృష్టవశాత్తు నేను ఆ సమయానికి అక్కడికి వెళ్లాను. వారు ఆ విధంగా అంత శీఘ్రంగా చేయకపోతే ఆపిల్లవాడి తలిదండ్రులకు తెలియజేసినట్లైతే, ఆ పిల్లవాడు ఎందువల్ల చనిపోయినాడో వాళ్ళకు తెలిసియుండేది. అందునుగురించి నమ్మకము కలిగియుండేది. అటువంటిది వాళ్ళకు తెలియపరచకుండా హాస్పిటల్‌కు తీసుకొనిపోవడం, అక్కడ ఆ పిల్లవాడు చనిపోవడం జరిగినప్పుడు, పోలీసువారిమీద ప్రజలకు ఏవిధంగా విశ్వాసము నమ్మకము ఏర్పడుతుందో గ్రహించాలి. నేను ఆ గ్రామస్థులను ఎందుకు ఆవిధంగా జేశారు అని అడగగా, మేము ఏమిచేస్తాము. ఆ డాక్టరు ఆ విధంగా చేశాడు అని చెప్పారు. కాబట్టి ప్రజల విశ్వాసము చూరగొనవలసిన యీ ప్రభుత్వము, ప్రభుత్వోద్యోగస్థులు ఆవిధంగా చేస్తే, ప్రజలకు విశ్వాసము ఎట్లేర్పడుతుంది ?

ప్రభుత్వము యీనాడు యిచ్చేటటువంటి కొద్దిజీతాలవల్ల పోలీసు constables లో చాలామంది కమ్యూనిష్టులు అయిపోతూనే వున్నారు. కాని వారి జీవనప్రమాణముకని పెట్టి తగిన జీతము ప్రభుత్వము యివ్వకపోవడమే దీనికి ప్రధానకారణము అగుచున్నది. అంటే నేను constables తరఫున మాట్లాడుతున్నాననికాదు. ప్రభుత్వమువారు యీ constables కు, వారి జీవనప్రమాణమున కనుగుణంగా జీతాలు పెంచినట్లైతే, ప్రభుత్వమునకు మంచి పేరు వస్తుంది. లేకపోతే యీ ప్రభుత్వము ప్రజల విశ్వాసము కోల్పోగల అవకాశ మేర్పడుతుందని నా అభిప్రాయము. కాబట్టి ప్రభుత్వమువారు యీ విషయములో ఏదోవిధంగా పరిష్కారమార్గము చూచినట్లైతే, బాగా వుంటుందని నా అభిప్రాయమును వెల్లడిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri G. C. KONDAIAH :— ఉపాధ్యక్షా, పోలీసువారికి జీతాలుపెంచడం గురించి, మరితరవిషయాలగురించి మాట్లాడారుకాబట్టి, నేను అవన్ని repeat చేయదలచుకోలేదు. ప్రస్తుతము ప్రధానంగా డిపార్టుమెంట్సులో జరుగుతున్న అరాచకాలుగురించి వచ్చినవిజ్ఞాపనను, ప్రభుత్వమువారు తగుచర్యతీసుకుంటారని ఆసిస్తూ, నేనుమీకు చదివి వినిపిస్తున్నాను.

About 100 Sub - Inspectors of Police are in excess of the sanctioned strength of Andhra State and for whom Rs. 15,000/— is being spent every month and it is maintained for over 21 months and thereby an amount of Rs. 3,15,000/- was spent from the peoples money unauthorisedly. There were about 200 sub - Inspectors in excess in the old Madras State and now 100 are in our state. For the maintenance of 200 S. Is, 360 promoted Sub. Inspectors were reverted unjustly against the standing rules and Govt. orders. Thereby an equal number of Head Constables (360) were reverted as Station Writers and an equal number of Station

writers were reverted as Constables and of the same number of Constables were sent home and some were sent to other districts. Thereby the unjust act of the Head of the Department had affected 1440 officers to suffer irreparable loss and consequently 7,200 souls (dependents of 1440) have been plunged into grief and some sustained loss of lives. An additional amount of Rs. 3,45,600 was spent for the 360 reverted S Is who went on leave for about 8months subsequently after the reversions. An amount of Rs. 5040 was also spent for the reverted Head Constables and Station Writers who went on leave subsequently after reversions. Thereby a total amount of Rs. 6, 65, 640 has been spent from the peoples money unnecessarily due to the inefficiency of the officers The mistake committed is still continued and it is not rectified with the orders of the Government, That shows the indifference and arrogance of the Heads of the Department taking advantage of the frequent change of the personnel in the Government. Therefore I ask the Accountant General to audit the account immediately and take necessary action. The injustice caused by the Head made one of the sufferers to file a writ in the High court. Is it not shameful to have a writ filed against the Government? That shows the inefficiency of the officers. In the interest of the Government, it is suggested that immediate steps may be taken and wrong doers be punished; otherwise the people would deprecate the present Government as such grave mistake and injustice was never done in the annals of Police Department. A great unpleasant ness and dissatisfaction is prevailing among the sufferrers which may lead to Chaos in the Government at the end.

1. What is the strength of the Sub-Inspectors of Andhra state?
2. What is the present strength of Sub-Inspectors for whom S. Is. salaries are being drawn in Andhra State ?
3. How many S. Is are in excess of the sanctioned strength ? How is the excess number is accounted for ?
4. Do the Rules 3 (a), 23, 24 of the Annexure I of Police Standing Orders agree with reversions of the alleged 360 S. Is ? If not where does the mistake lie ?

All these things are taking place. I hope that the Government also is having the information and that it will take the necessary steps to rectify these mistakes.

Sri M. BAPAYYA CHOWDARI :— అధ్యక్షా, ప్రస్తుతము సభముందున్నటు వంటి, యీ Police Demand విషయంలో అనేకమంది మిత్రులు యిప్పుడు యెక్కువగా వున్న Police సిబ్బందిని గురించి మాట్లాడారు. ఎక్కువగావున్న సిబ్బందిని చర్చిగా నేను చెప్పేది యేమిటంటే, మిగిలిన Services కు సంబంధించిన

Departments లో ఎక్కువమందిని clerical posts లో ministerial public services లో ఎక్కువగా పెట్టాము. వారు అవలంభించే పద్ధతికూడా యిప్పుడు ministerial services లో గుమాస్తాలను select చేసి, వారు rules రూపేణా, వారి places ప్రకారము Promotions యిస్తున్నారు. వారి స్థానాలను, recruit చేసి, Vellore Training College నుండి వచ్చిన వారిని మరు రోజుననే వెంటనే వుద్యోగాలలో వేశారు. అనేకమంది వారి Promotion గురించి refer చేసి, పైవారికి చెప్పించ వలసిన అగత్యము యేర్పడింది. వారిని అలాగున నిలువ list లో పెట్టి, వెంటనే వారిని వుద్యోగాలనుండి బదిలీ చేయడంవల్ల, ఉద్యోగాలకు బలంలేకుండా జరుగుతూవుంది. ప్రభుత్వం బాగుగా వుండాలంటే Police శాఖ యెక్కువగా పటుత్వంగా వుండవలసిన అవసరం వుంది. అవసరములేని Police సిబ్బందిని తీసివేసి వారికిచ్చే బదులు 0-12-0 వారికి దినబత్యం అదనంగా యిచ్చేది హెచ్చించితే అది ప్రభుత్వము యొక్క ఔదార్యము చూపినట్లు అవుతుంది. ఇప్పుడు అనేకమంది Sub-Inspectors యెక్కువగా వున్నారని refer చేస్తూ Comment చేశారు. Police సిబ్బందిమీద యింతవరకు సమ్మతిగాని, అసమ్మతిగాని చూపారు. ఇప్పుడు రాష్ట్రం వచ్చిన తరువాత M. T. A. Continue అవుతోంది. ఇదంతా మోనోగ్రామ్ లావుంది. ఇదివరకు ముందు ప్రభుత్వానికి సరిపోయేటటువంటి అంత staff ఉండాలన్నారు. నాకుకారణం తెలియదు. ఈ Police Department లో రెండు posts వున్నాయి. అవి అనవసరం. అవి ఏమిటంటే Dy. S. P., D. I. G. వాటిని abolish చేయడానికి సావకాశం వుంది. D. S. P., I. G. వారు Original గా పనిచేస్తూంటే, D. I. G. and Dy. S. P. కి పనిలేదు. వారు supervise చేస్తూ Post office పని చేస్తూన్నారేగానివారికి ప్రత్యేకంగా చేసేపని యేమీలేదు. ఆపనివిషయంలో అనవసరంగా 3 రోజులు వృధా అగుచున్నది. ఈ మూడు రోజుల పనికోసం, Circle Inspector మీద స్వారీ చేసే యీ వుద్యోగులు, Dy. S. P. and D. I. G. Posts వుండ వలసిన అగత్యం ఏమీలేదు. ఈ Dy. S. P. and D. I. G. Posts రెండు ఒకే విధంగా వున్నాయి, కనుక ప్రభుత్వం ఆలోచించి, యీ Dy. S. P., D. I. G. Posts తగ్గించమని, అట్లాచేస్తే మంచిదనీ నేను చెప్తున్నాను. తగ్గించడమంటే, తీసి వేయమని అర్థం. వారుదానికి జీతాలు యెక్కువ యివ్వవలసి వుంటుందని అర్థం. ఆరెండు Posts తగ్గించవలసిన దని నా మనవి. అందువల్ల ఆచారిగారు చెప్పినట్లు ఆ రెండు పోష్టులు యెత్తివేయమని నేను చెప్తున్నాను.

ఈ Police లో మిగిలిన సిబ్బంది. జిల్లాలోకూడా ఉన్నారు. Subordination rules సడలించ డానికి ప్రభుత్వం చర్య తీసుకోవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. Collector గాని, Board of Revune Member గాని Circle Inspector, Sub-Inspector లపై subordination కు అధికారము వారికి యిచ్చారు. మిగిలిన Departments లో యేవిధమైన అనుకూలతలో కూడ వున్నదో యీ Departments subardination అంతా subordination గాఉండేటట్లు చూస్తే వారి rules సడలించుటకు అవకాశము చిక్కుతుంది. ఈ లాంటి సిబ్బందితో Criminal Procedure 109, 110 Sections అమలు పర్చడంలో చాలాఅవాంతరాలు జరుగుతున్నయి. Police వారు 109, 110 Sections పరిశీలించేటప్పుడు అనేకమైన అన్యాయాలు జరుగుతున్నవి. ఈ మధ్య ఒక cross belt పోతే దానిని గురించి విచారించగా అట్లాంటివి 60 Sub-Inspector గారి యింట్లో వున్నాయి. ఎవ్వరివల్ల

యీ ఫలితం వచ్చిందో, అటువంటిదికూడ, ఆలోచించితే Sub - Inspector యీ section క్రింద file చేసి, సంవత్సరములో యెన్ని కేసులు పెట్టేవి, ప్రభుత్వానికి ఆపై అధికారులనుండి యెన్ని దర్యాప్తులో వస్తున్నాయో తెలుస్తుంది. ఈ 110 సెక్షను Police అంతట అమలు చేయాలని అందుకు ప్రభుత్వం దానిని సడలించాలని నేను మనవి చేస్తున్నాను.

* Sri V. SRIKRISHNA :— అధ్యక్షా ! ఇప్పుడు వ్యవధి లెక్కువగా వుంది కాబట్టి కొద్దివిషయాలు వివరించదలచుకున్నాను. ఇంతకుముందే భూమి తగాదాల విషయంలో వాదోపవాదాలుజరిగాయి. పోలీసుశాఖ కొన్నిగ్రామాల తగాదాలలో అక్రమంగా జోక్యము కలిగించుకోవడము సాధారణంగాజరుగుతున్నది. ఇప్పుడు రివిన్యూశాఖ మంత్రిగారు యిక్కడవున్నట్లైతే బాగావుండేది. గ్రామాలలో పోలీసువారు రెవిన్యూశాఖ పరిష్కరించవలసిన భూమితగాదాల్లో జోక్యముకలిగించుకొని ఒకరిపక్షాన, అక్రమపక్షాన పూనుకోవడమనేది చాల అన్యాయముగావున్నది. ఈ పోలీసులు ఒక పక్షము వైపునచేరి మద్దతులుయిస్తున్నారు. శాసనసభలో యిక్కడ చర్చలుజరుగుతున్నసందర్భములో వాదోపవాదాలువచ్చాయి. ఈ సందర్భంలో నేను ఒకవిషయం చెప్పతున్నాను. మా గుంటూరుజిల్లాలో వేంకటపాలెంకుచేరియున్న భూమిలో హరిజనులు మహామ్మదీయులు ఎన్నోఏండ్లనుంచి సాగుచేసుకుంటున్నభూములలో దూరగ్రామాలనుండి రజకులు కొంతమంది గ్రామాధికార్ల ప్రోత్సాహంతో హరిజనులు సాగుచేస్తున్నభూమిని ఆక్రమింపజూస్తున్నవిషయము ప్రభుత్వంవారు గమనించాల్సివుంది. జిల్లాఅధికార్లు యీ విషయంలో అవలంభించేపద్ధతులు వివరించుచున్నాను. B. S. O. No. Art 15, 31 వ సెక్షనుప్రకారము గ్రామాధికారులు ఎవరూకూడ పై అధికారులఉత్తరువులులేనిదే గవర్నమెంటుపోరంబోకులు ఆక్రమించకూడదు అనే ఆర్డరువుండగా నర్సాయపాలెం గ్రామాధికార్లు తుపాకులుతెప్పించి హరిజలుమీదకుపోయి వారిభూములను భుక్తంచేసుకునేందుకు ప్రయత్నంచేస్తూ, క్రిమినలుకేసులుపెట్టారు. ఇందులో అక్కడ గ్రామాధికార్లు పోలీసులనుతీసుకునివచ్చి హరిజనస్త్రీలను బిడ్డతల్లులతోసహా అరెస్టుచేయటంజరగింది. ఈ విషయములన్నియు పత్రికలలోగూడ చూడవచ్చును. వ్యవసాయకూలీలవృత్తిలోఉండే పేద హరిజనులుమీదికి పంపేటందుకు గ్రామాధికార్లు పోలీసువారు తుపాకులకు లైసెన్సుఇచ్చి వాళ్ళమీదకు పురికొల్పి, పేదహరిజనుల భూములనుతొలగించేప్రయత్నం చేశారు. ఈవిషయములను ప్రభుత్వదృష్టికి తెచ్చుచున్నాను.

ఇదికాకుండా వెదుళ్ళపల్లి అనేగ్రామంలోకూడ యిదేవిధంగాజరిగింది. కంకటపాలెం భూమివిషయంలో ఒకమనిషి యిప్పటికి 1900 సంవత్సరమునుంచి ఇప్పటివరకు సాగుచేస్తున్నభూమినిగూడ ఆదేవిధంగా లాగుకొన్నారు. ఆయన యిప్పటికికూడవున్నాడు. ఈ భూమి G M. F. Scheme క్రింద ఆయన సాగుచేస్తున్నాడు. ఈ భూముల విషయంలో ప్రభుత్వోద్యోగస్తులు పోలీసువారిమద్దతుతో యితరతాలూకాల రజకులకు ఒక సొసైటీని రిజిష్టరుచేయించి యీ భూములను హరిజనులవద్దనుంచి లాగుకొని సాగు చేయుటకు ప్రారంభించారు. ఎంతోకాలంగా సాగుచేసుకుంటున్న భూమిని లాగుకునే ప్రయత్నంజరిగింది. ఈ సొసైటిపెట్టుకున్న రజకులఫార్సు కొంత తెలియజేస్తున్నాను. మొట్టమొదట యీ రజకులు 10, 15 పూరియిండ్లు వేసి సొసైటీతరఫున యీ భూమిని సాగుచేయడానికి ఉపక్రమించారు. ఈ భూములు రాజకీయ బాధితులచేతికి వచ్చుటకు ప్రభుత్వంప్రయత్నించింది. ఒకశాసనసభ్యుడు తాను ప్రభుత్వపక్షపుమనిషినని స్థానికపోలీసు

లను బెదరించి, వారి మద్దతుతో భూములను తనఅనుచరులకు ఇవ్వడానికి ప్రయత్నించారు. రజకులు వాళ్ళవృత్తులు వదలిపెట్టి యీ భూములు సొసైటీద్వారా సాగుచేస్తున్నారు. ప్రగడకోటయ్యగారు రజకులను ప్రోత్సహించి సుమారు ఒక 30 మంది రజకులచేత 10, 15 పూరిఇండ్లు వేయించారు. రివెన్యూమినిస్టరుగారు వచ్చినపుడు వారిని ఆహ్వానించిన సమయంలో ఇంటికిఒకడు, వేసిన పందిరిగుంజకు ఒకడుగూడాకనబడలేదు. హరిజనులు రివిన్యూమినిస్టరుగారికి చెప్పకోపోగా వారిసంగతి ఆలోచించనేలేదు. హరిజనులకు రజకులకు తగాదాలువచ్చినపుడు మేమువెళ్ళి స్వయముగావిచారించి ఆ తగాదా పరిష్కారముకూడ చేయడంజరిగింది. దీనిని ఒక శాసనసభ్యుడు భగ్నంచేసి మొత్తం రజకులకిప్పిస్తానని ఆశ కలిగిస్తున్నాడు. తగాదా పెంచుతున్నాడు. యీవిషయంలో హరిజనులను arrest చేయడంకూడ జరిగింది.

Sri PRAGADA KOTAYYA :— గౌరవ సభ్యుడు శ్రీకృష్ణగారు ప్రతిపక్షానికి సంబంధించిన ఒక విషయంలో జోక్యముకలుగజేసుకోవడం జరిగిందని చెప్పారు. కోళ్ల వెంకయ్యగారు చేసిన వుపన్యాసములో 100, 110 ఎకరాల భూమి సాగుచేయబడుతున్నదని చెప్పారు.

Sri V. Sri Krishna : మీపేరు చెప్పలేదు. గుమ్మడికాయల దొంగలాగా బుజాలు తడువుకోవద్దని మనవి.

Sri T. NAGI REDDI :— ఉపన్యాసముకాదు అది.

Sri PRAGADA KOTAYYA :— శ్రీకృష్ణగారు యిచ్చిన ఉపన్యాసములో కొంత 100, 150 ఎకరాలలో పంట కోసుకొనిపోలేదని చెప్పుచున్నారు. ఎవరు కోసుకొని పోయారో, వారిని తుంటరులన్నాను. దాంట్లో రజకులు వున్నారా ? అని ప్రశ్నిస్తున్నాను. పక్షపాతం అనేది కనబడుచున్నది.

Sri V. Sri Krishna : ఈ విషయంలో ఒక రైతు నన్నొక ప్రశ్న వేశాడు. "భూమి హక్కుకోసం పోరాడే వేలాది రైతులం మేమా తుంటరులం? లేక పత్రికాముఖాన ప్రకటన ఒక విధంగాచేసి తీరా ఓటుకు వచ్చేసరికి భిన్నంగా చేసేవాళ్ళా తుంటరులు ?" అని

Sri T. NAGI REDDI :— నేను కమ్యూనిస్టుపార్టీ తరపున మాట్లాడుతున్నాను. ప్రతిపక్షము తరపున యిప్పుడు యీ విషయము విచారించడానికి ప్రభుత్వ M. L. A. వూనుకుంటే సమాధానం చెప్పడానికి మేము సిద్ధముగా వున్నాము.

Sri V. Sri Krishna : ఈ సందర్భంలో నేను చెప్పదలచుకున్నాను. స్పెషలు ఆఫీసరును వేస్తే ఆయన ఏమీచెయ్యలేదు. రివెన్యూ సెక్రటరీగారికి ఆ కరణం సంగతి తెలుసును మంత్రులుకూడా అవసరం అయితే విచారణజరిపిస్తే మేముసిద్ధముగాఉన్నాము.

Sri L. LAKSHMANA DOSS :—ఉపాధ్యక్షా! ఈనాడుచర్చించుకున్న పోలీసు డిమాండుపైన ఇంతగా చర్చించుకొనవలసిన అవసరం అంతగాలేదు. ఎందుచేతనంటే చరిత్రలో శాంతిభద్రతలఅవశ్యకత తెలుసుకొనలేనివారులేరు. ఒకమిత్రుడు పోలీసుC.I.Ds ఇంతమంది ఎందుకుఉండవలె అని అన్నాడు. ఇంగ్లండులో మంత్రులకుకూడా C. I. D. లు ఉన్నారనివిన్నాను. మంత్రులు ఈనాడు ఉండవచ్చును రేపు పోవచ్చును. పోలీసు అవ

శ్యకత చాలా ఉన్నది. ఈనాడు కమ్యూనిష్టులు ఈ పోలీసుకు ఎందుకు జడుస్తున్నారో నాకు తెలియదు. నేను పోలీసురాజ్యం కోరేవాడినికాను. శాంతిభద్రతల బాధ్యతపోలీసులది. మనకు స్వాతంత్ర్యంవచ్చినతరువాత మనదేశంలో ఎక్కడా అల్లకల్లోలాలు లేకపోవడం మనం గర్వించతగిన కారణం. పోలీసువారికి నెలకు రు. 100-జీతంఇవ్వాలని సంజీవరెడ్డిగారు చెప్పేరు. మంచిదేకాని వీలుకాదేమో. నేను పోలీసువారికి ఒక మనవిచేస్తున్నాను. వారు దేశ భవిష్యదభివృద్ధికి పాటుపడి తమపనులు నిర్వర్తిస్తే దేశానికి పేరు రావచ్చును. ఆవిధముగా ప్రవర్తిస్తారని ఆసించుచున్నాను.

హెడ్ కాన్‌స్టేబుల్సులో ఒక నిస్పృహాభావం బయలుదేరింది. ప్రభుత్వం ఇది చూడవలెను. సబ్ ఇన్సపెక్టర్లను డైరెక్టుగా రిక్రూట్ చేస్తున్నందున వారికి పెద్దఉద్యోగము దొరకదని తప్పటడుగులు వేస్తున్నారు. 100కి 70మంది క్రిందిఉద్యోగస్థులకు ప్రమోషను ఇస్తే నూతనఉత్సాహంకలిగి తమపనులు సక్రమంగా నిర్వహించగలరని ఆసించుచున్నాను. దేశ శాంతిభద్రతలకాపాడవలసినది ఇరుపక్షముల శాసనసభ్యులపైనాకూడాఉంది. క్రిందటిసారి అల్లరిజరిగింది. పోలీసుబందోబస్తు లేదన్నారు.

Sri T. NAGI REDDI: — రెచ్చగొట్టింది నాగిరెడ్డికాదు.

* Sri GARAPATI SATYANARAYANA:— ఉపాధ్యక్షా ! ఈ డిమాండుపై కట్ మోషనును బలపరుస్తూ ప్రభుత్వదృష్టికి కొన్ని విషయాలు తీసుకురావడానికి ప్రయత్నంచేస్తాను కొంచెం టైము కావలెను. పోయినసారి శాసనసభలో చెప్పేవున్నాను. మా జిల్లా చింతలపూడితాలూకాలో ఒక కేసులో అనుమానంతో 6 గురును పట్టుకుని తడికలపూడి పోలీసుస్టేషన్‌కి తీసుకువచ్చి ఒక అతనిని కొట్టడంజరిగి చనిపోతే శవాన్ని సమీపంలోని నూతులో పడవేసినారు. రాజగోపాలాచారిగారితో చెపితే కొంచెం ఎక్కువగా కొట్టినట్లున్నారని ఆ H.C. ని డిసుమిసుచేసినట్లు చెప్పేరు. వెంటనేవెళ్ళిచూస్తే ఆహెడ్ కాన్స్టేబులును డిస్‌మిస్ చేయకపోగా ఉద్యోగంలోనే ఉన్నాడు. ట్రాన్స్‌ఫరు మాత్రం జరిగింది. ఇప్పుడు అతను కొవ్వూరులో H. C. గా ఉన్నాడు. ఈ పోలీసు చర్యలను అరికట్టవలెనని సభ్యులకు చెబుతూ ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను.

నవంబరులో కొవ్వలి హరిజన S. I. ను చావగొట్టారు. కారణం అతను మొదటిరకం లంచగొండి. ఉభయులదగ్గరా లంచాలు తీసుకొని పై అధికారులకు తెలియకుండా ఇద్దరు P. C లను తీసుకుని రాజకీయబాధితులకు హరిజనులకు భూమి తగాదా వస్తే హరిజనులు పండించుకున్న ధాన్యాన్ని రాజకీయబాధితులతో పట్టించుకుని వెడుతూ హరిజనులకు అన్యాయంచేయ తలపడితే చావతన్నారు. అధికారులు ఆ S.I. పొరపడ్డాడనిచెప్పి మందలించారనితెలిసింది. అతను ఒకటవరకంలంచగొండిఅని ఈవిషయం వల్ల తెలుస్తుంది. ఎంతపెద్దవాడైనా సరే మర్యాదలేకుండా మాట్లాడడం జరుగుతున్నది. ఇది జరుగకుండా చూడాలని మనవిచేస్తున్నాను. అలాగే కొవ్వూరుతాలూకా పెండ్యాలలో పోలీసు క్యాంపు ఉంది. లంకభూముల తగాయిదా అక్కడ జమీందార్లకు రైతులకు ఉంది. జమీందారు ఆ భూములను lease కు ఇవ్వకుండా ఉన్నాడు. జమీందారుకు మద్దత్తుగా ఉంది పోలీసుక్యాంపు.

ఇంకొకవిషయం కొద్దిరోజులక్రితం తణుకు వేల్పూరులకు మధ్య ఒక సంగతిజరిగింది. ఒక జామకాయల తోటలో ఒక కుర్రవాడు ఒక కాయ తీసుకుంటే ఆ తోట యజమాని వాడిని పట్టుకుని కొడుతూఉంటే దారిపోయే మజ్జిగ అమ్ముకునే ముసలమ్మ చూచి

కుర్రవానిని కొట్టవద్దని బ్రతిమలాడింది. ఆ కుర్రవానివద్ద 0-6-0 లుంటే తీసుకోమన్నది. యజమాని వినలేదు. తనవద్దఉన్న 0-10-0 లు కూడా కలిపి రూపాయి తీసుకోమన్నది ఒప్పుకోక రు. 10/-లు కావాలని ఆ కుర్రవానిని చావబాదుతూ ఉంటే ఆ కుర్రాడు చనిపోయినాడు. వాడిని తీసుకువెళ్ళి తణుకు-వేల్పూరుల మధ్య రైలుపట్టాలమీద పడేశారు. శవపరీక్ష జరిగి పోలీసుకు డాక్టరుకుమధ్య ఏమిజరిగిందో దెబ్బలవల్ల కుర్రాడు చావలేదని తెలిసింది. తోటయజమానిని విడుదలచేశారు. లంచాలు తీసుకుని యిలా పనిచేశారని పుకారుగా చెప్పుకుంటున్నారు.

ఇంక నా స్వంత విషయం. ఇదివరలో నాపైన ఒకడే surveillance ఉండేవాడు. ఇపుడు ముఖ్యంగా శ్రీ పొట్టి శ్రీరాములుగారు చనిపోయిననాటి నుండి నాపై ఇద్దరు surveillance లను వేసినారు. ఇపుడు ఇద్దరు వుండడానికి కారణం ఏమిటి ? ఇక్కడ ఉన్న official reporters సరిగా reports వ్రాయలేకపోతున్నారని కాబోలు. అదిగో ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చుని నేను మాట్లాడుతున్నది వ్రాసుకోడం చూడగలరు. యిల్లా శాసనసభ్యులపైన నిఘా ఎందుకువుంచారో Home శాఖా మంత్రిగారు సమాధానం యిస్తారని తలుస్తాను.

Sri K. V. RAMESAM:- అధ్యక్షా! నేను ఈ Police Demand ను బలపరుస్తూ కొన్ని సూచనలను, ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. పోలీస్ డిపార్టుమెంటులో కొన్ని ఖర్చులనుతగ్గించడానికి అవకాశంవుందని నేను మనవిచేస్తున్నాను. ఈమధ్య పోలీస్ శాఖలో చాలామంది Sub-Inspectors ను తీసివేయడం జరిగింది. పెద్దపెద్ద వుద్యోగములలోను, అనగా D.S.P., Dy. S. P. లను, Sub-Inspectors ను Direct గా Appoint చేయడంవల్ల యీవిధంగా కొంతమందిని తీసివేయవలసి వచ్చినదనుకొంటున్నాను. అలాకాకుండా ఇదివరలో కొంత సర్వీసువున్న వారికే Promotion లు ఇవ్వవలయును. జిల్లాలలోవున్న D. S. P. లు Direct గా కొన్నికేసులతో కల్పించుకొంటున్నారు. వారు కొన్ని విషయములలో అసలు కల్పించుకొనకపోవడంవల్ల, కొన్ని చిక్కులు ఏర్పడుతున్నాయి. జిల్లాలలోవున్న Police శాఖలో అనేక లోటుపాటులున్నాయి. జిల్లాలలో D. S. P. లు కొన్నికొన్ని విషయాలలో కల్పించుకోనందువల్ల Police 'Administration లో కొన్నిలోపాలు, చిక్కులుకల్గుతున్నాయి. పోలీస్ శాఖపై ప్రభుత్వంవారు తగుశ్రద్ధతీసుకొనగలరని ఆసిస్తూ నేను ఇంతటితో విరమిస్తున్నాను.

Sri G. LATCHANNA:—అధ్యక్షా ! ఈ పోలీసు డిమాండు గురించి చర్చిస్తూ అనేకమంది సభ్యులు అనేక విషయాలను ప్రభుత్వముయొక్క దృష్టికి తీసుకు వచ్చారు. ఇపుడు పోలీసువారు మన ఆంధ్రదేశంలో శాంతి భద్రతలు కాపాడడానికి ప్రజాసేవకు, తోడ్పడుతున్నారని అంటున్నారు. మన ప్రభుత్వం మద్రాసుప్రభుత్వంవలెనే పోలీస్ శాఖపై ఎక్కువఖర్చుకు చాలమొత్తమును కేటాయించారు. పోలీసుడిపార్టుమెంట్ అంటే పూర్వం ప్రజలలో ఒకవిధమైన గౌరవము ఉండేది. ఇపుడు ప్రజలలో పోలీసుశాఖ అంటే అసలు భయమూ, గౌరవమూ లేకుండా పోయింది. దీనికి కారణం పోలీసుశాఖ Administration లో ఉన్నటువంటి లోపముతే కారణము. ఈ మధ్య జరుగుతున్న కేసులలో పోలీసుశాఖవారు నీతి, నిజాయితీలతో పనిచేయుచున్నట్లు కనపడదు. ఇపుడు పోలీసుశాఖలో చిన్న వుద్యోగులు మొదలుకొని పెద్దవుద్యోగుల వరకు అంతా లంచగొండులైపోయారు. ఇపుడు పోలీసుశాఖవారు దేశంలో శాంతి భద్రతలకు ఏ మాత్రం తోడ్పడడంలేదు. పోలీసుశాఖలో లంచగొండి తనం పెరగటానికి కారణం ఏమిటంటే

వారికి జీతములు చాలాతక్కువగా యిచ్చుచున్నారు. ప్రభుత్వంవారు పోలీసు శాఖలోని చిన్న వుద్యోగస్తులైన పోలీస్ జవాన్లకు జీతములు హెచ్చించి వారు duty కొరకై ఎచ్చటికైనా వెడితే వారికిరోజూ యిచ్చే Bata లు కొంచెం ఎక్కువ చేయవలయును. పోలీసుశాఖలో చిన్నవుద్యోగుల కొరకై కాక ఇతరఖర్చులకు ఎక్కువడబ్బు అనవసరంగా ఖర్చుపెట్టబడుతున్నది. ప్రభుత్వం వెంటనే ఈ విషయమై తగు చర్యలు తీసుకొనవలయునని మనవిచేస్తున్నాను. ఈపోలీసుశాఖవారు దేశంలో శాంతిభద్రతలను, న్యాయాన్ని కాపాడడానికి తోడ్పడాలి కాని ఇప్పుడు పోలీసుశాఖ దేశంలోని పేద ప్రజల కేమాత్రం తోడ్పడక డబ్బున్నవారి అండనే ఉంటున్నది. అందువలన దేశంలో అరాచకం ఎక్కువగా వుంటున్నది. ప్రభుత్వం సాకల్యంగా ఆలోచించి పోలీసుశాఖలో తగు మార్పులు తీసుకువచ్చి ప్రజలకు అన్నివిధాలా తోడ్పడేటట్లు చేయాలి. పోలీసుశాఖలో మార్పులు తెచ్చి ఆశాఖ దేశంలో సమాజ వికాసానికి తోడ్పడేటట్లు చేయాలి. ఈపోలీసు శాఖవారు దేశంలో శాంతిభద్రతలను కాపాడడానికి ప్రజలకు తోడ్పడడానికి ఎప్పుడూ సిద్ధంగా వుండేటట్లు ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవలెనని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri T. NAGI REDDI :— అధ్యక్షా! Police Demand మీద ఉన్నటువంటి విషయాలను చక్కగా మంత్రిగారిముందు చాలామంది సభ్యులు, చాలావిషయాలను విపులంగా పెట్టారని నా అభిప్రాయం. అంతకంటె ముఖ్యమైన విషయాలూ, చాలా జాగ్రత్తగా అందరూ ఆలోచించవలసిన విషయములు, మంత్రిగారుకూడా జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయములగురించి నేను చెప్పుతున్నాను. ఈ పోలీసులు శాంతిభద్రతలు కాపాడడానికి మన ఆంధ్రదేశంలో ఇప్పుడు ఉపయోగపడుతున్నారని, పోలీసులు ప్రజలకు సేవచేయుటకు రాత్రింబవళ్ళు ప్రజలవెనుక ఉంటున్నారని మంత్రిగారు చెప్పారు. కాని దేశంలో ఉన్నటువంటి ప్రజలు, మంత్రిగారు అలాచెప్పినంతమాత్రాన అలాగని అనుకోవడంలేదు. ఉష్ట్రపక్షి తల ఇసుకలోపెట్టి, తనను ప్రపంచములో ఎవరూ చూడడంలేదని అనుకొంటుంది. బయట ప్రపంచం, దానికి కనబడకపోవడంవల్ల అది ప్రపంచం దానినిగురించి ఏమనుకుంటుందో తెలియక, అదేమిచేస్తున్నదో ప్రపంచమునకేమీ తెలియదనుకొంటుంది. మంత్రిగారు చెప్పినది ఆవిధంగా ఉన్నది. వారు పోలీసులు ప్రజాసేవచేస్తున్నారు అంటున్నారుకాని, దేశప్రజలుమాత్రం, పోలీసులు తమకు సేవచేయుటకు ఉన్నారనిమాత్రం వారు అనుకోవడంలేదు. అనేకమంది సభ్యులు అనేక దృష్టాంతాలను మంత్రిగారిముందు చెప్పారు. మంత్రిగారు మాట్లాడుతూ, ఎలాంటి చిన్నవిషయమునైనా సరే జాగ్రత్తగా పరిశీలించి వెంటనే తగుచర్యలు తీసుకుంటూ ఉన్నారు. ఇక్కడ చాలామందిసభ్యులు చాలావిషయాలను చాలావిపులంగా చెప్పారు. ఈ విషయములనుగురించి వెంటనే చర్యలు తీసుకుంటారా ? అని నేను ప్రశ్నిస్తున్నాను. స్నేహితుల సహకారంవల్ల మనరాష్ట్రంలో ఇపుడేమీ అల్లరులులేవు. అందుచేత ప్రస్తుతం పోలీసువారు ప్రజాసేవకే ఉన్నారని చెప్పారు. మంత్రిగారు స్నేహితుల సహకారంవల్ల శాంతిభద్రతలున్నాయి, వారు అల్లరులు ఇపుడు చేయడంలేదు అందువల్ల శాంతిభద్రతలు ఉన్నాయిదేశంలో అనడంకంటె ఇపుడు ప్రభుత్వం జాగ్రత్తగా సక్రమంగా నడచుకొంటోందని ఎందుకు అనుకోకూడదు ? ఈవేళ జరిగినచర్చలో అనేకమంది చెప్పిన విషయములనుబట్టి పోలీసులు ప్రజలకు ఏమాత్రం, సేవచేయుచున్నారో తెలుస్తుంది. ఇపుడు పోలీసులు ప్రజలకేమీ సహాయపడడంలేదు సరికదా వారిని బాధలుకూడా పెడుతున్నారు. మనరాష్ట్రంలోని ప్రజలకు ఈ పోలీస్ Department వారికి సేవజేయడానికి ఉన్నదనేనమ్మకం ఏమాత్రంలేదు. ఈ పోలీసులుకాని, C. I. D. లు కాని,

నాగిరెడ్డి వెనువెంట ఎపుడు ఉంటారుకానీ ఇతర ప్రజాసంబంధమైన కేసులలోమాత్రం వారు ప్రజలవెనుక వుండిమాత్రం పనిచేయరు. ఇపుడు పోలీసువారు ప్రజలకోసమై పనిచేస్తున్నారని ప్రజలకు ఏమాత్రం నమ్మకకల్గుతుందని నాకుమాత్రం నమ్మకంలేదు.

ఈ ప్రభుత్వానికి ప్రత్యర్థుల కేసుల గురించి ఒక చట్టము అవసరంలేదు. ప్రత్యర్థుల విషయంలో వారికొక సాక్ష్యం అవసరంలేదు. వారు ఎన్నిసంవత్సరాలు జైలులో ఉన్నాసరే, అవన్నీ అనవసరమైపోతాయి. కొని తమ డిపార్టుమెంటుకు సంబంధించినటు వంటి విషయాలలో నేరుగా ప్రజాప్రతినిధులు చెప్పినప్పటికిని, సాక్ష్యము ఇచ్చినప్పటికిని, వాటిని ఆధారం చేసుకోడానికి వీలులేదనే ఒక పద్ధతిలో ఈ మంత్రివర్గము, తదితరులు ఉన్నంతకాలము, ప్రజలకు ఈపోలీసు డిపార్టుమెంటుమీద నమ్మకం కలుగుతుందనే టటువంటి అభిప్రాయం నాకు మాత్రంలేదు. మంత్రి గారికి ఉంటే ఉండవచ్చు.

ఇకపోతే, చిన్నవిషయాలు తీసుకోందాము. ఎక్కడైనా తప్పులు జరిగితే, నాదృష్టికి తెస్తే నేను చర్యతీసుకొంటానని మంత్రిగారు చెప్పారు. ఇప్పుడు మాట్లాడిన వారందరు లెక్కలేని తప్పులు చూపెట్టారు. Concrete examples కూడ ఇచ్చారు. అయితే ప్రతిఒక్క విషయాన్ని మంత్రిగారు స్వయంగా విచారించి, చేయుటకు సాధ్యమా! అని అడుగుచున్నాను. ఇటువంటి సమాధానాలతో ఏమైన ఉపయోగ మున్నదా. నాగిరెడ్డి మాత్రము ఆస్థానములో కూర్చొంటే అపని చేయగలడా, ఇది ఎవరికైనా సాధ్యమా ? ఇది అసంభవమంటున్నాను. ఇదికేవలం ప్రజలను మభ్యపెట్ట డానికి తప్ప మరేమికాదు. ప్రభుత్వముయొక్క ఈ విధానము మారితే తప్ప ఈ లోపా లను చక్కదిద్దడానికి వీలులేదు. ప్రభుత్వముయొక్క ఈ కార్యక్రమ విధానము మారితే తప్ప, వీటిని చక్కదిద్దటం అసంభవము. తప్పులు మాదృష్టికి తెస్తే పరిశీలిస్తాం, విచా రిస్తాం అంటే ఈ ప్రభుత్వము ఎంతో బాగా ప్రవర్తిస్తున్నది అని ప్రజలు అనుకోవడా నికి, ఈ విధంగా ప్రజలను మభ్యపెట్టడానికి ఇటువంటి విధానాన్ని అనుసరిస్తున్నారంటే, అది ఎంతకాలమో జరగదు. కొబట్టి వారి ఆలోచనా విధానము, వారి కార్యక్రమ విధానం, ఇవన్నీ మారవలసియున్నదని వారికి చాలా వినయపూర్వకంగా చెప్పు చున్నాను.

ఇక జీతాల విషయం వచ్చినప్పుడు మంత్రిగారు ఒకమాట చెప్పారు. దేశ ములో, ఇతర ప్రజలను చూచినట్లైతే, నూటికి 70 మంది, ఇళ్ళులేక, కూడు, గుడ్డలేకుండా నానావస్థలు పడుతున్నారు. కనుక యీ 70 మందిని దృష్టిలో పెట్టుకొని చూచినట్లైతే, వీరి జీతాలు చాలా బాగున్నాయని వీరిపరిస్థితి ఎంతోబాగున్నదని అన్నారు. అయితే ఈ సందర్భమున ఒక విషయం చెప్పుచున్నాను. ఏడేళ్ళ పరిపాలన తరువాత, దేశములో ప్రజలయొక్క ఆర్థికస్తోమత తగ్గిపోయిందనే విషయాన్ని వారు గుర్తించవలసి యుం టుంది. దేశ్‌ముఖ్ గారుకూడ పార్లమెంటులో మాట్లాడుతూ ఈ నిరుద్యోగ సమస్య అనేది ఒక బ్రహ్మాండమైన రాక్షసిలాగా పరిణమించింది. అంటె రానురాను ప్రజలయొక్క ఆర్థికస్తోమత తగ్గిపోతూ ఉన్నదన్నమాట. ఆ పరిస్థితులలో వీరిజీతాలు హెచ్చించడానికి ఏనాటికైనా వీలవుతుందా! ఈ విధంగా దేశముయొక్క ఆర్థికస్తోమత తగ్గిపోతూ యుంటే, మీ ఏడుపు మీరు ఏడ్వండి, ప్రజలఏడుపు వారు ఏడుస్తారు, మేము మాత్రము పరిపాలన సాగిస్తాము అనే విధానాన్ని అవలంబించడం జరుగుచున్నది.

కాని, నిజంగా ఈ ఉద్యోగస్తులకు మేలుచేయదలచుకొంటే, ఏవిధంగా వీరిని బాగుపరచగలము అని ఆలోచించి ఒక అభిప్రాయముతో ముందుకువచ్చి, దాన్ని

మాముందుపెట్టి మా సహకారం కోరియున్నట్లైతే, ఏదోవిధంగా దీనిని పరిష్కరించుటకు అవకాశముంటుంది. గాని అట్లు గాకుండా నూటికి 70 మంది మీకంటె బాగున్నారని చెప్పటం ఏమాత్రం తృప్తికరంగాలేదు. నిజమే, నూటికి 70 మంది ఇంతకంటె హీనస్థితిలో ఉన్నమాట వాస్తవమే, వారికి నెలకు 18 రూపాయలు కూడ దొరకనిమాట వాస్తవమే, అయితే ఈ విధంగా నూటికి 70 మంది తిండి గుడ్డలేకుండా ఉన్నారని చెప్పి, మన ఉద్యోగులకు వాళ్ళకు మాత్రం కూడు గుడ్డఉంటేచాలు, దానికి ఈ జీతం సరిపోతుంది, వారి కుటుంబాలు ఎక్కడైనా పోనీ అనే దృష్టితో ఆలోచించడమేనా ఈ ప్రభుత్వము ?

ఇక, మిగతా విషయాలు చాలామంది చెప్పారు. ఏవిధంగా Sub-Inspectors revert చేశారు మొదలగు విషయాలుచెప్పారు. ఈ సందర్భంలో, 7 సంవత్సరములు Sub - Inspector గా పని చేసినటువంటి అతనిని revert చేశారని చెప్పారు. ఈ విషయాలన్నింటినీ మంత్రి వర్గము పరిశీలించి సరిచేస్తారని ఆశిస్తున్నాను.

మేము పోలీసుఖర్చు తగ్గించాలని అన్నప్పుడు, ఆ సందర్భములో, వారికి ఇళ్ళు కట్టడానికి కొంతఖర్చు అవుతుందని ఈ విధంగా చెప్పుకొంటూవచ్చారు. ఈ సందర్భంలో చెప్పవలసింది ఏమిటంటే, ఇంగ్లీషువాళ్ళు పెట్టినటువంటి సాంప్రదాయాలన్నిటిలోను మిగిలిపోయింది ఒక పోలీసు శాఖలోనే. అది ఈ M S. P., S. A. P. అనేవారు. 1948వ సంవత్సరములోని క్రిష్ణాపత్రికను ఒకసారి చదివిచూస్తే ఈ పోలీసువారియొక్క దురంతాలంతా అర్థమవుతుంది. స్త్రీలను మానభంగంచేయడం మొదలగు సహించరాని దురంతాలంతా వీరు చేస్తూవచ్చారు. ఇష్టమువచ్చినట్లు హద్దులేకుండా, ప్రజలమీదకు వెళ్ళడం అనేటటువంటి విధానం అవలంబిస్తూ వచ్చారు. ఈ విధంగా మన ప్రజకు, మనదేశానికి మన భాషకు సంబంధంలేని వారిని ఈ ఉద్యోగాలలో నెలకొల్పటం అనేది చాలా తప్పు అని. అది ప్రజాభిప్రాయముతో కూడుకొనినటువంటి ప్రభుత్వములో చేయకూడదని మొదటనుంచి మేము చెప్పతూ వచ్చాము. అదే మాటనే క్రిష్ణాపత్రిక నిశ్చితంగా చెప్పింది. Police Department యొక్క ఈ Position ను తీసివేయమని, ఇది ప్రజాభిప్రాయానికి విరుద్ధమని చెప్పిన, దాన్నిమాత్రం తీసివేయడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు అని తెలుస్తున్నది. ఈ విషయంలో ప్రజలయొక్క సహకారాన్ని పొందడానికి వీలులేదని చెప్పచున్నాను. ఇక నాకు తెలిసినటువంటి ఎన్నో విషయాలలో, ఒకటి మాత్రము ప్రభుత్వము ముందు పెట్టాలి అది, అరెస్టులు చేయడం వాటిని record చేయకపోవడం అనేది జరిగిపోతున్నది. ఈ సాంప్రదాయాన్ని 1948-51 సంవత్సరముల మధ్య పోలీసు శాఖలో బ్రహ్మాండంగా ఆచరణలో పెట్టినందువల్ల, యీ నాడు ఆ అలవాటు పొమ్మంటే ఏవిధంగా పోతుంది ? ఆనాడు పోలీసువారిని ఆవిధంగా చేయమని ఈనాడు అది చేయవద్దు, తప్పుఅంటే అది అంత సులభముగా సాధ్యమా ? ఎవరినంటేవారిని ఇష్టమువచ్చినట్లు Arrest చేయడం, పట్టుకొనివచ్చి కొట్టడం, లంచాలు తీసుకోవడం, తరువాత వదలిపెట్టడం, ఈ విధంగా గత 6 సంవత్సరములుగా యుంటున్న ఈ దుస్సాంప్రదాయమును ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వము అడ్డుకోడానికి ప్రయత్నిస్తే అది కష్టతరంగా ఉంటున్నది. ఆ విషయములో నేను వారికి నా సానుభూతి చెప్పగలను. ఆనాడు వారిలో అటువంటి దుర్వర్తనను కలగించి ఈనాడు ఆ విధానాన్ని వదలుకొమ్మంటే మాత్రము పోతుందా ? రాజగోపాలాచారిగారి ప్రభుత్వములో ఉన్నప్పుడు కదిరిలో జరిగిన ఒక విషాదకరమైనటువంటి విషయాన్ని వారి నోటీసుకు తెచ్చినప్పుడు, పోలీసులపైన విచారణ జరిపారు. దానిలో నిజము బయట

పడిన తరువాత ఆసాడే, అవ్యక్తులను arrest చేశారు. అప్పుడు ఏమిజరిగిందంటే ఒక స్త్రీని ఒకరితరువాత ఒకరు మానభంగం చేసిన తరువాత, ఆ స్త్రీని బయటికి పంపించే ముందు, ఈ విషయము బయటపెడితే నీ ప్రాణాలు దక్కవు జాగ్రత్త అని భయపెట్టి పంపించారు. నేను తిరిగి కదిరికి వెళ్ళేంతవరకు ఆ స్త్రీ ఎవరికి చెప్పుకోడానికి వీలు లేకుండా నేను వెళ్ళినతరువాతి, రహస్యంగా నావద్ద చెప్పుకొన్నది. దీనిని గురించి చర్యతీసుకోడానికి, దీనికి ఏది సాక్షి లేదని, విచారణ చేసేందుకు ఏమి రికార్డులేదని అన్నట్లైతే ఇదేనా మన పరిపాలనా విధానమని అడుగుచున్నాను. 1948 నుంచి 50 వరకు వీరు సాగించినటువంటి ఈ దుశ్చర్యల ఫలితంగా, ఆ సంప్రదాయమొకటి మిగిలింది. దాన్ని ఆపివేయవలసి యున్నది.

ఇకపోతే ఎంతమంది ప్రజలు ఇచ్చినటువంటి memorandum లు వాటి గురించి Police Department enquire చేసింది తరువాత ఎంతమంది భూస్వాములు ఇచ్చినటువంటి applications పోలీసులు ఎంతత్వరలో మంజూరు చేసింది ఒకసారి మీరు రికార్డు అంతా తీసి దాన్ని study చేస్తే అంతా అర్థమవుతుంది. సామాన్యమైన ప్రజలువచ్చి, నానావస్థలు పడుతున్నాము, రక్షణ ఇవ్వమంటే, ఆ పోలీసులు చెవులో వేసుకోరు. అయితే ఒక భూస్వామివచ్చి నాభూమి దగ్గర ఎవరో గోడకట్టుతున్నారని చెప్పేసరికి Circle Inspector, Sub-Inspector పరుగెత్తుకొని వస్తారు. ఇటువంటి పోలీసులనేనా ప్రజలు కోరుచున్నదని అడుగుచున్నాను.

గ్రామ గ్రామానా జరుగుచున్న సంఘటనలేకాదు ఒక చిన్న దృష్టాంతం - మా గ్రామం ప్రక్క చిత్రవీడులో ఒకణ్ణి కాలు విరగకొట్టారు. విరగకొట్టినమాట వాస్తవమే ఐనా, ఎవరుకొట్టారో చెప్పినా, వాణ్ణి ముట్టుకోలేదు పట్టుకోలేదు. ఎందుచేత? ఒకసాహుకారు unlicensed gun తో పేలిస్తే దాన్ని గురించి report చేస్తే, పోలీసువారు మేము ఏమీ చేయుటకు సాక్ష్యం లేదు కాబట్టి, ఏమీచేయుటకు వీలులేదన్నారు. నాగిరెడ్డిమీద C. I. D. లు బోలెడంతమం దున్నారు. కాని దానికి ఈ C. I. D. లను వినియోగించుటకు ప్రభుత్వానికి సాధ్యంకాలేదు. దీన్నిబట్టి చూస్తే ఎవడికి అధికారం యుందో ఎవడికి పలుకుబడి యుందో, వాడు ప్రభుత్వంచేత తన పనులన్నీ చేయించుకో గలడు. అటువంటివాడిదే రాజ్యం. అటువంటివాడివైపే పోలీసులుంటారు. కాని పేద వారి వైపు, అణగద్రొక్కబడినవారి వైపూ కాదని దినదినమూ చూస్తూయున్న ప్రజానీకానికి బాగా తెలుసును. ఈ విషయం జాగ్రతగా ఆలోచించమని మనవిచేస్తున్నాను.

స్వవిషయం ఇంకొకటి చెప్పదలచాను. నాకు దిన దినం కట్టలు, కట్టలుగా ఉత్తరాలు వస్తూఉంటాయి. అవి నాకు చేరవు. ప్రతి ఉత్తరం చించి చూచిన తరువాత, అంటించడంకూడా అంటించడు. నేను ఉత్తరం చించి లోపల చూచేసరికి కాగితం చినిగి ఉంటుంది. Open-minded గా ప్రవర్తిస్తూ యున్నా, ప్రభుత్వం censor అని ముద్ర వేయడం ఎందుకో? ఈ secrecy ఎందుకు? ఈ underground methods అన్నీ Opposition leader గా యున్న సమయంలో విశ్వనాథంగార్కీ తెలుసును. వారి తపాలు కూడా C. I. D. లు తెరచిచూడడం వారెరగరా? మీరు ప్రవర్తించే ప్రవర్తనలో ప్రజలకు కల్గుచున్న నమ్మకం ఏమిటి? Opposition leader గా యున్నా, ప్రజాస్వామికహక్కు తీసివేస్తూయున్నదానివల్ల ఫలితమేమో చూడండి. వావిలాల గోపాల కృష్ణయ్యగార్కి నేను సెనేటు ఓటింగు పేపర్సు పంపితే, పంపి 3 రోజులైనప్పటికీ అవి సమయానికి చేరలేదు, Ballot papers ఉపయోగపడలేదు. Post చేసిన 4 రోజు

లకు చేరింది. అది ballot paper అని పైకి కనిపించినా, చించి ఆలస్యం చేసినదాని ఫలితంగా, నాకు ఒక ఓటు పోయిందని, నేను గుర్తుకు తెస్తూయున్నాను. దాన్ని గురించి ప్రభుత్వం ఏమిచేసినట్లు. పోలీసుకు, పోలీసు department కూ మంత్రివర్గంమీద అధికారం ఉంది కాని, మంత్రిగార్కి పోలీసుమీద అధికారం లేదు. ఉన్నా ఇట్లాంటి విషయాలు అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి గోపాలకృష్ణయ్యగారు చెప్పారే ! ఎవరిపైనా గుడ్డలు ఊడదీసి కొట్టారంటే, అట్లాంటి చిన్నచిన్నవి జరుగుతూనే ఉంటాయి. వాటిని గురించి పట్టించుకోకూడదన్నారుట. ఇటువంటి విధానంలో ప్రవర్తిస్తున్నాం. నాకు రావలసిన ఉత్తరాలు time కు రాకపోవడం ఈ తంతంతా ఏమిటని అడుగుచున్నాను. ఈ ప్రమాద మేమిటని అడుగుతున్నాను. నాకు బంధువులెవరైనా వ్రాస్తూ ఉంటారు ఉత్తరాలు. ఆ బంధువు లెవరేనా గవర్నమెంటు పదవులలోకూడా ఉంటారు. భార్య భర్తకు వ్రాసే ఉత్తరాలుంటాయి. భర్త భార్యకు వ్రాసే ఉత్తరా లుంటాయి. అన్నీ చించి చూడడమేనా ? ఈ మంచంక్రింద దూరి చూసేపద్ధతి చాలా obnoxious, nasty అని చెప్పుచున్నాను. నా wife నాకు వ్రాసిన ఉత్తరంకూడా నాకు చేరడంలో ఒక దినం ఆలస్యమే. నేను నా wife కి ఉత్తరం వ్రాసినా ఇదే జరుగుతుంది. ఇదే పద్ధతి సంజీవరెడ్డిగారికికూడా జరుగుచున్నదా అని అడుగుచున్నాను. వారికి జరగనప్పుడు నాకుమాత్రం ఎందుకు జరగాలనే విషయం జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నాను. నేను ఎక్కువగా చెప్పవలసివస్తే చాలా ఉన్నాయి. పోలీసుల రాజ్యం, పోలీసులరాజ్యం అంటారు కమ్యూనిస్టులు, ఏవిషయంలో అని అడగవచ్చును. దానికి దృష్టాంతములే నేను చెప్పే విషయాలన్నీ. బ్రిటిషు సామ్రాజ్యవాదం ప్రజలను అణచియుంచితే గాని తమ నిరంకుశాధికారం సాగదని, ఒక పరిపాలనా విధానం పెడితే అది మార్చుటకు ఇన్ని సంవత్సరాలైనా వీరికి సాధ్యంకాలేదు. ఆ పరిపాలనా విధానం, ఆ bureaucracy, ఆ department ఉద్యోగస్తులనూ, ఆ files యథాతథంగా తాను తీసుకుని ఈ ప్రభుత్వం తాను నడుపుతోంది. కాని ప్రజలకు ఉపయోగపడే రాజ్యాంగ తంత్రం అల్లాగే యుండాలనే పద్ధతిలో ఈ ప్రభుత్వం ప్రవర్తించినంతకాలం, నేను ఇందాకా చెప్పినట్లు put a question mark అని పోలీసు ప్రజా పోలీసుగా ఉండాలనే మాట వాస్తవమైనా, ప్రజలు ఆ విధంగా భావించరు. నిజమైన ప్రజాపోలీసని ప్రజలు భావించడానికీ, గుర్తించడానికీ వీలైన పద్ధతులలో మీరు పోలీసు పరిపాలన రూపొందిస్తారని భావిస్తున్నాను. ఒక మిత్రుడు అక్కడక్కడ non-official committee లు పెట్టి పోలీసు పరిపాలనపై వాటి అభిప్రాయాలు చెప్పుటకు వీలుగా ఉండే పద్ధతిపై ఏర్పాటు చేయమని చెప్పారు. సంజీవరెడ్డిగారు constructive suggestions ఇవ్వమని అడిగారు. మేముచేసిన ఈ కొద్దిపాటి. సలహాలు ఆలోచిస్తారని ఆవిధంగా చేస్తేతప్ప ఈ departmentను బాగుచేయలేరని ఖచ్చితంగా తెలియజేస్తూ విరమిస్తున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఉపాధ్యక్షా ! నేను మొదట్లో చెప్పినట్లు ఈ demand పై ఉండవలసినంత ఉద్రేకం లేకపోవడం శుభసూచకం. నాగిరెడ్డిగారు గట్టిగా మాట్లాడినా, శబ్దం గట్టిగా ఉందికాని, ఎంతోతీవ్రంగా చేస్తారనుకున్న allegations లేవు కాబట్టి నేను సమాధానంకూడా తీవ్రంగా ఇవ్వదలచుకోలేదు. Demand పై 16 మంది మాట్లాడారు. 13 తో ఆగిపోతుందేమో, పోలీసు department కి అపశకునం అనుకున్నాను గాని అట్లా జరగనందుకు సంతోషిస్తున్నాను. ఒక్కొక్కరే చెప్పినదానికి ఒక్కొక్క నిముషం సమాధాన మివ్వడానికి ప్రయత్నిస్తాను. పోతరాజుగారు ఒక Sub-

8th January 1954] (The Hon. Sri N. Sanjeeva Reddi)

Inspector విషయం allegations చేశారు. రంకుతనం చేసిందని కేసు పెట్టారని ఒక ఆమెమీద, అందుపై court లో మొగునితోనే వ్యభిచరిస్తున్నట్లు సాక్ష్యంలో తేలిందని అన్నారు. పోతరాజుగారికి తెలియక పోవచ్చును. Madras లో brothel Act ఉన్నదని ఆ Act ప్రకారం శిక్ష వేయకుండా ఉండుటకు ఒకరిని permanent గా పెట్టుకుని, ఆయన ఉంచుకున్నాడని Certificate produce చేస్తారు. నేను పెడితే ఆయనతోనే ఉన్నానని చెబుతూ ఉంటారు. ఇది కూడా అలాంటిదేమో అని భావించ వలసి వస్తోంది. ఆ విధంగా అన్యాయంగా కేసుపెట్టి ఉంటే విచారణ చేస్తాను. అల్లా Certify చేసి నేను ఉంచుకున్నాననీ, నా పెళ్ళాం అని చెప్పుకునేవాళ్ళుకూడా ఉన్నారు. అలాంటిది అక్కడ జరిగి యుండదని భావిస్తున్నాను. లక్ష్మీనారాయణరెడ్డిగారు చెప్పారు. నాకు 20 ఏండ్లుగా చిన్నతనంనుండీ ఆయన తెలుసును. 20 ఏండ్ల అనుభవమైనా ఏమీ మారలేదు (నవ్వు) ఆయన ఇంట్లో సుఖంగా ఉన్నారు కనుక మారలేదు. ఇంట్లో ఉండగా రెడ్లు అన్యాయం చేస్తున్నారు. పోలీసువారు మద్దతిస్తున్నారు అన్నారు. వారుకూడా రెడ్డి కుటుంబమే కనుక వారి అభిప్రాయం నా అభిప్రాయం కూడా నాకు తెలుసును. ఉపన్యాసంలోకన్న మనం న్యాయంగా జీవనం చేద్దాం. న్యాయంగా ప్రవర్తిద్దాం అనే ఉద్దేశ్యం లేకపోతే ఎవరేమిచేస్తారు. మనం ప్రజా ప్రతినిధులంకాబట్టి మనం ప్రజలందరికి ఆదర్శప్రాయంగా ఉందాం (cheers). శ్యామసుందరరావుగారు M. L. A. ప్రజాప్రతినిధి. శాసనాలు చేయ వలసినవారు. నేను అందరికన్న చిన్నవాణ్ణి, నాకు 26 ఏళ్ళు అని చెప్పుకున్నారు అంటే ఎలెక్షన్లనాటికి ఆయనవయస్సు 23½ సంవత్సరాలు అన్నమాట. చట్టాన్ని ఈరకంగా M. L. A. కావడానికి 25 సంవత్సరాలు అనిచెప్పి ఉల్లంఘిస్తే, ఎక్కడో, ఎవరో Sub-Inspector, Head Constable ఏదో చేశాడనడం దేనికి ? (cheers)

Sri K. RAJAGOPALA RAO :— మంత్రిగారు చేస్తున్నది చాలా Serious-Allegation అవుతుంది. వారిదగ్గర లెక్కలువుంటే అవి తెలుసుకుని allegation చేస్తే బాగుంటుంది.

The Hon. Sri N. SANJEEVA REDDI :— నేను ఏమీ allegation చేయడంలేదు. వారు చెప్పినదే చెబుతున్నాను. వారు తనవయస్సు 26 సంవత్సరాలు కాదనిచెబితే నేనుచెప్పింది Withdraw చేసుకుంటాను.

Sri P. SYAMASUNDARA RAO :— చిన్నవాణ్ణి, నాకు 26 సంవత్సరాలని చెప్పాను (cheers). అంటే ఎలెక్షన్లనాటికి 26 సంవత్సరాలు అని. విచారించవచ్చును.

The Hon. Sri N. SANJEEVA REDDI :—వారు వయస్సు తప్పు చెప్పారని నేను ఏమి charge చేయడంలేదు. Put one and one together; it is two అని మాత్రమే చెబుతున్నాను. Bus workers గురించి వారు చెప్పారు. ఈ మధ్యన జరుగుతున్న విషయం ఇది. Grievance వుంటే విచారించ వచ్చును. దానికి పద్ధతి వున్నది. శాసనం వున్నది. మాకు వ్యతిరేకంగా వున్నవాళ్ళను తన్నుతాం అని చెప్పవద్దు. మేము చెప్పింది సరి అంటే సరి, లేక పోతే తంతాం

అనే పద్ధతి పోవాలి. బస్సుల్లో వెడుతున్నవారిని మధ్యలో అపే తన్నే హక్కు ఎలావుంటుంది ? ఒక సంఘానికి చెందిన Bus worker మరొక సంఘం Bus worker ను తన్నే హక్కు ఎక్కడిది ? అంగలో ఏమి న్యాయం వున్నది విచారిస్తూనే వున్నాం. శాసనాలను అమలుచేసే హక్కును చేతుల్లోకి తీసుకోకూడదని, ఏ శాసనం అయినా మీరే అమలు జరిపితే ఏ ప్రభుత్వమైనా పోలీసులైనా సహించరని చెబుతున్నాను. రాజేశ్వర్రావుగారు మాట్లాడుతూ Sub-Inspectors గా promote అయిన Head Constables చాలామంది revert చేయబడ్డారని చెప్పారు. అది తెలుసు. 5, 6 ఏళ్ళుగా మన రాష్ట్రంలో ఎక్కువ పోలీసుస్టేషన్లు పెట్టారు. తరువాత హైదరాబాదుకు కొంతమందిని పంపడంవల్ల ఎన్నో ఖాళీలు ఏర్పడినాయి. తాత్కాలికంగా కొందరిని Promote చేశారు. కొత్తవాళ్ళను regularise చేస్తే వాళ్ళను revert చేయడానికి వీలులేదు. 2, 3 ఏళ్ళ వరకు temporary గా వేస్తే legal హక్కు వుండదు అనే ఉద్దేశంతో ఆ విధంగా చేశారు. కొత్తవాళ్ళు వచ్చినపుడు వాళ్ళను revert చేయాలి. ఒక రూలు వుంది. Head constable rank నుంచి 30 % కన్న ఎక్కువగా promote చేయకూడదు. youngmen కు అవకాశం ఇవ్వాలి. పాతపద్ధతుల్లో వున్నవాళ్ళు కుదరరని ఆరకంగా ఏర్పాటు చేసారు. Promotion ఆ రూలు ప్రకారం జరగాలి. 300 మంది Sub-Inspectors ఎక్కువగా వున్నారు అంటున్నారు. అట్లాలేదు. వుంటే Auditor General objection చేసి వుండేవాడు. Head Constables ను revert చేసినపుడు సెలవు పెట్టుకున్నారు. అట్లా సెలవుపెట్టుకుంటే కొంతకాలం Sub-Inspectors జీతం వస్తుంది. అందుచేత వాళ్ళు సెలవు పెట్టుకున్నారు. అంతేకాని 300 మంది Sub-Inspectors ఎక్కువగా ఎందుకు వుంటారు ? తరువాత సుబ్బారెడ్డిగారు D. A. గురించి చెప్పారు. Sympathy అందరూ చెబుతారు. నిన్న నేచెప్పాను. దాన్ని repeat చేయడం అనవసరం. D. A. ఇవ్వాలా ? ఇస్తే ఎంతమందికి ఇవ్వాలి ? ఎంత అవుతుంది ? ఇవన్ని పరిశీలించి అందరకూ ఇస్తే వీళ్ళకు ఇస్తాం. వీళ్ళు పేదవాళ్ళల్లో లెక్క. అందరివిషయం ఆలోచించినపుడు వీళ్ళ విషయం ఆలోచిస్తాం. కొతపాటి పట్టాభిరామయ్యగారికి నాకు కొద్ది పరిచయం. జైల్లో కలుసుకున్నాం. తెల్లవారి లేచేసరికి పట్టాభిరామయ్య లేరు. కొన్ని ఏళ్ళుబట్టి వున్నాం నాగిరెడ్డి, పట్టాభిరామయ్య నేనూ. ఆయన చాలా ఉత్సాహంగా వున్నట్లు చూస్తూనేవున్నాం. ఆయనలో ఉద్రేకం మాత్రం తగ్గలేదు. వయస్సులో పెద్దవారైనా ఉద్రేకంగా మాట్లాడారు. రాజకీయ విధానం మార్చకుంటేనేగాని Discipline వుండదు అని అన్నారు. అదే Democracy లో వున్న బలహీనత. మన దృక్పథాన్నే పనిచేయాలి, లేదంటే తక్షణం అధికార్లను శిక్షించే హక్కు Democracy లో లేదు. ఎంతవరకో ఎందుకు ? వందలమంది చూస్తూండగా మహాత్ముని పిస్తోలుతో కాల్చి చంపినవానిని తక్షణం చంపగలిగామా? Greatest man in the world ను చంపిన వానిని శిక్షించడానికి లక్షలరూపాయలు ఖర్చు కావలసి వచ్చింది; ఎంతోకాలం పట్టింది. ఆ Weakness democracy లో వున్నది. ఆ Weakness పోతే Democracy పోతుంది. న్యాయపరిశీలన వుండాలి. ఎద్దు ఈనిందంటే కొట్టాంలో కట్టాలి అనే సిద్ధాంతం మేము ఒప్పుకోము. మల్లయ్యగారు చెప్పిన ఇబ్బందులు గురించి పరిశీలన చేస్తాము. G. C. Kondayya గారు చదివిన కాగితం ఇస్తే ఏమైనా irregularity వుంటే

సరిచేస్తాము. నాకు తెలిసింది reverted people సెలవులో వున్నారని, తరువాత join అవుతారని. బాపయ్య చౌదరిగారు ట్రైనింగు ఇచ్చింది మనం, ట్రైనింగు ఇస్తూనే ఎందుకు వుద్యోగాలు ఇవ్వాలి అన్నారు. ఖాళీలు వున్నపుడే training ఇస్తారు. బోలెడు ఖర్చుపెట్టి training ఇవ్వడం జరుగుతుంది. ఖాళీలు లేనప్పుడు recruitment మానేస్తారు. ఖాళీలు ఎన్నివున్నాయి, ఎంతమంది Direct recruits? ఎంతమంది promoted వాళ్ళు? అనేది నిర్ణయించుకుని training ఇవ్వడం జరుగుతుందిగాని ఇష్టం వచ్చినట్లుకాదు. Direct recruitment Dy. S. P. లకు వున్నది. ఈ మధ్య ఖాళీలు లేక మానేశాము. ఇందులో Direct recruits ఇంత, Promoted ఇంత, I. P. వాళ్ళు ఇంత అనివుంటుంది. Training ఇస్తూనే వుద్యోగాలు ఎందుకు ఇవ్వాలంటే అలా కాకపోతే ప్రభుత్వానికి చాలానష్టం. శ్రీకృష్ణగారు కొంత Controversial point తీసుకురావడంతో వేడి ఎక్కింది. శ్రీకృష్ణగారు కొన్ని Controversial Points తీసుకొచ్చారు. మేము దేనిమీద నైనా రిపోర్టుచేస్తే మీరు ఉద్యోగస్తుల మాట వింటారుగాని M. L. A. ల మాట వినరు. ఉద్యోగస్తులమాట వేద వాక్కులుగా తీసుకుంటారు, అంటారు.తీరా M. L. A. ల మాట వింటే ఉద్యోగస్తులు మామాట విన్నారుకాదంటారు.

Sri V. SRIKRISHNA :— ఆవిషయంమీద కలెక్టరునుంచి రిపోర్టులేదు.

The Hon. Sri N. SANJEEVA REDDI .— రిపోర్టులు వచ్చాయిలెండి. ఆ రిపోర్టు తప్పకుండాచూస్తాను. శ్రీకృష్ణగారుకూడా ఈ అల్లరికి కారణమనివుంది. అది చాలా విచారకరం. ఈ అల్లర్లు తగ్గడానికిచూడండి. పోట్లాట ఇద్దరు పేద వాళ్ళమధ్య జరిగింది. మీరు రాజీచేయడానికి ప్రయత్నంచెయ్యాలి.

Sri V. SRIKRISHNA :— చేశామండి.

The Hon. Sri N. SANJEEVA REDDI :— రాజీ చెయ్యడమంటే మీరుచెప్పినట్లు వినమని చెప్పడంకాదు.

Sri T. NAGI REDDI:— వారు మమ్మల్ని రాజీచెయ్యమన్నారు. భూముల విషయంలో రాజీప్రయత్నాలు చేశాము.

The Hon. Sri N. SANJEEVA REDDI :— రాజీవిధానాలు రెండు. వీరి దొక విధానము. కోటయ్యగారిది మరొకవిధానము. అప్పుడే పోలీసు కావలసి వస్తుంది. మీకందరికీ కష్టంవస్తుంది.

శ్రీ లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ old established పద్ధతులేవున్నాయి ఇవి మారాలన్నారు. నిజమే. కాని పాతపద్ధతులకు అలవాటుపడ్డవాళ్ళను వెంటనే మార్చటం కష్టం. క్రమక్రమంగా మార్చడానికి ప్రయత్నంచేద్దాం.

శ్రీ గౌరపాటి సత్యనారాయణగారు రెండు మూడు Serious విషయాలు చెప్పారు. ఎవరినో చంపి రైల్వేలైనుమీద పెట్టారనీ, కొవ్వలి సబ్ఇన్‌స్పెక్టరు లంచగొండి అయినందున హరిజనులు ఆయనను తన్నారనీ, ప్రభుత్వం ఆ లంచ గొండి ఆఫీసరుమీద ఎందుకు చర్య తీసుకోలేదని అడిగారు. సబ్ఇన్‌స్పెక్టరును హరిజనులు తన్నినట్లు ఆయన ఒప్పుకున్నారు. హరిజనులు తన్నేదుగా! ఇంకా

శిక్షఎందుకో (నవ్వు) శిక్షవేసేవాళ్ళు మీరైతే ఇంక పోలీసు డిపార్టుమెంటు ప్రభుత్వం ఎందుకు? అయినా Dispose Justice on the spot అంటే న్యాయాన్యాయం. 'ప్రభుత్వం మందలించినట్లు తెలిసింది' అన్నారు. సిగ్గుతో తప్పించుకునేవచ్చిన ప్రభుత్వోద్యోగిని మందలించాము. ఎవరిమీదైనా లంచగొండితనం న్యాయంగా నిరూపిస్తే వారిని డిస్మిస్ చేస్తాము. C. I. D. లను ఇంకా వుంచేసి, వారిని తీసెయ్యమంటున్నారు. వారిని అవసరమైనప్పుడు ఉపయోగించడం లేదు.

మాజీ మంత్రి శ్రీ లచ్చన్నగారు మాట్లాడుతూ దండించడానికే పోలీసులు అనే temperament ను develop చేసింది అన్నారు. అది అట్లా చేయలేదని నా ఉద్దేశ్యం. వాళ్ళు దుర్మార్గులను దండించడానికే గాని సామాన్యంగా వ్యవహరించే వాళ్ళ జోలికి పోవలసిన అవసరం లేదు. ఏ రకమైన అద్దాలు వేసుకుంటే అట్లాగే కనిపిస్తుందని వారికి నా జవాబు.

శ్రీ నాగిరెడ్డిగారు చెప్పిన విషయాలకు సమాధానం చెప్పడమా లేదా అని నా ఆలోచన. కారణం ఏమంటే ఉష్ట్రపక్షి తలకాయ భూమిలో పెట్టుకొని ఎవరూ తనను చూడలేదు అనుకుంటుంది. నేను చెప్పేదే వేదవాక్యము అని వారు అనుకోకూడదని నా కోరిక. శాసనాలు మిమ్ములను జైళ్ళలో పెట్టేటంత వరకేనని రక్షించడానికి కాదని చెప్పారు. Democracy లో వున్న లోపము అదే.

Sri C. V. K. RAO :— గౌ. సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ మిమ్ములను జైలులో పెట్టడానికని అంటున్నారు. అది స్పీకరుగారికి వర్తిస్తుందని నా భావము. (నవ్వు)

The Hon. Sri N. SANJEEVA REDDI :— జైలులో పెట్టడానికి చేశారు అంటున్నారు. అవి చాలా pious శాసనాలు. ఇతరదేశాలతో పోల్చి చూచుకుంటే ఇవంత తీవ్రమైనవి కావు. 'రిపోర్టుచేశాము, సబ్ ఇన్స్పెక్టరుమీద charges చేశాము, మీరు ఏమిచేశారు' అంటున్నారు. రిపోర్టులంటే ఇస్తాము గాని ఆయన మీద చర్యతీసుకునే పని మాత్రం మీదికాదు (నవ్వు). లంచం యిచ్చినవాడు తన పని సక్రమంగా పూర్తయితే వూరుకుంటాడు. లేకపోతే వెంటనే రిపోర్టు చేస్తాడు. లంచగొండి అనే విషయం నిరూపణ అయితే dismiss చెయ్యవచ్చు. మీరిచ్చిన ప్రతీ కాగితంమీద, వాళ్ళమీద చర్య తీసుకోవాలంటే భీమవరం, కావలిలో జరిగినట్లు మీరే చేయవచ్చు.

జాబులుచూసి మరీ పంపుతున్నారని అంటున్నారు. ఇతరదేశాలలో అయితే మీ కసలు జాబులు వస్తాయా అని అడుగుతున్నాను.

Sri T. NAGI REDDI :— అసలు వస్తున్నాయా అని నా ప్రశ్న.

The Hon. Sri N. SANJEEVA REDDI :— మాకు వ్యతిరేకులవిషయం లోనే మేము జాగ్రత్తగా వుంటాము. underground secrecy వున్న వాళ్ళ తోనే అట్లా వుంటాము. ఆ సిద్ధాంతాన్ని మీరు వప్పుకున్నప్పుడు మామీద తప్పు పెట్టకండి. మీకొక సిద్ధాంతం వున్నప్పుడు మాత్రం మీరు secrecy ని పాటించకండి. ఇక పెళ్ళాలకు వ్రాసే జాబులుకూడా చించి చూస్తున్నారని చెప్పారు. పెళ్ళాలకు వ్రాసే జాబులను మంచాలక్రింద దాచేటే సిద్ధాంతం కాదు

మాది. మా పరిపాలనలో భార్యా బిడ్డలతో కాపరాలు చేయకలుగుతున్నారు. ఏ ప్రదేశంలో పడితే ఆ ప్రదేశంలో మీ ఇష్టం వచ్చినట్లు దుమ్మెత్తిపోస్తూ ఉపన్యాసాలు ఇవ్వకలుగుతున్నారు. కాబట్టి ఊరికే అవసరమైనవి, కానివి కల్పించి చెప్పడం భావ్యంకాదు. C. I. D. లు ఉత్తరాలు చింపుతున్నారంటే, రహస్య సిద్ధాంతంపై వ్యవహారాలు నడుపుతోంటే ఏమిచేస్తారు ? మేము జాబులు చూచితీరాలి. మీ హృదయంపై చెయ్యివేసుకు చూస్తే ఈ ప్రభుత్వం చేసేది ఏమీ తప్పులేదని తెలుస్తుంది.

Sri T. NAGI REDDI:— పోలీసులు ఇప్పుడున్న దృక్పథాన్ని విడనాడకుండా ఉన్నారు. అది వదిలేట్లు చూడమని చెపుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :— ఇప్పుడున్న పోలీసులు వాళ్ళ దృక్పథాన్ని చాలామట్టుకు మార్చుకొన్నారు. విధిలేని పరిస్థితుల్లో వాళ్ళు వాళ్ళ లాఠీని తుపాకీని ఉపయోగించడానికి వెనుదీయరు. ప్రశాంతంగా జీవితం గడిపే వారు ఎవరూ కూడా పోలీసులకు జడవవలసిన అవసరంలేదు. మీరంతా కూడా మీ cut motion లు అన్నీకూడా ఉపసంహరించుకోమని కోరుతున్నాను.

Sri V. SRI KRISHNA ;— On a Point of information, Sir, మీ ఈ ముగింపు ఉపన్యాసంలో పోలీసులు క్రమంగా మారుతున్నారని, ప్రజలయెడల వారి దృక్పథం మారుతోందని చెప్పారు. ఇంకో సందర్భంలో వాళ్ళు ఇంకా గట్టిగాను తీవ్రంగాను ఉండాలని చెప్పారు. దీనిలో ఏది నిజమో కాస్త వివరించమని కోరుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :—ఊళ్ళకుపోయి దెబ్బలుతినివచ్చే సబ్ఇన్‌స్పెక్టర్లుకూడా ఉంటున్నారని, అటువంటివాళ్ళు ఉండకూడదని, కాబట్టి బుద్ధికలిగి జాగ్రత్తగా మసులుకోవాలని చెప్పాను.

Sri T. NAGI REDDI:— అనంతపురంలోని వాళ్ళు కొందరు, కొందరు పోలీసుల సహాయంతో నంబర్లన్నీ నోట్ చేసారని ఒక లంచగొండి ఉద్యోగస్థులకు కొంత డబ్బు ఇచ్చారు. అందులో D. S. P. కూడా వున్నాడు. వాళ్ళంతా కలసి ఆ లంచగొండితనాన్ని పట్టుకొన్నారు. ప్రభుత్వం ఏమైనా ఆ విషయంలో చర్య తీసుకుందా అని అడుగుతున్నాను.

The Hon. Sri N. SANJEEVA REDDI :— నేను ఇంకా ఆ విషయం చూడలేదు. అటువంటిది ఏమైనా వుంటే తప్పకుండా చర్య తీసుకుంటాను.

Mr. DEPUTY SPEAKER :— ఈ డిమాండు సభవారియెదుట పెట్టేముందు Chair కు ఇబ్బంది కలుగచేస్తున్నారని చెప్పవలసి వచ్చింది. సాంప్రదాయసిద్ధంగా మాట్లాడ్డంలేదని, అసలు సభాసాంప్రదాయాలను సభ్యులు పాటించడంలేదని, మన శాసనసభా సంప్రదాయాన్ని, సంస్కృతిని గమనించవలసిన బాధ్యత శాసన సభ్యులు యావన్మందిమీద వుంది. 10 మంది సభ్యులు ఒక్కసారి గందరగోళం పెట్టడం అది ఏ శాసనసభా సాంప్రదాయం కాదు. పదేపదే Point of order raise చేస్తున్నారు. కాబట్టి మన శాసనసభయొక్క గౌరవప్రతిష్ఠలు మనశాసనసభ్యులమీద ఆధారపడివున్నవి.

కాబట్టి ,ఇప్పటినుంచి అయినా సభాసాంప్రదాయాలను పాటించమని కోరుతూ దీన్ని నేను సభాముఖాన్ని పెడుతున్నాను.

Mr. DEPUTY SPEAKER :— The question is :

"That the allotment of Rs. 1,23,33,500 under Demand XIV-Police be reduced by Rs. 100/-.

The motion was lost.

Mr. DEPUTY SPEAKER :— The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 1,12,33,500 under Demand XIV—Police."

The Motion was carried, and the Demand was granted.

Mr. DEPUTY SPEAKER :— I now adjourn the House for lunch, till 2-30 P. M.

(After Lunch : 2-30 p. m.)

DEMAND NO. XXXVII-CAPITAL OUTLAY ON CIVIL WORKS.

Mr. SPEAKER :— The Hon. Deputy Chief Minister will now move the Demand.

The Hon. Sri N. SANJEEVA REDDI :- Sir, I move that "On the recommendation of the Governor the Government be granted a sum not exceeding Rs. 55,09,700 under Demand XXXVII. - Capital Outlay on Civil Works"

అధ్యక్షా! ఈ 37-వ Demand Capital Outlay on Civil Works'కు గాను Rs. 55,09,700 మంజూరు చేయవలసినదని నేను ప్రతిపాదిస్తున్నాను. ఇది పెద్ద మొత్తము ఏమీ కాదు. ఇంకను మిగిలిన Capital works కు సంబంధించినవి పెద్ద మొత్తములు వున్నవి. P. W. D. కి సంబంధించినవి, Electricity Industrial development, Irrigation మొదలైనవి వున్నవి. ప్రత్యేకంగా యివి భవనాలకు వాటికి సంబంధించిన కొద్ది మొత్తములను మీ ముందు పెట్టబోతున్నాను. అనవసరంగా దీనికి మనం ఎక్కువ ప్రాధాన్యాన్ని యిస్తున్నాము. కారణం నాకు బోధపడడము లేదు. సాధారణంగా దీనికి అంత చర్చ లేకుండానే మీరందరు ఏకగ్రీవంగా ఆమోదించవలసిన విషయమని నా ఉద్దేశ్యం. పెద్ద పెద్ద మొత్తములలో 1½ గంటలలో చర్చ పూర్తి చేసుకున్నప్పటికినీ, యీ చిన్న డిమాండుపై 3 గంటలు చర్చ చేయటానికి పూనుకున్నాము. opposition పార్టీవారు యింత చిన్న demand కు ఎందుకు యింత ప్రాముఖ్యత యిస్తున్నారో నాకు అర్థము కావటము లేదు. పెద్ద డిమాండుకు 1½ గంటలు పట్టితే దీనికి 3 గంటలు పట్టుతున్నది. ఆ కారణంచేత దీనికి ఎక్కువ ప్రాముఖ్యత ఏర్పడుతున్నది. ఖర్చు కోరినదంతా

యివ్వటానికి, మీ చర్చలలోని అంశములు అన్నీ తీసుకొని అంగీకరించబడి, ఎంతెంతో కాలము వినియోగించాము. అందుకు ప్రభుత్వం అంగీకరించింది. దీనిలో 55 లక్షలు అనేది చాలా చిన్న మొత్తము. పెద్దరాష్ట్రానికి కోట్లకొలది ఖర్చు పెట్టుతున్నప్పుడు, యీ 55 లక్షలకు గాను గంటలకొలది చర్చించుకోవలసిన విషయముకాదు. అనవసరమైన ప్రాముఖ్యత యిస్తున్నట్లు కనబడుతున్నది. పెద్ద మొత్తము ఏమీ ఖర్చుపెట్టడములేదు. గుమాస్తాలు, జవానులు మొదలగు చిన్న వుద్యోగస్తులకు కూడా గృహవసతి యివ్వడానికి 25 లక్షలు ఖర్చుపెట్టదలచాము. ఇంతమంది వుద్యోగస్థులకు యింతచిన్న మొత్తము ఖర్చుపెట్టుతున్నామనేది చెప్పుకో తగ్గ విషయముకాదు. ఇప్పటికే ప్రభుత్వ సిబ్బంది మూడుమాసములనుంచి డేరాలలో వుంటూ, ఎండకు, వానకు, సరియైన యిళ్ళులేక చలికి చాలా యిబ్బందులు పడుతున్నారు. రానున్న ఎండకాలములో విపరీతంగా ఎండలలో, వుద్యోగస్థులు భార్య పిల్లలతో కూడా ,యీ చిన్న డేరాలలో కాపురంచేయడం చాలా కష్టమని మీకు తెలుసు. ఇంత చిన్న డేరాలలో కాపురముచేయుట ఎంతకష్టమో ఆలోచించమంటాను. గాలి యేమాత్రము వుండదు. ఎండలు తీవ్రముగా వుండును. డేరాలు మూసుకుంటే గాలి ఆడదు. అదృష్టవశాత్తు యీ గుమాస్తాలు ఆఫీసులకు పోయి పంకాలక్రింద కూర్చుంటారు గనుక వారికి అంతకష్టముగా వుండకపోవచ్చు. కాని, ఎండవేడిమి పిల్లలతో సహా ఆడవాళ్లకు చాలా కష్టముగా వుంటుంది. ఇప్పటికే చాలా యిబ్బందులు పడుతున్నట్లు అందరికి తెలుసు. వారికి పెద్దపెద్ద భవనాలు లేకపోయినా, చిన్న చిన్న యిళ్ళు 3 వేలు, 4 వేల రూపాయలతో పూర్తిఅయ్యేవి యిళ్ళు కొందరికైనా వుద్యోగస్థులకు ప్రభుత్వము కట్టించదలచింది. తక్కువ ఖర్చుతో ఎక్కువయిళ్ళు వేయటానికి ప్రభుత్వం యీ కార్యక్రమానికి పూనుకున్నది. ఇది తప్పకుండా మీరు పూనుకోవలసిన కార్యక్రమమని, మీరందరు అంగీకరించవలసిందిగానున్నా, ఏ ఆక్షేపణ లేకుండా యీ డిమాండును ప్యాసుచేయమంటున్నాను. మన ప్రభుత్వోద్యోగులలో తక్కువ జీతము గలవారికి యీ కొద్ది సహాయము చేయటానికి మీరందరు హర్షిస్తారని ఆసిస్తున్నాను.

ఇక సెక్రిటేరియట్ ఆఫీసుకుగాను ఇప్పుడువున్నది తగినంత పెద్ద భవనముకాదు. ఉన్నదానిలో Chief Secretariat, Home Department వుండటానికిమాత్రమే స్థలము దొరికినది. ప్రక్కనవున్న Deputy Collector Office లో Finance, Law Secretariat Departments వున్నవి. ఇక మిగిలిన డిపార్టుమెంట్లలో P. W. D. Division, Local Administration, Revenue Departments కర్నూలులో అక్కడక్కడ వున్నవి. ఇక్కడ శాసనసభ్యులకు కూడ యీవిషయము పూర్తిగా తెలుసును. ఏది ఎట్లా యిబ్బందితో జరుగుతున్నది కూడ తెలుసును. తక్కిన డిపార్టుమెంట్సు అన్ని గూడ ఒకే భవనములోవుంచితేగాని యిబ్బందులు లేకుండా జరుగదు. అప్పుడే పని తృప్తికరముగా జరుగుతుంది. ఒక File main Secretariat నుంచి మరియొక Secretariat కు పోవలసి వుంటుంది. ఈ File యిన్ని ఆఫీసులుచుట్టి వచ్చేసరికి ఎంత ఆలస్యము అగుచున్నదో సభ్యులు గ్రహించకోర్తాను. ఒకవిషయము తీసుకుంటే అన్ని ఆఫీసులు ఆ File చుట్టి రావలసి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వ శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వమునకుఅన్నిటికికలసి ఒక పెద్ద భవనము నిర్మించ వలసిన అవసరమున్నది. ఇంకను యీ Main Secretariat పెట్టడానికి తాత్కాలిక షెడ్డులు, మూడు

జేరాలు, వేసివున్నవి. మద్రాసులోవున్న Secretariat మాదిరిగా కాక పోయినా యిప్పుడున్న భవనమును Improve చేసి కొంచెము పెద్దగిగా కట్టితే సరిపోతుంది. అంతే కాకుండా యిప్పుడువున్న శాసనసభాభవనము చాల చిన్నదిగా వుండటమువలన మెంబర్లు ఇక్కిరిసి కూర్చో వలసివచ్చింది. శాసనసభకుకూడ ఆఫీసుగౌరవంగా జరుపుకోవడానికి వేరే బిల్డింగ్ ఒకటి ఏర్పాటు చేశాము. భవనములు కట్టినప్పటికిని ఏనాటికైనా యివి movable office లుగానే నిర్మించదలచాము. ఈ విధంగా కట్టించినప్పటికిని పెద్ద నష్టము వచ్చేది ఏమీలేదు. రాజధాని మరొక చోటికి తరలించినప్పటికిని ఒక అణా ఖర్చుకూడ నష్టములేకుండా యీ బిల్డింగ్స్‌లోవేసే సామానులన్ని తీసుక పోవచ్చును. ఎవరు కూడ reasonable గా ఆక్షేపించడానికి వీలులేకుండా బిల్డింగ్సు కట్టించదలచాము. బ్రహ్మాండముగా ఒక Secretariat Building మదరాసు Secretariat మాదిరిగా కట్టాలంటే ఎన్నో లక్షల ద్రవ్యము ఖర్చు పెట్టవలసివుంటుంది. అట్లాంటిది యీ Secretariat Building కు మాత్రము ఏమూడు నాలుగు లక్షల రూపాయలలోపలనే ఖర్చు అయేటట్లు కట్టించదల చాము. కొన్ని యిందులో asbestos sheets తోను చిన్నదిగా నిర్మించ దలచాము. అంతాకలసి 4, 5 లక్షలలో అవుతుంది అనుకుంటాను. ఆఫీసులు తరలించినప్పుడు యీ sheets వూడదీసుకుని మరొక చోటికి పోయినను అక్కడ కూడ యివన్నియు వుపయోగించు కునేందుకు వీలుంటుంది. ఏఒకభవనము కట్టించి నప్పటికిని షుమారు 7, 8 లక్షలకు తక్కువగాకుండా ఖర్చు చేయవలసి వుం టుంది. అట్లాంటిది దీనికి యేమూడు నాలుగు లక్షలవరకే ఖర్చు పెట్టదలచు చున్నాము. ఒకచిన్న భవనానికి ఒకటి ఒకటన్నర లక్షలుఖర్చు అయ్యేటప్పుడు మొత్తముమీద ఖర్చుపెట్టేటటువంటి సొమ్ముకు ఆశ్చర్యపడవలసింది ఏమీలేదు. ఈమొత్తము అంతా తుంగభద్రలో Waste ఐనదిగా ఎంచనక్కరలేదు. తరువాత మిగిలినవి చిన్నభవనాలు కూడ వున్నవి. ఇందులో Guest House ఒకటి కట్టించాలని అనుకుంటున్నాము. ప్రభుత్వానికి యిక్కడ Guest House అనేది ఏమీలేదు. ఇక్కడవుండేవి Rest Houses గానేవున్నవిగాని ప్రభుత్వమర్యాద లకుతగినంత Guest house అనేది లేకపోవుటవల్ల యిప్పుడు ఒకటి ముఖ్యంగా నిర్మించవలసివున్నది. ఏ Central Government వుద్యోగో, Minister గాని యింకా యితర States నుంచి యే పెద్దపెద్ద వాళ్ళైవచ్చినావచ్చే వారు యిక్కడ వుండటానికి సరియైన వసతులుగల బిల్డింగ్ నవీనపద్ధతులలో కట్టించవలసి యున్నది. కనీసము P. W. D. rest house గాని మునిసిపల్ rest house గాని ఏమియు లేదు. P. W. D. rest house వుంటే అదిఇంత పెద్దపెద్ద వాళ్ళకి వుండటానికి చాలదు. ప్రభుత్వము నిర్మించవలసిన rest house 8, 10 మందికి నివసించడానికి తగిన బిల్డింగ్, ఒక Guest House కు గాను ప్రభుత్వము నిర్మించ టానికి ఒకలక్ష 50 వేల రూపాయలు అంచనావేశారు. ఒకచిన్న కుటుంబానికి సాధారణంగా ఒకలక్ష రూపాయలు బిల్డింగ్ క్రింద ఖర్చు అవుతుంది. అట్లాంటిది ఒక పదిమంది వుద్యోగస్తులు వుండటానికి లక్ష 50 వేల రూపాయిల ఖర్చుతో ఒక బిల్డింగ్ కట్టించదలచాము. ఇంతేకాకుండా ప్రభుత్వము తరపున ఇంకను రెండు Guest House లు ముఖ్యమైనచోట్ల బెజవాడ, విశాఖపట్టణములలో, కూడ ఒక్కొక్కటి నిర్మించాలని ప్రభుత్వము నిర్ణయించుకున్నది. కాబట్టి,

ఎక్కడైనావుంటే ఒకటి అనంతపురములో P. W. D. rest house చిత్తూరులో ఒక P. W. D. rest house సరియైనవిగాకూడాలేవు. Municipal rest house చిన్నచిన్నవి వున్నవి. ఇక్కడ కర్నూలులోగూడ rest house అనేది లేనేలేదు. ఈ Municipal rest house వున్నప్పటికిని అది ఏవిధమైన సౌకర్యములులేక చిన్నదిగావుంటున్నది. ఈ చిన్న rest house కు బదులు అక్కడక్కడ కొంచెము పెద్దవిగా నిర్మించితే ఏ పెద్ద వుద్యోగస్థులు వచ్చినను వుండటానికి వీలుగా నిర్మించాలని ప్రభుత్వము తలపెట్టినది.

Assembly కి గాను ఒక building కట్టాలని అనుకుంటున్నాము. Assembly Hall అంటే ఏ మైసూరులోనో కట్టిన 70, 80 లక్షలుపెట్టి కట్టే భవనముగాదు. ఇప్పుడు మనము కూర్చున్నటువంటి building చూస్తున్నాము. వేరే ఒక మధ్యరకపు building ఒక సభామందిరంగా కొద్ది ఖర్చుతో నిర్మించ దలచాము. ఇక్కడ మనకు 140 మంది శాసనసభ్యులు వున్నారు. వీరు కూర్చుని కార్యక్రమము నడిపేటందుకు కొద్ది వసతులతో వేరే ఒక బిల్డింగ్ సుమారు ఒక లక్ష 80 వేల రూపాయలకు ఒక సినిమా హాలు మాదిరిగా ప్రభుత్వము కట్ట దలచింది. అంటే శాసనసభ సినిమాహాలు కాదు. శాసనసభకు కావలసిన ఏర్పాటులే ఆ హాలులో ఏర్పాటు చేసుకుంటాము. ఇప్పుడు వున్నటువంటి బిల్డింగ్ ఆఫీసర్సుకు వుండటానికి వీలు అవుతుంది. నేను నా ఉద్దేశ్యములు వివరించేటప్పుడు దానికి ఒక Opposition కలిగించవచ్చుగాని నేను చెప్పే దానిని సాకల్యంగా ప్రభుత్వ ఆఫీసుల అవసరాలనుబట్టి చెప్పుతున్నప్పుడు మీ రందరు అంగీకరించాలని కోరుచున్నాను. తక్కువ ఖర్చుతో ఎక్కువ సౌకర్యాలతో బిల్డింగ్సు నిర్మిద్దామని నా వుద్దేశ్యము. ఇవన్ని కూడ తాత్కాలికంగా చేసుకొనే ఏర్పాట్లేనని చెప్తున్నాను. Demand మీద చర్చలు వాదోపవాదాలు మీరంతా చేస్తుంటే ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డమువస్తుంటే ప్రయోజన మేమిటి ? ఇటువంటి ఒక చిన్న విషయంలో మీరంతా ఇక్కడ ప్రభుత్వము కోట్లకొలది దుబారా చేసేటట్లుగా, బ్రహ్మాండముగా ఆటంకాలు తేవద్దని మిమ్ముల నందరిని కోరుతున్నాను. మనము మరల శాశ్వత రాజధానిని నిర్మించుకోవడానికి ఏ పదిపన్నెండుకోట్లో ఖర్చు పెట్టవలసి వున్నది. అట్లాంటిది పెద్ద మొత్తము ఒక కోటికూడ యిప్పుడు ఖర్చు పెట్టడములేదు. ప్రభుత్వ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని యీ Demand ను ఆమోదించ కోరుచున్నాను. కాపిటలు అంటే కోట్లు ఖర్చుపెట్టాలి. ప్రశాంతంగా ఆలోచించి ప్లాన్లు వేసి చేయించాలి. మేము యిప్పుడు చేయబోతున్న పనులు తప్పనిసరి అయినవి మాత్రమే. అవి ఆలస్యం చెయ్యడానికి వీలులేదు. ఎలాంటి అభిప్రాయ భేదము లేక ఈచిన్న మొత్తములను మీరు అంగీకరించాలి. తక్కిన మొత్తాలు అన్నీ మనము మద్రాసులో వుండగా ఖర్చుపెట్టినవే. గవర్నరు ఇంటికి ఎంత ఖర్చుచేసినా చాలడంలేదు. మొన్న జవహర్లాలుగారు వచ్చినప్పుడు ఒక గది ఖాళీచేసి ఇవ్వవలసి వచ్చింది. కన్సాలిడేటెడు ఫండులోనుంచి తీసుకుంటారు డవలపు మెంటు స్కీములకు మద్రాసు ప్రభుత్వం ఖర్చుపెట్టినది. ఆ మొత్తాలు పెద్దవి కావు, కాబట్టి మీరందరు ఏకగ్రీవముగా అంగీకరించాలని నేను అధ్యక్షులవారి ద్వారా విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

The Hon. Sri T PRAKASAM:— నేను కొంచెం మాట్లాడవలసి వుంది. నేను ఇదివరకు చెప్పేవున్నాను. ఈ కట్ మోషనలు Capital Issue కు సంబంధించినవిగా భావించితే నేనుచెప్పిన ఆక్షేపణ రావచ్చును. అందుచేత ముందుగానే చెప్పడం మంచిదని మనవిచేస్తున్నాను.

Sri C. V. K. RAO :— సంజీవరెడ్డిగారు ఇంతవరకు డిమాండులోని విషయాలను చెబుతూ వచ్చేరు. అసలు వారి వుద్దేశము స్పష్టముగా లేదు. 130 రూలు ప్రకారం ఇప్పుడు వున్న డిమాండు increase చెయ్యడానికి వీలులేదు.

The Hon. Sri N. SANJEEVA REDDI :— We are not asking for an increase. తరువాత చెపుతాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— కన్సాలిడేటెడు ఫండులో నుంచి తీసుకోవచ్చునన్నారు. ఈ మొత్తాలన్నీ ఆ ఫండులోనుంచే తీసుకొన్నారా అని అడుగుచున్నాను.

Mr. SPEAKER:—That question does not arise now. We are now governed by the amount of the Demand. When that question crops up, we will decide.

The motion before the House is :

> "That the Government be granted a sum not exceeding Rs. 55,09,700 under Demand XXXVII—Capital Outlay on Civil Works.

Under this Demand notice of several cut motions have been received. I am told that Sri M. Rajeswara Rao has withdrawn his cut motions Nos. 576 to 581. Out of the other cut motions, I find that the cut motion No. 560 on the first page and cut motions Nos. 557, 558 and 559 are included in the cut motions numbered as 565 to 568.

Sri Pundarikakshacharyulu will now move his cut motion.

Sri P. PUNDARIKAKSHACHARYULU :— I move my cut motion Sir.

> "to reduce the allotment of Rs. 55,09,700 for Capital Outlay on Civil Works by Rs. 100/-."

అధ్యక్షా:-పబ్లికువర్క్సుశాఖామంత్రిగారు 371 నెంబరు డిమాండు Capital Outlay on Civil Works. పద్దుకు నేను కటుమోషను ప్రతిపాదిస్తున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU :—మిగిలిన కటుమోషనులతో మువుచేసినట్లు మీరుచెపితే Point of order నేను చెపుతాను.

Mr. SPEAKER :—You may take it that the other cut motions also are moved.

8th January 1954]

The Hon. Sri T. PRAKASAM :— ఇప్పుడు పుండరీకాక్షాచారిగారు ముందు చేసిన కట్ మోషన్‌లో పెర్మనెంటు కాపిటలు గురించి చెప్పిఉన్నారు. నిన్న నేను నా డిమాండు ముందు చేస్తూ కాపిటలుసంగతి మళ్ళీవిచారణలోకి ఈసెషన్‌నులో రాకూడదని చెప్పి తమరితో మనవిచేసుకున్నాను. మళ్ళీ ఆ question తీసుకొ రావడం న్యాయంకాదు ఉచితంకాదు. న్యాయానికి విరుద్ధమైనపని. మీరందరు కూడా ఇక్కడకూర్చొని, బ్రహ్మాండమైన చర్చచేసి, విచారణ చేసికొన్నతరువాత ఈవేళ మళ్ళీ ఇంకొకరూపకముగా ఈ ప్రకారముగాతేవడం న్యాయ సిద్ధాంత ప్రకారముగాకూడా తేకూడదు. వచ్చే సెషన్‌కు తెచ్చుకోనీయండి. అప్పుడు మళ్ళీ ఈ సమస్యవస్తే ప్రత్యేకముగా ఒక Non-official Day పెట్టుకొని విచారించవచ్చును అని మనవి చేస్తున్నాను. ఈ Cut motion ఈ రకముగా వచ్చింది కాబట్టి, దానితోకూడా Permanent Capital సంగతి వచ్చింది కనుక ఈ విషయమై ఎంతమాత్రం అవకాశం ఇవ్వకుండా అసలు జనరలుగా వచ్చే డిబేటులో మాట్లాడుకుందాము. ఇది అంతా కార్యక్రమం ముగించుకోడానికి తోడ్పడుతుంది. మాకు ఏవీ ఉద్దేశాలు లేవు. ఏ విధముగా అయినా ఈ గవర్నమెంటు లొంగిపోయింది అనే ఉద్దేశం వుంచుకొనకూడదు. మీకు నచ్చ చెబుతాను పెర్మినెంటు కాపిటలు విషయం చెప్పడానికి అవకాశం లేకపోయినా నేను చెప్పేను. మనలో మనకు ద్వేషాలు బయలుదేరకుండా వుండడానికి గాను పెర్మనెంటు కాపిటలు రెండుమూడు సంవత్సరాలకు ఘలానాచోటుకు మారుస్తామని నేను చెప్పేను. తరువాత నే డిస్కషను జరిగింది. మీ రూములో కూర్చొని ఈ మోషనుమీద బాలటు తీసేరు. లక్ష్మణదాసు పేరను వున్న తీర్మానం వచ్చింది. ఆ ప్రకారం జరిగిపోయింది కనుక దీనిని తిరగతోడడం ఏమీ లాభము లేదని చెబుతున్నాను. ఇవి అన్నీకూడా కాపిటలు క్రిందకు వస్తవి కనుక ప్రస్తుతం చర్చలేకుండా బడ్జటు ప్యాసు చేయించండి. గవర్నమెంటు సైడున చెప్పవలసినదంతా మళ్ళీ బడ్జటు చర్చ వచ్చినప్పుడు Non-official day పెట్టుకుందాము. మళ్ళీ విచారణ చేసుకోవచ్చును. తమరు ఈడిస్కషను క్యాపిటలు విషయమై allow చెయ్యకుండా వుండగలందులకు కోరుచున్నాను.

Amendments Resolutions వచ్చినవి. వాటిలో ఏది ముందుకు రావాలి అని చెప్పి మీరు మీ రూములో కూర్చొని బాలట్ వేశారు. ఆ బాలట్‌లో 25 వ నంబరు గల తీర్మానం Lakshmanadas గారిది వచ్చింది. దానిమీద Discussion అయిపోయింది. చివరకు ఆ తీర్మానం నెగ్గింది. ఆ ప్రకారంగా విషయం జరిగిపోయింది. ఇది అంతా పరిష్కారము అయిపోయింది. అన్నివిధాలా అందరికీ చెప్పవలసిన సంగతులు అన్నిచెప్పాను. కనుక ఇపుడు దీనిపై చర్చ లేకుండా ఈ బడ్జెట్‌ను Pass చేయమని నేను కోరుతున్నాను. దీని విషయమై చర్చకు వచ్చేబడ్జెట్ సమావేశంలో ఒక non-official day యిస్తాము. అపుడు మీరు వేరు తీర్మానములను ప్రవేశపెట్టి చర్చ చేసుకొనవచ్చు. Lakshmanadas తీర్మానంపై, అసలు చర్చజరిగి అదినెగ్గిన తరువాత, అదిపూర్తిగా పరిష్కారం అయిపోయింది. అనగా Capital విషయం పరిష్కారము అయిపోయింది. అప్పుడు ఇది పరిష్కారము అయిపోతే ఇది మరల చర్చకు రానే రాకూడదని చెప్తున్నాను.

Sri T. NAGI REDDI:- అధ్యక్షా ! Permanent capital విషయమై క్రిందటి సమావేశంలో ఏ విధంగా చర్చించామని చెప్పి ముఖ్యమంత్రిగారు చెప్తున్నారు? Permanent capital సంగతి చర్చించి ఒక అభిప్రాయానికి రాలేదు. అందుచేత దానిపై మరల చర్చించడానికి అవసరం ఉందని నేను ముఖ్య మంత్రిగారికి చెప్తున్నాను. అసలు Permanent capital, High court కు సంబంధించిన విషయాలు ఒకదాని ప్రక్క ఒకటి ఉంటున్నాయి......

The Hon. Sri T. PRAKASAM.—నాగిరెడ్డిగారు ఈ విషయమైపరిష్కారమే కాకుండానే పోయింది అని చెప్తున్నారు. అది పరిష్కారమై పోయింది. ఆ Resolution ఎట్లావచ్చి నెగ్గిందో చెప్పాను. ఆ Resolution కోసమని ఏ విధంగా స్పీకర్ గారు తీర్మానం చేయవలసి వచ్చిందో అది అంతా కూడా తేలిపోయింది. ఆ సమస్యే అప్పుడు పరిష్కారమై పోయింది. అసలు తీర్మానంమీద అందరు అభిప్రాయాలు యిచ్చారు. ఆ తీర్మానానికి సవరణ వచ్చింది. అది Lakshminarasimham దొర గారిది. ఆ సవరణ ప్రకారం పరిష్కారం అయిపోయింది.

Sri K. RAJAGOPALA RAO:—Sri PothaRaju గారి తీర్మానం నెగ్గలేదా ? అందువల్ల అసలు తీర్మానం నెగ్గలేదు, ఆ సమస్య పరిష్కారం కాలేదు.

The Hon. Sri T PRAKASAM :— పరిష్కారం అయింది. ఆ తీర్మానం అయినతరువాత, దానికి సంబంధించినటువంటి సవరణ మెజారిటీతో నెగ్గినది. దానితో అసలు తీర్మానం నెగ్గి సమస్యా పరిష్కారం అయిపోయింది. తరువాత దానికి సంబంధించనటువంటి వేరే సవరణను, ఆదేమిటంటే మద్రాస్ లో వుండే టటువంటి ఆఫీసులు గుంటూరు - విజయవాడకు మార్చాలని - పెట్టి, దానికి అసలు తీర్మానానికి అతకకపోతే, దానికి వేరే ఓటింగ్ పెట్టారు. అందులో ప్రభుత్వపక్షం పాల్గొనలేదు. అది ఓడిపోయిందన్నారు. అప్పుడు అసలు తీర్మానానికి దీనికి అతక్కపోతే, ఆ రెండింటిలో ఏదీ రాకుండా పోయిందని, ఆ అసలు తీర్మానంకూడా పోయిందని అన్నారు.

[Some members rose up to speak on a point of order.]

Mr. SPEAKER :- Let there be no interuptions please.

The Hon Sri T. PRAKASAM :— ఆ తీర్మానం ఏమీ నెగ్గలేదు, మనం ఈ విషయమై ఏమీ పరిష్కారం కాకుండానేఉన్నామని నాగిరెడ్డిగారు చెప్తున్నారు.

Sri T. NAGI REDDI:— అధ్యక్షా ! నేను ముఖ్యమంత్రిగారితో అంగీకరించలేను. ఈ Permanent capital సమస్య అసలు పరిష్కారం కాలేదు అని నా అభిప్రాయము. ఆ తీర్మానం నెగ్గిందా లేదా అనేది నా అభిప్రాయమే కాదు. ఈ శాశ్వత రాజధానిసమస్య మాత్రం పరిష్కారం కాలేదు. పరిష్కారం అయుందని మాత్రం యిపుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది పరిష్కారం అయినదో లేదో, ప్రపంచానికి తెలుసు. ఇందాకా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, "ఈ రాజధాని సమస్యకైనా వినుగుండాలి, మనకైనా వినుగుండాలి అని అన్నారు. అలాంటప్పుడు ఈ సమస్య పరిష్కారమైపోయిందని ఎలా చెప్పారు ? అందుచేత శాశ్వత

రాజధాని సమస్యను ఈ నాడే పునర్విచారణచేసి పరిష్కారం చేసెయ్యాలి. క్రిందటి సమావేశంలో ఈ సమస్యపై వారు మూడు statements ఇచ్చారు. తరువాత ఈ సమస్య గురించి ఇంక చర్చించవలసిందేమీ లేదని, అంతేకాకుండా ఆ సమస్య తేలిపోయిందని చెప్తున్నారు. ఈవిషయం గురించి ఇలా చెపితే మరొకవిషయం ముందుకు వస్తున్నది. వారు నిన్న చెప్పిన statement లో ఈవేళ కొన్ని మార్పులు వస్తాయి. వారుచెప్పిన statements లో ఏ ఒక్కటైనా మార్పులులేకుండా ఉన్నదా ? అని ఒక సూటి ప్రశ్న వేస్తున్నాను. ఇక చెప్పబోయేదిమాత్రం మార్పులు లేకుండా ఉండగలవా అని సూటిగా అడుగుతున్నాను. అలాఅడిగితే వారన్నారు ! "మనుష్యులే మారిపోతూంటే, ఈ statements మారడంలో ఆశ్చర్యం ఏమీలేదు. Statements లో మార్పులు ఉంటూనే ఉంటాయని చెప్పారు. కాబట్టి వారు ఇపుడు చెప్పినదానిలోకూడా మార్పులు తప్పకుండా ఉంటాయని నేను అనుకుంటున్నాను. వచ్చే బడ్జెట్ సమావేశంలో ఈ సమస్యను పూర్తిగా చర్చించడానికి అవకాశం ఉంటుంది, అప్పుడే దీనిని పరిష్కరించవచ్చునని యిప్పటికిమాత్రం ఈ బడ్జెట్ డిమాండ్‌ను పాస్ చేయవలసిందని చెప్పారు. ఈనాడే అవకాశం వచ్చింది కనుక దీనిని పూర్తిగా చర్చించి పరిష్కారంచేసి ఈ సమస్య మరల తల ఎత్తకుండా, ఇపుడే త్రుంచివేయడానికి పూనుకుంటే, ముఖ్యమంత్రిగారన్నట్లు ఇంక దానికీ విసుగుండదు, మనకీ విసుగుండదు. అందుచేత మనం ప్రధానంగా ఈ రాజధాని సమస్యను చర్చించి పరిష్కరించవలసిన అవసరం ఉంది. తప్పకుండా పరిష్కరించాలి. ఈ బడ్జెట్ డిమాండ్ లో దీన్నిగురించి ఎన్నిరూపాయలు ఖర్చుపెట్టబోతున్నారు ? సెక్రటేరియట్ కు Buildings కట్టబోతున్నారు, ఇక్కడ మరొక Assembly Hall ఒకటి కట్టబోతున్నారు. ఇంకా కొన్ని buildings కట్టబోతున్నారు. వీటికి ఎంతడబ్బు ఖర్చు పెట్టబోతున్నారు ? తాత్కాలిక రాజధాని అని అంటూ ఇక్కడ buildings కట్టడానికి ఈ డిమాండ్ లో చాలా పెద్దమొత్తం కేటాయించారు. ఇంతడబ్బు ఇక్కడ ఖర్చు పెట్టడం అనవసరం. ఈడబ్బును ఇక్కడ ఖర్చుపెట్టేకంటె శాశ్వత రాజధాని నిర్ణయం చేసుకొని అక్కడకనుక ఈడబ్బు ఖర్చుపెడితే బాగా ఉంటుంది. ఇప్పుడు తాత్కాలికంగా ఈ buildings ను కడుతున్నామన్నారు. ఆ buildings లో 3 సంవత్సరముల తరువాత High Court పెడతారట. ఇంతవరకు కట్టబడి ఉన్నటువంటి buildings ఇక్కడ హైకోర్టు పెడితే సరిపోతాయి. ఇక్కడ ఈ buildings ఇంత డబ్బు ఖర్చుపెట్టి కట్టడం అనవసరమని చెప్తున్నాను. ప్రజాస్వామికసూత్రముల ప్రకారం ప్రజాభిప్రాయమునకు అనుగుణ్యంగా ఇలాంటి విషయములపై చర్చించడానికి Assemblyకి హక్కు ఉన్నది. ఆ హక్కును ప్రభుత్వమే ఇచ్చింది. అందుచేత ఈవిషయంపై చర్చ జరపడానికి అవకాశం యివ్వాలని నేను స్పీకర్ గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇపుడు కట్టబోయే బిల్డింగ్ లు 3 సంవత్సరములే ఉంటాయో, 10 సంవత్సరములే ఉంటాయో అన్న విషయం ఇపుడు చర్చనీయాంశముకాదు. ఇపుడు permanent capital ఎక్కడపెట్టాలి? అన్న విషయమై చర్చించాలి. మనం ఇప్పుడు ఈ Assembly లో చర్చించి, ఈసమస్యను పరిష్కరించాలి. ఆ సమస్య పరిష్కారం అయి, శాశ్వతరాజధాని స్థలనిర్ణయం జరిగితే అక్కడే ఈ కట్టబోయే buildings కట్టడం మంచిది. ఈ శాశ్వత రాజధాని సమస్య పరిష్కారమవ్వలేదు, అందుచేత దీనిని మరల చర్చించవలసిన అవసరం ఉన్నది. యీ సమస్య త్వరలో పరిష్కారం కాకపోతే రాజకీయప్రతిష్టంభనకు దారితీయగలదని, అందువల్ల దీనిని ఎంత త్వరలో పరిష్కరిస్తే అంత మంచిదని నేను సూటిగా చెప్పదలచాను,

ఈ సమస్య ఎంతకాలమైన పరిష్కారము చేయకుండా ప్రజలలో చీలికలు కలుగ జేయడం మంచిదిగాదని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని పరిష్కారం చేయదలచుకొంటే, నేరుగా, సూటిగా వెంటనే పరిష్కారం చేయడంమంచిది. చేయదలచుకోలేదంటే ఆవిధంగా స్పష్టంగా సూటిగా చెప్పడంమంచిది. ఏదిచేయకుండా, అప్పుడు పరిష్కారం చేస్తాము, ఇప్పుడు పరిష్కారం చేస్తాము, అంటూ అప్పుడప్పుడు ప్రకటనలుచేస్తే, దాని వల్ల ప్రజలలోను, రాష్ట్రములోను గందరగోళము బయలుదేరుతున్నది. ఈ పద్ధతి అసలు ప్రభుత్వముయొక్క dignity కే చాలా లోపమని నేను భావిస్తున్నాను. ఇప్పుడు ప్రభుత్వము ఒక సూచన చేయడము, ఆ సూచనను ఇక్కడ ఉన్నటువంటి ప్రతినిధులు ఒప్పుకొంటారోలేదో అని Constitution ప్రకారం కొన్ని objections ను ముందుగానే తెలియజేయడం, ఈ objections నిలుస్తాయోలేదో అని, తిరిగి మరొకవిధానాన్ని అవలంబించడం, ఇటువంటివిధానం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఉండవలసినదికాదు. ఇది అంగీకృతముకాదు. కాబట్టి ప్రభుత్వానికి నేనుమనవిచేసేది, ఇది మన ఆంధ్రజాతి యొక్క భవిష్యత్తుకే చాలా ముఖ్యమైనటువంటి విషయము. కాబట్టి, ఈ బడ్జెటు డిస్కషన్‌లో ఆక్కడ ఉన్నటువంటి పద్దులలో, ఈ Capital Outlay-Civil works అనేదాన్ని చర్చించడానికి సభ్యులందరికి ఆహక్కు ఉంది. దానిని త్రోసివేయ డానికి వీలులేదు. కాబట్టి అధ్యక్షులవారు మా హక్కులను రక్షించి, ప్రజాభిప్రాయాన్ని తెలియజేసే అవకాశము మాకు ఇస్తారని ఆశిస్తున్నాను.

Sri P.V.R. GAJAPATHI RAJU :—In speaking on this point of order I want to remind the Chair of the ruling given last time. If I remember right, last time when I raised a point of order about a motion being identical with the debate on the Governor's Address when the question came up on the non-official dav - I think 'substantially identical' is the expression used in rule 60 - I suppose the same rule is being referred to now - you ruled that there was no substantially identical point in the vote taken on the Governor's Address and the subject for debate on the non-official day. I submit that the same position would apply now. Here I would like to remind the House also, of the Finance Minister, Mr. Viswanatham saying that the point of order I was raising was wrong, that the expression 'substantially identical' did not cover such cases as were raised by me on that occasion. I submit the same would hold good now. There is nothing substantially identical between the resolution moved on the non-official day when the debate ended inconclusively and the expression of an opinion on budgetary cut motion which is sought to be moved now.

Sri G. LATCHANNA:—అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు 60వ రూలులో "A motion must not raise a question substantially identical with a question on which the Assembly has given a decision" అని ఉన్నదని Point of order raise చేశారు. దాంట్లో "on the same decision" అనేది ప్రధానంగా ఆలోచించ వలసియున్నది. దీన్ని గురించి ఇదివరకు నాగిరెడ్డిగారు చెప్పినట్లు, ఏమి decision జరిగిందని అంటున్నాను. ఇదివరలో ఈ విధమైన Point of order నేను raise చేస్తే, నాకు ఇచ్చినటువంటి ruling ను

అధ్యక్షులవారు ఒకసారి జ్ఞాపకం చేసుకోవలసిందని కోరుతున్నాను. అది చెల్లదని చెప్పారు. ఆ రోజు జరిగినటువంటి debate యొక్క పర్యవసానము అధ్యక్షులవారు తీర్మానము ఏదిలేదని చెప్పి సమావేశము ముగింపు చేశారు. అందువల్ల decision అనేది ఉన్నదని అనుకో డానికి ఆస్కారంలేదు. రెండవది దీనికి మరొక వ్యాఖ్యానముకూడ రావచ్చు. decision ఏదీ చేయకపోవడ మనేదే decision అని చెప్పవచ్చును. అది ఒక decision అన్నట్లైతే, అది యుక్తివాదనే గాని, Constitution ప్రకారంకాదు. తీర్మానముయొక్క spirit గాని, ఏ రూలుయొక్క spirit గాని అందులో లేదు. ఆ యుక్తిద్వారా వ్యవహారాలు చేసుకోవాలని చూస్తున్నారు. ఇప్పుడు బడ్జెటులో ఒక డిమాండులో ఒక సమస్య గురించి డబ్బుఖర్చు పెడుతున్నప్పుడు, ఆ విషయంలో ఏ సభ్యునికైనా ఏవిధమైన అసమ్మతి ఉన్నా, దానిని చర్చింప చేసుకొనడానికి గల privilege కు సంబంధించిన cut motion తీసుకొని రావచ్చును. అటువంటప్పుడు ఈ విషయములో ఒక decision అయిపోయింది. దీనికి 60 వ రూలు వర్తిస్తుందని చెప్పడం సబబుకాదు అని మనవి చేస్తున్నాను. ఒక వేళ అది decision అని చెప్పి నప్పటికిని ఆ సందర్భంలో చర్చకి వచ్చినటువంటి తీర్మానం వేరని చెప్పచున్నాను. అప్పుడు 3 ఏళ్ళతరువాత, విశాఖపట్టణాన్ని ముఖ్యపట్టణంగా చేయాలనేది చర్చకు వచ్చింది. 1956 అక్టోబరు తరువాత అని అసలు తీర్మానంలో ఉండినది. దానికి మరొక అధికార సవరణ, 1956 ఏప్రెల్ కు అనే సవరణ పెట్టబడింది. అది నెగ్గింది. ఆ తరువాత 1955 అక్టోబరుకైన మా కభ్యంతరం లేదనే ఒక ప్రకటన చేయడం జరిగింది. ఆ విధంగా విశాఖపట్టణానికి capital మార్చాలనేదే ఆ తీర్మానంగాని, గుంటూరు విజయవాడకని కాదు. కనుక ఈ సమస్యను ఆ విధంగా వ్యవహరించి పెద్దత్రోవను పెట్టించడం అంత భావ్యంకాదని కనుక ప్రభుత్వమువారు తెచ్చినటువంటి Point of order లో ఏ Point లేదని మనవిచేస్తున్నాను.

The Hon. Sri T. VISWANATHAM.— అధ్యక్షా, ఇప్పు డున్నటువంటి Demand, 37 వ Demand. ఇది Civil Works, Constructions కోసమై యున్నది. ఈ Civil Works Constructions గురించి Cut motion ఉన్నట్లైతే అది వేరేమాట. అయితే ఇందులో రెండు ఉద్దేశ్యాలు ఒకే దాంట్లో mix అయిపోయాయి. ఇందులో మొదటిది, "To stop the construction of buildings" అనేది ఉండవచ్చును. That is perfectly in order. తరువాత in Guntur, Vijayavada అనేది రెండవది. ఈ రెండు ఈ Cut motion లో కలిపారు. ఈ రెండవ point ప్రత్యేకంగా వుండవలసినది. ప్రత్యేకముగా ఉన్నట్లయితే డిస్కషనుకు వీలుండేది. అసలు ఈ Permanent Capital విషయం ఇదివరలో చర్చకు వచ్చినప్పుడు, "ఇప్పుడు" Permanent Capital గురించి మేము ఏమీ ఆలోచించము అనే నిర్ధారణ అసెంబ్లీ చేసింది. అప్పుడు గుంటూరా, విజయవాడా లేక విశాఖపట్టణమా ఎక్కడ వుండవలెనని చర్చించుకొని తిరిగి కర్నూలుకే వచ్చాము. మరీ కావలసివస్తే ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించుకోవచ్చు. పంతులుగారు వచ్చే బడ్జెటు సమావేశంలో ఆలోచన చేసుకోవచ్చునని చెప్పారు. ఇప్పుడు వున్నటువంటి Point ఈ Permanent Capital అనేది ఇంతవరకు నిర్ధారణకు రాలేదని, అటువంటి నిర్ధారణకు రాని విషయమై మీరు ఖర్చుపెడుతున్నారు అనే దానిపైన

(The Hon, Sri T. Viswanatham) [8th January 1954

Cut motion తీసుకువచ్చారు. అయితే, ఏ ఉద్దేశ్యముతో అయితే, ఈ డిమాండు పెట్టబడిందో, దాని destination ను alter చేయడానికి వీలులేదు. ఇప్పుడు కర్నూలు Temporary Capital గనుక, Temporary Buildings కట్టడానికని destination ను alter చేయడానికి వీలులేదు. అందుకు Constitution ఒప్పుకోదు. అంతేకాకుండా, ఆ మొత్తాన్ని increase చేయడానికి కూడ వీలులేదు. ఇంకా కావలసివస్తే నూరు రూపాయలు తగ్గించవచ్చు, గాని, destination ను మార్చడానికి వీలులేదు. కనుక దీనిలోని రెండవ point, అనగా పర్మినెంటు Capital ఇంకా నిర్ణయం చేయలేదనే సమస్యపై cut motion ను తీసుకురావడం అనేది out of order అని మనవి చేస్తున్నాను.

ఈ రెండున్నూ ఒకటే cut motion లో ఉండి ఉండేటటువంటి మిశ్రమ దోషంకూడా పట్టుకొన్నది (నవ్వు). అందుచేత నేను మనవి చేసుకునేది To stop construction of buildings అన్నది order లో వుంటుందిగాని, మిగిలినవి order లో ఉండవు. నాగిరెడ్డిగారు merits మీద చెప్పారు. Merits మీద ఆలోచించవలసిన Point రానేలేదు. దాన్నిగురించి మిగిలినవారు ఆలోచించుకోవచ్చును. To stop constructions of buildings అంటే, అది order లో వుంటుంది గాని లేకపోతే order లో వుండదు. ఇదంతా వుండాలని వాదించినట్లయితే, నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను, అది ఏవిధంగానూ order లో లేదు. మరొక Point ఇంక వేరే point అక్కర్లేదు. చాలా ముఖ్యమైనది substantial decision ఏమనగా మార్చుకుందామని అనుకున్నాం ప్రొద్దున. మార్చుకుందాం అనుకునే సాయంత్రం అయ్యేసరికి ఇప్పుడైనా మార్చుకుందామనే decision కు వచ్చినారు. గనుక ఈ same session లో out of order అవుతుంది. ప్రత్యేకమైన motion వచ్చినప్పటికీ cut-motion లో grant of demand చేసేటప్పుడు సభ్యులుగారు చెప్పిన point ను బలపరుస్తున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU:— మీరు ruling ఇచ్చే ముందు రెండు Point లు చెప్పాలి.

Mr. SPEAKER:— ఎంతసేపు చెబుతారు?

Sri PILLALAMARRI VENKATESWARLU :— విశ్వనాథంగారు చెబుతూ cut motion యొక్క ఉద్దేశ్యం మార్చడానికి వీలులేదన్నారు.

Mr. SPEAKER:— మీరు ఏదైనా authority ఉండి చెబుతూంటే ఆ portion చదవండి. Don't make a speech. Please quote the authority.

Sri PILLALAMARRI VENKATESWARLU:— ఇది చాలా తీవ్రమైన విషయం. సభ్యులంతా ఏసమస్యమీద పట్టుదలపట్టి కూర్చున్నారో, దాన్ని point of order మీద త్రోసివేయుటకు చూస్తున్నారు నాకు కొంత time ఇవ్వాలి. సమాధానం చెప్పకపోతే ruling ఇచ్చేదానిలో ఏమిజరుగుతుందో అనే భయం నాకున్నది. కొన్ని విషయాలు నేను చెప్పదలచుకున్నాను. Destination grant అని చెప్పినప్పుడు capital

నిర్మించి, ఎసెంబ్లీహాలు వగైరా ఎక్కడ నిర్మించాలన్న విషయంలో ఇక్కడున్న demand తీసుకుని దానికి అనుకూలంగా, Constitution కు అనుకూలంగా Kurnool లో కాదు - గుంటూరు, విజయవాడలోనే capital వుండాలనేదానికి నిర్ణయం జరుగుతోందా అని అడుగుతున్నాను. జరగలేదు కనుక నిర్ణయం చేయవలసిన అవసరం వుంది. ఇప్పుడు మా cut motion పాసయితే capital ఎక్కడ కట్టుకోవాలనే నిర్ణయం జరుగుతుంది. అందువల్ల ఈ డబ్బు దానికి వుపయోగపడుతుంది. Cut motion ఉద్దేశ్యమేమిటి ? ప్రభుత్వం తప్పుడు విధానంలో పోతూంటే, అది నివారించుటకు బడ్జెటు సెషన్‌లో cut motion వుపయోగించుకుంటున్నారు. ఇరిగేషన్ demand తీసుకున్నప్పుడు Project ల విషయం వచ్చినప్పుడు, కొన్ని improve చేయుటకు మరుగు పరుస్తూ యున్నప్పుడు cut motion ఎట్లా వుపయోగపడుతుందంటే, cut motion ఆమోదింపబడినట్లయితే, ఎసెంబ్లీ ఎట్లా direct చేస్తే అట్లా వుపయోగపడుతుంది. విశ్వనాథంగారు ఇదే సెషన్‌లో తీసుకురాకూడదన్నారు. పంతులుగారుకూడా చెప్పింది అదే. May's Parlimentary Practice. Fifteenth Edition, Page 381 లో

> "A question may be raised again if it has not been definitely decided. Thus a motion which had been withdrawn or not been seconded, or the decision on which has been intercepted by an adjournment as the result of a count of the House or for some other reason may be repeated."

Again on page 383 it is stated:.

> "The ingenuity with which motions have been framed has sometimes succeeded in withdrawing them from the operation of the rule, as for example in the case of General Conway's motions on the American War, 22 and 27 February 1782."

If you are convinced on this point, then I can go to other points.

Mr. SPEAKER :— I have sufficiently heard the Hon. Member. Whether I am convinced or not, will be known.

Sri PILLALAMARRI VENKATESWARLU :— Destination అనే విషయంలో ముందు తీసుకుచెప్పాను కర్నూలులో ఎసెంబ్లీహాలు కడుతూవున్నా, సెక్రటేరియట్ బిల్డింగు కడుతూయున్నా capital purpose కోసం కడుతున్నాం. అందువల్ల Capital purpose decide చేయాలని కోరుతున్నాం. Destination Guntur, Vijayawada, అందువల్ల విశ్వనాథంగారిచ్చిన interpretation సరిగాలేదు. Capital లోనే ఎసెంబ్లీహాలు కట్టాలని, ఆ capital గుంటూరు, విజయవాడలోనే వుండాలని మేము అభిప్రాయపడుతున్నాం. Cut motion మీద అన్నిపార్టీలవారు తమ అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తే అప్పుడు decision ఇవ్వవచ్చు. ఇది ఒక మార్గంగా వుపయోగించుకుంటున్నారు. ఇది పార్లమెంటరీ ప్రాక్టీసు. ఎలాంటి authority చూపించగలరంటే మన ఎసెంబ్లీకి పట్టిన యోగం ఎక్కడా పట్టి యుండకపోవచ్చును. దీని వుద్దేశ్యం ఏమిటి? Capital లో బిల్డింగులు కట్టాలి, Capital ఎక్కడ వుండాలనే

విషయంలో చర్చిస్తున్నాం. Capital ఎక్కడుండాలో నిర్ణయం కాలేదని అంగీకరిస్తున్నాం. Destination విషయం చర్చకు వచ్చినప్పుడు Capital ఎక్కడుంటే అక్కడే destination.

Mr. SPEAKER :— ఈ cut motions కు రెండు విధాలైన ఆక్షేపణలు వచ్చాయి. ఇదివరకు చర్చ జరిగి తీర్మానం అయిపోయిందని అందుచేత యీ విషయాన్ని తిరిగి చర్చించడానికి వీలులేదు అనేది మొదటి ఆక్షేపణ. Rule 60 of the Assembly Rules యిప్పుడు quote చేయబడ్డది. అందులో ఇలావుంది: "A motion must not raise a question subtsantially identical with one on which the Assembly has given a decision in the same session". ఒక session లోనే ఇదివరకు ఒక విధంగా తీర్పు ఇవ్వబడినపుడు ఆ విషయాన్ని తిరిగి అదే session లో చర్చించడానికి వీలులేదంటోంది యీ రూలు. వెనుక జరిగినది ఇది ఒకటే session అని, sittings మాత్రము వేరు వేరు— గవర్నరుగారిచేత prorogue అయితే తప్ప ఎన్ని sittings అయినా ఒకే session అన్నదానిలో తగవులేదు. వెనుక sitting లో యీ విషయం తీర్మానం కాబడ్డదా అన్నదే విషయం దానికి ఆక్షేపణ వచ్చినవెంటనే నేను ఉదయం లక్ష్మణదాసుగారి Resolution తెప్పించి చూశాను. దానినిబట్టి 1956 అక్టోబరు 1 వరకు కర్నూలులో రాజధాని వుండాలని, తరువాత విశాఖపట్నమునకు మార్చాలని ఆ తీర్మానం, రెండు భాగాలుగా వుంది—కర్నూల్లో రాజధాని వుండాలి, 1956 తరువాత విశాఖపట్నమునకు మార్చాలి. దానికి 2 సవరణలు వచ్చాయి. నెల్లూరు మార్చాలి అని ఒకరన్నారు. గుంటూరు-విజయవాడ మార్చాలి అని మరొకరు అన్నారు. సవరణలు అన్ని ప్రతిపాదించారు. విశాఖపట్నానికి మొదట సభ pass చేసినది. అందువల్ల గుంటూరు-విజయవాడ ఓటుకు పెట్టడానికి వీలులేకపోయింది. టెక్నికలుగా విజయవాడ-గుంటూరు వోటుకు పెట్టకుండానే తీర్మానం pass చేసారు. అయితే ఆ తీర్మానానికి మరొక సవరణకూడా pass అయినది. సవరణతో కలిపి అసలు తీర్మానాన్ని ఓటుకు పెట్టేసరికి తోసివేశారు. అందుచేత కర్నూల్లో రాజధాని వుండాలా లేదా అనేదాన్ని గురించి decision లేదు. ఎక్కడ వుండాలా అనేదానిమీద సభవారి తీర్మానం లేదు. విశాఖపట్నం మార్చడమా లేదా అనేదానిమీద తీర్పులేదు. ఆ resolution infructuous అయిపోయింది కాని ఇదమిద్ధమని ఒక తీర్మానం చేసి వుండలేదు. అందుచేత ఆ పాయింటులో substance లేదని disallow చేస్తున్నాను. రెండవ ఆక్షేపణ grant destination గురించి, destination అంటే grant పని అని ఉద్దేశ్యం. డబ్బు తీసుకోడం అనేది దేనికి? Places destination కావు. The object of the grant is the destination of the grant; అంటే grant ఉద్దేశం కొన్ని buildings capital లో కట్టాలి అని ఉద్దేశం. దానికి కొన్ని లక్షలు డబ్బు కావాలి అని అడుగుతున్నారు. బడ్జెటు సమావేశంలో ప్రభుత్వంవారు శాసనసభవారిని కొంత డబ్బు కావాలి అని అడుగుతారు. అట్టి డబ్బు ఓటుచేయుటకు సంపూర్ణమైన పెత్తనం యీ సభవారిది. ప్రభుత్వంవారు కోరిన demand యీ సభ supply చేయవలసి వుంటుంది. Demandను ప్రభుత్వంవారు శాసనసభముందు present చేయగానే pass చేస్తాము, చేయము అని చెప్పడమే వారిపని. నేను అనేక శాసనసభ proceedings చూసాను. Cut motions కూడా అనేకం చూసాను. Cut motion "This amount be reduced by Rs. 100/-" అని వుంటుంది. Cut motion మీద debate జరుగుతుంది. ఎందుకు

cut motion పెట్టేది? తీర్మానంలో భాగంకాదు, మేము మా అంగీకారాన్ని తెలియ చేయడంలేదు; రు. 100 లు cut తెలియచేస్తున్నాము అంటే మిగిలిన డబ్బు ఇస్తున్నాము అన్నట్లుగా కన్పిస్తుంది. కాని cut motion అంటే House వ్యతిరేకంగా వున్నట్లు demand మాకు ఇష్టంలేదని అన్నట్లు. అందుచేత నేను యీ objections తోసివేసి cut motions valid అని allow చేస్తున్నాను.

Sri M. HANUMANTHA RAO:— అధ్యక్షా! మనముందు పుండరీకాక్షాచార్యులుగారు మరికొంతమంది సభ్యులు ఇచ్చిన cut motions వున్నాయి. ఈ cut motions ను నేను బలపరుస్తున్నాను. అయితే ఈ డిమాండును ప్రవేశపెడుతూ సంజీవరెడ్డిగారు చెప్పిన విషయాలు చూస్తే ఇక్కడవున్నటువంటి సిబ్బంది ఇబ్బందులు ఈ రోజున వారికి ఎందుకు గుర్తుకువచ్చాయి అనిపిస్తుంది. కనీసం ఒక బంగాళా కూడా ఇక్కడ లేదన్న విషయం ఈ రోజున క్రొత్తగా తెలిసిందా? సిబ్బంది ఇబ్బందులు, సభ్యుల ఇబ్బందులు, ప్రేక్షకుల ఇబ్బందులు ఇవన్నీ వారు దృష్టిలోకి తీసుకున్నట్లయితే, అసలు ఈ నిర్ణయానికి రావడానికి ఆంధ్రదేశాన్ని కల్లోలంపాలు చేయడానికి వీలువుండేది కాదని, దీనికంతటికి వారే బాధ్యులని తేలుతుంది. యీ విషయాలన్నీ గుర్తించకుండా ఏదో మేము చిన్న చిన్న బిల్డింగులు కడతామంటే అడ్డగించుతున్నారుఅనీ ఆరోపణ ప్రతిపక్షం మీద తీసుకురావడం సబబుకాదని మీద్వారా గుర్తు చేస్తున్నాను. దీనికంతటికి బాధ్యులు వీరే. కర్నూలు అభివృద్ధి చేయడానికి బిల్డింగులు కట్టడానికి అవసరమైన కొన్ని ఏర్పాట్లు చేయడం కాదు యీరోజు మనముందువున్న సమస్య. యీరోజు మన ముందువున్న సమస్య ప్రభుత్వం ఆంధ్రజాతిఅంతా ఆందోళన చెందుతున్న రాజధాని సమస్య విషయంలో, నిర్ధారణ చేయకుండా అసెంబ్లీలో అనేక ఆటంకాలు కల్పిస్తున్నదనే నేను మనవిచేస్తున్నాను. తృతీకాలంలో ఏమి చేయబోతున్నామో చెప్పలేమని నిన్న మన ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. వచ్చే అసెంబ్లీలోపుగా యీ విషయం ఒక Non-official day ఏర్పాటు చేసుకొనవచ్చునని చెబుతున్నారు. ప్రభుత్వంవారికి మీ ద్వారా మనవిచేసేది ఏమిటంటే మరుక్షణంలో ఏమిచెబుతారో తెలియని ప్రభుత్వాన్నిమాసి ఆంధ్రజాతి నిరుత్సాహపడిపోయింది, నిస్పృహ చెందింది. వారు యీ రాజధాని సమస్య సరిగా నిర్ణయం కాకుండా ఒకతప్పడు నిర్ణయంచేసి, Capital కేనా వినుకుండాలి, మనకేనా వినుగుండాలి అని సెలవిస్తున్నారు ముఖ్య మంత్రిగారు. దానికికూడా బాధ్యులు ఎవరు? సరియైన నిర్ణయం జరుగకుండా యీ విధంగా విసిగి వేసారిపోయేట్లు ప్రజలను చేసినది ముఖ్యమంత్రిగారేనని గుర్తుచేసుకోడం మంచిది. ఏదోనిర్ణయం అయిపోయిందంటే సరిపోదు. ఆంధ్రదేశం యీ నిర్ణయం అంగీకరించడంలేదు. మరొకచోటికి మారడం అవసరమని భావిస్తున్నారు. అనేకవిజ్ఞప్తులు వచ్చినప్పటికీ మొదటినుంచి యీ విషయంలో వారివైఖరి ఏమిటి? యీ విషయం చర్చకు రావడానికి వీలులేదు, ఒకసారి నిర్ణయమైపోయింది, దానికి తిరుగులేదు అని మద్రాసు శాసనసభలో ఆంధ్రబిల్లు చర్చకువచ్చినపుడు పేచీ తీసుకువచ్చారు. రెండవదఫా గవర్నరు ఉపన్యాసంమీద amendments తీసుకు రావడానికి వీలులేదని మరొకపేచీ తీసుకు వచ్చారు.

గవర్నరుగారిని అభినందించే తీర్మానం వచ్చినప్పుడు ఇక్కడ ప్రసంగాలు సాఫీగా చేసుకోడానికి ప్రభుత్వానికి అసౌకర్యం లేకుండా వుండడానికి non - official day ని అంగీకరిస్తామని ప్రకటన చేశారు. అంతకు ముందు ప్రభుత్వం మీద విశ్వాసానికి ఈ రాజధాని నిర్ణయానికి సంబంధం లేదని చెప్పారు. ఒక మంచి విషయాన్ని నిర్ణయించు

డానికి ప్రభుత్వంతో దానిని ముడిపెట్టకుండా అవకాశం యిస్తామంటున్నారు గదా అని మేముకూడా దానిని అంగీకరించాము. చివరికి 3 రోజుల చర్చఅనంతరం గుంటూరు, విజయవాడ లేక విశాఖపట్టణముకు రాజధానిని మారుస్తామన్నారు. అదైనా 1956 అక్టోబరుకు మొదటి ప్రతిపాదన, ఆ తరువాత దానిని 1956 ఏప్రిల్‌కు సవరణ అంగీకరించారు. తరువాత సవరణలలో గుంటూరు, విజయవాడకూడా పోయి విశాఖపట్నం వచ్చింది. చివరికి ఏ నిర్ణయమూ జరగలేదు. . సాధ్యమైనంత త్వరలో యీ సమస్యను తేల్చివేసి మిగతా విషయాలమీద కావలసిన యేర్పాట్లు చేసుకుందామని అనుకోడంలేదు. ఇప్పుడు మరొక విధంగా చెప్తున్నారు. పోగా నిర్ణయం ఇప్పుడు చెయ్యడానికి వీలు లేదు, మరొకప్పుడు చేసుకుందా మంటున్నారు. అట్లా చేయవలసిన అవసరం ఏమీలేదు. దీనిని ప్రజారంజకంగా పరిష్కరించాలనే ఉద్దేశ్యం వున్నట్లు కనిపించదు. మీరంతా దీనిని ఎదిరిస్తే మేము రాజీనామాచేస్తాము, తిరిగి యెన్నికలు వస్తాయి, గవర్నరు పరిపాలన వస్తుంది, అంటున్నారు. మంచిదే. ఇటువంటి బెదరింపులకు మేముభయపడము. కాంగ్రెస్ పరిపాలన అక్కరలేదని వారిని ఓడించడానికి కంకణం కట్టుకున్నామని చెప్పి తిరిగి కాంగ్రెసు వారితో చేతులు కలిపే వారికి గాని మాకేమీభయంలేదు. రాజధాని, బంజరు భూముల పంపకం, రైతు సమస్యలమీద యీ ప్రభుత్వము ప్రజలను తృప్తిపరచలేక పోయింది. న్యాయంగా సమస్యలమీద నిలబడ్డవారు యెన్నికలలో భయపడరు. గవర్నరు పరిపాలన ఎందుకు రావాలి ? యీ రాష్ట్రంలో 140 మందిలో మెజారిటీ కాంగ్రెసును వ్యతిరేకించి ఎన్నుకోబడినవారే. కమ్యూనిస్టుపార్టీకి సంబంధించినంతవరకు వారిని కూడ గట్టుకొని ప్రభుత్వాన్ని యేర్పాటుచేయడానికి సిద్ధంగా వున్నది. కాంగ్రెసు పార్టీని ఆంధ్రలో వోడించిన మేము ప్రత్యామ్నాయమైన ప్రభుత్వాన్ని యేర్పాటు జేయడానికి సిద్ధంగా వున్నాము. శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ సాంప్రదాయాలను గురించి ఏవేవో చెప్పారు. న్యాయమైన సమస్యలమీద అనేకసార్లు అవకాశం యిచ్చినా న్యాయమైన నిర్ణయం చెయ్యని ప్రభుత్వంతో సహకరించటం దుర్లభం. పవిత్ర ఆశయాలు వెల్లడిచేయగానే సరిపోదు. శ్రీ కోటిరెడ్డిగారు బంజరు భూముల సమస్య ఇప్పుడు ఎట్లా తేలుతుంది అంటున్నారు. వ్యవసాయ సంస్కరణలమీద చెపుతూ అసలు భూస్వామి ఎక్కడున్నాడు అంటున్నారు. మారిటోరియం ప్రకటిస్తే రైతుకు అప్పు పుట్టదంటున్నారు. పేదలు భూమిలేదో అని గోలపెడుతోంటే ట్రాక్టర్లతో దున్నే వారికే బంజరు యిస్తామంటున్నారు, తిమ్మారెడ్డిగారు. పేదవాళ్ళ సమస్యలను మేమూ తీరుస్తాము అంటే ప్రతిపక్షంతో యేకీభవించాలి. మీరు నాయకత్వం వహించి నప్పటినుంచి న్యాయ పద్ధతులు అవలంబించకుండా వుండడంవల్ల ఇప్పుడెన్నో యిబ్బందులు ప్రజలు పడవలసి వస్తోంది. శ్రీ విశ్వనాథంగారు చెప్పినట్లు దీనికి మిశ్రమ దోషంపట్టిందేమో. ఇంకా కొంతకాలం ఆగమంటున్నారు. రాజధాని విషయం బంజరు భూముల విషయం ఇంతచక్కగా పరిష్కారం చేసినవారు ఇకముందేమో చేస్తామని చెప్పడంవల్ల ఏమీ లాభంలేదు. యీ Cut motion బలపరచమని కోరుతున్నాను. దీనిని బలపరచటంలో మేము కర్నూలులో బిల్డింగులు కట్టడానికి వ్యతిరేకులమనుకో కూడదు. కర్నూలులో హైకోర్టు పెట్టవచ్చు. వచ్చే వేసవిలోనే పెట్టవచ్చు. ఇక్కడవున్న ఉద్యోగుల యిబ్బందులు తీర్చవద్దని మేము చెప్పలేదు. కేవలం రాజకీయ ఎత్తుగడలు వేసి రాజధాని సమస్యను అనవసరంగా సాగదీయవద్దని మాత్రమే చెపుతున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :—అధ్యక్షా ! ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన లగాయతు రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం యావత్తును కలవరపరుస్తున్న ప్రధాన సమస్యగురించి రాష్ట్రబడ్జట్ సమావేశంలో చర్చకు అవకాశం ఇవ్వకుండా ఏదో Point of order లు తెచ్చి దీన్ని త్రోసిరాజు చేయడానికి పూనుకొన్నప్పుడు అలా కాకుండా దీనిపై పూర్తి చర్చకు అవకాశం కల్పించినందుకు అధ్యక్షులవారిని నేను అభినందిస్తున్నాను. పర్మనెంట్ రాజధాని ఎక్కడ అనేది వెంటనే తేల్చుకోవలసి ఉంది. అదిపెట్టుకోడానికి గుంటూరు విజయవాడ అనువైనప్రాంతం అని ఇంతకుముందు గవర్నరు గారి ప్రసంగంపైన నానఫిషియల్ డే వచ్చినప్పుడు, నా అభిప్రాయంచెప్పి వున్నాను. దాన్ని ఎంతమాత్రం యీ నాడు మార్చుకోనక్కరలేదు అని మనవిచేయుచున్నాను. ఇక్కడఉన్న ఆఫీసులకు ఉమ్మడి రాష్ట్రంనుండి 50 లక్షలకుపైగా ఖర్చుపెట్టిన తరవాత వాళ్ళు ఉండడానికి స్థలంలేదని, ఇప్పుడు ఇంకొమరికొంత ఖర్చు చేయవలసిఉందని చెపితే ఈ పరిస్థితి అంతాచూస్తే నాకు ఒక విషయం కనపడుతోంది. సన్యాసిగాడి పెళ్ళికి జుట్టునుంచీ ఎరువన్నట్టుంది. మన నాయకులు ప్రకాశంగారు, సంజీవరెడ్డిగారు వీరంతా కూడా మనం ఆంధ్రరాష్ట్రం సాధించు కుంటున్నాం, మనం తాత్కాలిక రాజధాని నిర్ణయించటంలో ఐక్యత సాదించుకోవలసి ఉన్నదని చెపితే మేము అదేమో అనుకున్నాం కాని, ఇలావుంటుందని అనుకోలేదు. అటువంటప్పుడు ఇక్కడ తాత్కాలిక రాజధాని విరమించుకొని వేరే తరలిపోవాలి. అటు ఎక్కడికి తరలిపోవాలనే దానికి మేము పూర్వమే చెప్పాం. కృషిక్ లోక్ పార్టీవారు కర్నూలును మొదట బలపరచారంటే రాష్ట్రం ఏర్పడేవరకు తాత్కాలికంగా ఉండడంకోసం అంగీకరించారు. విజయవాడ గుంటూరే కావాలనిచెప్పాం, తిరుపతిని ఏవిధంగా చెప్పామో చెపుతున్నాను. అవతల రాయిలసీమవారికి ఇవతల నెల్లూరుకు, సర్కార్లకు ఆనాడు తిరుపతిఒకటే అనువైనస్థలమని చెప్పాం. పూర్వం ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘము వొప్పుకున్నదే యిది. అంతేకాకుండా రాయలసీమవారుకూడా ఒప్పుకున్నారు. వాంచూ చెప్పినదానిలోకూడా 3 విషయాలు చెప్పాడు. రాజధాని గుంటూరు విజయవాడలోగాని విశాఖపట్నంలోగాని అదికానిచో తిరుపతిలో అనికూడా చెప్పాడు. మా విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలను మాత్రమే మనస్సులో పెట్టుకొని నేనుచెప్పలేదు. అవతల ఉత్తరాంధ్రులను ఇవతల రాయలసీమకి అనువైనట్టి ప్రదేశములో ఉండడానికి అందుకు ముందుకొని, తరవాతగాని ఉన్న ప్రజా అభిప్రాయాన్నిబట్టి మేము మార్చుకొన్నాం. అయితే ఈ మార్చుకోడంలో ఒక ఒప్పందంకోసం ఈ రోజువరకు రాజధాని సమస్య మీద నేను నా నాయకులు పోడం లేదు. ఈ ప్రతి పక్షాలకు చెందినవాళ్ళు చాలామంది ఉన్నారు. వాళ్ళకంతా ఈ రోజున చాలా విచారకరమైనసంగతి ఒకటిజరిగింది. నాకొక wire వచ్చింది. ఆలాగే మా విశాఖ పట్నం శ్రీకాకుళం జిల్లాలోవారికి అందరికీకూడా వయర్సు వచ్చాయి అనుకుంటాను. మీరంతాకూడా అమ్ముడు పోతున్నారు అని అన్నారు. తిరుపతి మేము కావాలని చెప్పినప్పుడు ఎవరికి అమ్ముడుపోయాం? కర్నూలు తాత్కాలిక రాజధానిగా చేయమని అడిగినప్పుడు యెవరికి అమ్ముడుపోయాం? మాకు ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న శాసన సభ్యులు సంగం నాయిడుగారు, లక్ష్మణదాసుగారు, లక్ష్మీనరసింహంగారు వీరందరు కూడా ఉన్నారు. వీరందరికి ఒక ప్రశ్న వేస్తున్నాను. తప్పుడు దారికి నడుస్తున్నాం అని అంటే ఈ శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడమే కాకుండా ఈ రాజకీయ జీవితంనుండికూడా విరమించుకుంటాను అని మనవిచేయుచున్నాను. ప్రజలందరికి అనుకూలంగా రాజధాని సమస్య పరిష్కారంకావాలని మేము మొదటనుండి చెబుతూనే

వున్నాం. ఈ విషయంలో మనం అంతా కూర్చొని చర్చించుకోవాలి. ఈ విషయం మన భారత అధినేత ప్రధాని నెహ్రూగారుకూడా చెప్పారు. వారు ఈ ఆంధ్రాస్టేట్ బిల్లు సందర్భంలో ఓటింగుఫలితంగా కొంతమంది అక్కడకుపోయి ఆలాంటి విషయం జరిగిందని అంటే మీరంతా కూర్చొని ఇది మార్చుకోండి మాకేమీ అభ్యంతరంలేదని చెప్పారు. అందుచేత దాన్ని మార్చుకోడంలో తప్పేమీలేదని నేను చెప్తున్నాను.

అయితే విశాఖపట్నం ప్రసక్తి యెందుకు తీసుకువచ్చారు. విశాఖపట్నంకు వోటు చేసినవారు యెవ్వరు యే సదుద్దేశ్యంతో దానిని వోటు చేశారో ఆ history మీకు జ్ఞాపకం చేస్తున్నాను. అది అందరికీ తెలుసును. విశాఖపట్నానికి ప్రాంతీయాభిమానంతో మేము యెన్నడూ కోరలేదు. నేడు యీ శాసనసభలో ముఖ్యంగా విశాఖపట్నంలోనే శాశ్వతరాజధాని నిర్ణయ మెవరికి అభ్యంతరం లేకపోతే మేము రాజ్యంచేసుకుంటాము. మాకు అభ్యంతరము లేదని చెప్పాను. అందుకు విశాఖపట్నం కూడదని మనకి కర్నూలు పెట్టజూస్తే, దానికి ఒక ముఖ్యమైన కారణం వుంది. రాయలసీమవారు ఈ university Bezwada కు యిచ్చి, అక్కడనుంచి తిరగించినపుడు, అప్పుడు యీ శ్రీబాగ్ ఒడం బడిక వచ్చింది. ఈ రాయలసీమజిల్లాలు Andhra University jurisdiction లో గల యీ Rayalaseema Colleges నెందుకు చేర్చలేదు? అప్పుడు అలాంటి పరిస్థితులు వున్నప్పుడు రాజధాని High court రాయలసీమలో నిర్మించాలంటున్నారు. ఈ రాయలసీమ కళాశాలలు ఆంధ్రయూనివర్సిటీలో affiliate చేయడానికి అభ్యంతరము యెందుకు వచ్చింది? ఇక్కడ రాయలసీమ నాయకులను యెవ్వరైనా పరీక్ష చేస్తే ఆ Bill ను తీసుకువస్తామని అంటున్నారు కాని, దానిని మీరుయెవ్వరుకూడ మరచిపో కూడదు విశ్వసించరాదు కాబట్టి యీ పరిస్థితులన్నీ దృష్టిలో పెట్టుకొని, మనస్సులో యేవిధమైన అపోహలు పెట్టుకోకుండా, ఆంధ్రరాష్ట్రాభివృద్ధికి గమైన పథకాలను, మీమాంసలు లేకుండా చేయవలసిందంటూ Guntur - Vijayawada అనే cut motion ను శాసనసభ్యులందరు బలపర్చవలసినదిగా కోరుచూ నేను విరమిస్తున్నాను.

* Sri D. DASARATHARAMAYYA :— అధ్యక్షా! దురదృష్టవశాత్తు యిప్పుడు యేర్పడిన ప్రత్యేక పరిస్థితులవల్ల నేను ప్రభుత్వపక్ష సభ్యుడ నైనప్పటికిని యీ కోత తీర్మానమును బలపరుస్తున్నందులకు చాల విచారిస్తున్నాను. శ్రీ ప్రకాశం పంతులుగారు యిప్పుడే వచ్చి, శాసనసభా సమావేశంలో ఒక అనధికార తీర్మానంనకు యేదైనా ఒక రోజును యిస్తాము, ఆరోజున యీ విషయమును నిర్ణయము చేసుకోవచ్చునని చెప్పారు. శాసనసభ సమావేశంలో మనరాజధానీనగరం విషయం నిర్ణయంచేసుకోవచ్చు అని పంతులు గారు చెప్పారు. కర్నూలులో యీ తాత్కాలిక రాజధాని యెన్నిరోజులు వుండాలి, యెట్లావుండాలి, తరువాత యెక్కడకిమారాలి, అప్పుడు యే మార్పులు రావాలి అనే విషయం లేకుండానే, కర్నూలులో temporary గా కొన్ని సంవత్సరాలు వుంటుందో, కొన్నిరోజులు వుంటుందో లేక యిక్కడే శాశ్వతముగా వుంటుందో అనే విషయం తేల్చకుండా కర్నూలులో రాజధానికి సంబంధించిన కట్టడాలు కట్టడము, అంత యోగ్యతగా లేదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. శ్రీ ప్రకాశం పంతులుగారు వుదారంగా వచ్చే శాసనసభలో అనధికార తీర్మానమునకు ఒక రోజు కేటాయిస్తామని అప్పుడు రాజధాని నిర్ణయించుకోవచ్చు అని చెప్పినట్లుగానే యీ రాజధానికి కావలసి వచ్చే కట్టడాలకుకూడ ప్రస్తుతము నేను మినహాయించుకొన్నాను. వచ్చే budget సమావేశంలో నిర్ణయించుకోవచ్చునని చెప్పితే అందరికీ అంగీకారంగా వుంటుందని నేను అభి

8th January, 1954. (Sri D. Dasaratharamayya)

ప్రాయ పడుతున్నాను. కాబట్టి యీ శాసనసభ వచ్చే ఫిబ్రవరిలోగాని, మార్చి మొదటి వారంలో గాని కూర్చోబోతోంది. మద్రాసు Governor గారు యిప్పటికి నాల్గుమాసాలకు ఖర్చుపెట్టడానికి మొత్తములను అంగీకరించారు. దాని తరువాత యిక మనం అంగీకరించవలసినది గవర్నరు అంగీకరించినదిపోను మనం అంగీకరించవలసిన మొత్తము 1½ మాసముల budget మాత్రమే. ఈ 1½ మాసముల budget లోను P. W. D. Works క్రింద మొత్తము రు. 55,09,700/- అయితే ఒక రాజధాని కట్టడముల మట్టుకు రు. 29,50,000 దగ్గిరదగ్గిరగా సగానికి యీ 1½ మాసములోను రాష్ట్రం అంతటా ఖర్చుపెట్టవలసిన మొత్తంలో సగానికి దగ్గిరగా వుంది. ఈ పట్నంలో యీ రాజధాని యెంతకాలం వుంటుందో తెలియకుండా, అంత మొత్తమును ఖర్చుపెట్టడం పూరకనే తొందరపడడమని అంటున్నాను. అందుకని వినయపూర్వకంగా Chief Minister గారిని Deputy Chief Minister గారిని రాజధాని కట్టడముల మొత్తం బడ్జెట్టులోనుండి మినహాయించి Controversy లేకుండా చేయవలసిందని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

Sri K. RAJAGOPALA RAO :— అధ్యక్షా! చాలకాలంగా చర్చలో వున్నటువంటి యీ రాజధాని విషయమై మళ్ళీ మనం చర్చించవలసినటువంటి ఆగత్యం రావడం చాల విచారకరమైన విషయం. ఏనాడో అయోగ్యతయైన నిర్ణయంచేసి, సక్రమమార్గాన పరిపాలన చేసుకోవలసిన విషయాన్ని ఎప్పటికప్పుడు పబ్బముగడుపుకోటానికి అయోగ్యతలను సమర్థించుకోటానికి చాలా అసమంజసమైన తప్పులు చేశారని ప్రభుత్వ అధినేతలుగా వున్నవారికి మరొకసారి నేను గుర్తుకుతెస్తున్నాను. ఇది చాలాచిన్నదైనటువంటి సామాన్య విషయమని శ్రీ సంజీవరెడ్డిగారు శెలవిస్తున్నారు. Guest House, Rest House అని cheapest పద్ధతులలో దానిని నిర్మించటానికి చూస్తామని చెపుతున్నారు. ఏది ఏమైనప్పటికిని, సాధారణంగా రాజధానిగా కర్నూలు ఖాయముచేయటానికి దీని చిహ్నముగా కన్పించడము వారిఉద్దేశాలనుబట్టి కనబడుతున్నది. ఈ విషయము మీముందు పెడుతున్నాను. అనేక సందర్భాలలో మేము చెప్పాము. కర్నూలులో సౌకర్యాలు లేనప్పుడు రాజధానికోసము దబ్బు ఖర్చుపెట్టడమనేది అసమంజసమని చెప్పాము. అందుచేత రాజధానిని సరియైన స్థలములో మనము నిర్ణయించుకోవలసిన అవసరం వున్నది. రాజధానిని ఖాయంచేసుకుంటే పరిపాలన సక్రమంగా సాగుతుందని ఎన్నోవిధఫాలు మొరపెట్టుతూంటే చెమిటివానిచెవులో శంఖువూదినట్లుగా ప్రభుత్వంగాని, ముఖ్యమంత్రిగాని పూనుకోవడంలేదు. అనేక కారణాలు వారు చూపించవచ్చు, వీరు అవలంభించే పద్ధతులు, సైఖరి, మార్గాలు, అన్యాయములనుగురించి ప్రకాశం పంతులుగారికి, నాయకులకు చాలా సార్లు చెబుతూవస్తున్నాము. నిజంగా పంతులుగారు అవలంభించే పద్ధతులు, అన్యాయాలు విచారించగా శిక్షలకు పాత్రులగుదురని వారు మరచిపోవద్దని చెబుతున్నాను. ఈ రాష్ట్రానికి వారుతెచ్చే విపత్తు, అనర్థాలకు వారు పొందవలసిన శిక్ష యీరోజు కాకపోతే రేపైనా వారు అనుభవించాల్సివస్తుంది. ఏదో పబ్బము గడుపుకోటానికి చేసే పద్ధతులు మానండి! లేకపోతే వాటికి తగిన సమాధానం ప్రజలకు యివ్వవలసివస్తుంది. ప్రజలు చెప్పేది నేను యిక్కడ చెబుతున్నాను. సమయము వచ్చినప్పుడు వారు కూడా తీర్పు చెబుతారు. ఏపని చేయటానికి యీరాష్ట్రానికి రాజధాని నిర్ణయం విషయంలో అవాంతరాలు పరిణమించగలవని గమనించండి. ఇప్పటికైన అవకాశాలు మించిపోలేదు. ఇంకను అలక్ష్యం చెయ్యకండి. మద్రాసులోవున్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించడం కోసం ఛంధుకు పూనుకోవడంలేదు? కాగితాలు యిక్కడికి అక్కడికి తిరుగుతూవుండడమువల్ల

ప్రభుత్వ వ్యవహారాలకు ఆటంకము కలుగుతున్నప్పుడు, ఆ కార్యాలయాలను మన రాష్ట్రంలో పెట్టుకొనటానికి ఎందుకు పూనుకోవడంలేదు? అందుచేత ఏవిధంగా చూచినప్పటికి ఈనాడు ప్రభుత్వము అవలంభిస్తూన్న విధానం ప్రజాస్వామ్యం ననుసరించుకోదు. లేకపోతే కొద్దిరోజులపాటు ఓపికపట్టండి, కష్టపడండి. ప్రభుత్వవిధానం అంతా చూస్తే, యిదంతా ఒకరాజకీయపుఎత్తుగా వుంది.

ప్రకాశం పంతులుగారు యిటీవల యిచ్చిన వుపన్యాసాలు చర్చిస్తూ వివిధ మార్గాలను పరిగణించగలవని చెప్పి మనవిచేస్తున్నాను. దీన్నిబట్టి ప్రజలవిశ్వాసమును ప్రభుత్వము చూరగొన్నదా! మాపార్టీ విధానము ఏమిటో అనేకసార్లు చెప్పాము. దీని విషయమై ఒక సావకాశము కలిగిస్తే, దానికీ మేము తయారుగా వున్నాము. Manifesto తయారుగా వున్నది. యీ ప్రభుత్వం పోతే గవర్నరు పరిపాలన వస్తుందనీ భయపడుతున్నప్పుడు కాంగ్రెసు అధినేతలు అనిపించుకొనే యీ పెద్దలు ప్రభుత్వ పరిపాలన సక్రమమార్గములో ప్రజాభిప్రాయానుగుణంగా ఎందుకు నడపగూడదు! కాంగ్రెసులో వున్న స్వరాజ్య విధానము ఎదుర్కొనటానికి మా కమ్యూనిష్టుపార్టీ సిద్ధముగావున్నది. గవర్నమెంటు ఏర్పాటుచేయగల శక్తులు మన శాసనసభలో వున్నవి. ప్రజాభ్యుదయాన్ని మేము కోరుతున్నాము. వారితో చేతులుకలిపి ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలను సాగించటానికి కమ్యూనిష్టుపార్టీ సిద్ధంగావున్నది. అలాంటిది జరిగితే, మనకు గవర్నరు అవసరములేదు పరిపాలన సక్రమమార్గాన వినియోగించుకుందాము. అందుచేత కాంగ్రెసు నాయకులుగావున్న శ్రీ సంజీవరెడ్డిగారు, ప్రభుత్వానికి అధినేతగావున్న శ్రీ ప్రకాశం పంతులుగారు, యిలాంటి అక్రమ పద్ధతులు అవలంభించి, ప్రజలను మభ్యపెట్టే పరిపాలనచేయవద్దని, అందుకుగాను దోహదము లివ్వవద్దని చెప్తున్నాను. కనుక సక్రమముగా పరిపాలన సాగిద్దాము. లేనియెడల మీరుదీనికి బద్ధులు కావలసివస్తున్నది. ఇంతకు యీ కోతతీర్మానాన్ని అంగీకరించకపోతే, రాబోయే నష్టాలకు, మోసాలకు మీరు బాధ్యులని, వాటినిగుర్తించమని సభవారికి హెచ్చరికచేస్తున్నాను. ఇవ్వాళ ఒక ఆమోదము వస్తుందని, కర్నూలులో అవసరమైన భవనాలు కట్టించుకోవాలని యీవిధంగా నిర్ణయం కావలసినటువంటి రాజధానిని ఇక్కడ నిర్మించుకొందామని మీరు ఆలోచిస్తూ వుంటే, అటువంటి రాజధాని, ఆ భవంతులు యిక్కడ ఒక మూలపెట్టకుండా, ప్రజానుగుణమైన ప్రదేశంలోకట్టి అందుకు దోహదము యివ్వాలి. దానికి ఆక్షేపణలేదు. ఇలాంటి నిర్ణయాన్ని పరోక్షంగా శాసనసభ్యుల నెత్తిపై రుద్దడంకోసమే చేస్తున్న ప్రయత్నం కాబట్టి దీనిని ప్రతిఘటించవలసి వస్తున్నది. మనమీద రుద్దడం కోసమేఅని వారి వుద్దేశ్యమును సభవారికి తెలియజేస్తున్నాను. అది ముఖ్యంగా మనకు వున్నటువంటి విషయం. శాశ్వతరాజధాని విషయం తేల్చకుండా, చిన్నచిన్న విషయాలలో ఇప్పుడు జరిగేటటువంటి చర్చలనుబట్టి, రాజధాని విషయములో స్పష్టవిధానమును ప్రభుత్వము అనుసరించడము లేదన్నట్లు కన్పిస్తున్నది.

హైకోర్టు యిక్కడ కర్నూలులో పెట్టుకోవచ్చు. మద్రాసులోవుండే ప్రభుత్వ కార్యాలయాలను తరలించుకొని అనుకూలమైన ప్రదేశాలలో పెట్టాలి. వాటిఅన్నిటికి పరిష్కారమార్గం కనిపెట్టాలి. కనుక యీ Cut-Motionను సభవారు ఆమోదించాలంటున్నాను. యీ అవకాశమును మనము వదిలిపెట్టినట్లైతే ముందు అనుకూలంగా సాగించటానికి వీలుండదు. ఎవరివీలునుబట్టి వారిఅభిప్రాయాలు, ఆలోచనలుగా కన్పిస్తున్నవి. ఇవన్నియు సంజీవరెడ్డిగారి వుపన్యాసాలవల్లకూడా మనకు తెలుస్తున్నవి. శాసనము

Law, Constitution, న్యాయము, అన్యాయము, శాస్త్రము అని ప్రతిదానికి యీ విధంగా శాసనసభలో చెప్పడం అనేది మనకుభయము కలుగజేస్తున్నారు. న్యాయశాస్త్రరీత్యా, శాసనసభయొక్క అభివృద్ధి మనకు నిర్ణయించాల్సిన వుద్దేశ్యముతప్ప యేవిధమైన ఇతరపద్ధతులను ఆమోదించటానికి యిదివరకు ఎన్నడూ తీసుకోలేదు. చాలా strict గా వున్నట్లు కమ్యూనిష్టుపార్టి యీ విషయములో ముందుకుపోతున్నది. అందుచేత యదార్థంగా ప్రభుత్వకూటమిలోవున్న సభ్యులుగూడ అవసరమైన పద్ధతులను ఆలోచించి నిర్ణయించాలని కోరుతున్నాను. మిగతావిషయాలలో "Capital Outlay on Civil Works" నుగురించి Works గాని ప్రాంతాలువున్నవి అని మనముగుర్తించవలసిన అవసరముంటుంది. యీ పోలీసులకు వేసేటటువంటి భవననిర్మాణవిషయంలో కేవలము ఎక్కువ మొత్తము దానిలో వుపయోగం అయ్యేటట్లు కనబడదు. పోలీసులకు పాకలు ఏర్పాటుచేయడము ఆలస్యముగా అనేకపట్నాలలో నిర్మించటమువల్ల ప్రభుత్వానికి నష్టము కలుగుచున్నది. ప్రతి సంవత్సరము అగ్నిప్రమాదమువల్ల భయభ్రాంతులగుచున్నారు. అందుచేత యీపోలీసువారికి తగిన భవనములుకట్టించడానికి ఏర్పాటుచేస్తే బాగుంటుంది. మనకు కొత్తగా రాష్ట్రము ఏర్పడింది. రాష్ట్రానికికావలసిన సిబ్బంది సౌకర్యాలు కలుగజేయాలి. ఇది ప్రభుత్వము ముఖ్యసమస్యగా పాటించాలి. ప్రభుత్వోద్యోగస్తులకు rents ఆదాయాన్నిబట్టి వసూలు చేయవచ్చునని యిందుకు పరిష్కారమార్గముచూపిస్తారని కోరుచున్నాను.

Sri P. V. R GAJAPATHI RAJU:—Mr. Speaker, Sir, so far as the question of this cut motion is concerned, I feel rather delicate to express a view point which seems perfectly logical from beginning to end. The tragedy of the whole thing seems to have arisen because of the peculiar situation prevailing in Andhra Desa. All political parties are and should be subjective in their approach towards the solving of the problems. That is the basis on which possibly most of the people join a political party or belong to a political party. However, there is a great variable between the political party in office and the political parties which are in the Opposition. A political party in office can by the very nature of the fact that it occupies a position of authority and that too an executive authority, can express policies and promises which should and can be fulfilled. An Opposition party, on the other hand, always necessarily expresses policies which it hopes to fulfil when it comes to office, and in a democratic system, by the process of election, we expect, the opposition party expects to come into power and fulfil the promises it makes. That is the position in a democracy. So far as the Congress party is concerned, it is in a position now to do certain things because it is in office. It fulfils that basic and fundamental role of a political party in a democracy. Unfortunately if we examine the particular issue on hand, namely, the capital question, I am very sorry to state that the Congress party, for reasons best known to itself, has failed to come forward with a definite solution which it has the power to do. The Congress party, on the other hand, has consistently in the last three months, been utilising the capital issue more for disrupting

the political life and harmony of our State than for giving a definite lead or approach in the solution of the problem. Unfortunately or fortunately, as the case may be, the Andhra State has the artificial division of Rayalaseema and Circars and a further division is now being introduced, or has already been introduced by the party in office, by the creation of chicacolo and Vizagapatam as one block, separting it from the rest of the Circars and what I may call the deltaic Circars, consisting of East Godavari, West Godavari, Guntur, Kistna and Nellore Districts. The Congress party on the occasion when it had to give a definite lead in the matter of solving this problem comes forward with the glorious suggestion that the Capital should be located in one of these three blocks in three years time to come. That was the first suggestion it made. Later on, it made a further statement on the floor of the House that it would go to Vizagapatam, and now the Chief Minister says that as the Capital issue has not been solved, a non - official day in the next session or the March session would be allotted for the discussion of this question. A careful analysis of the whole process makes it absolutely apparent that the Congress party today, because of its present regional composition - I do not want to appear communal - it is not a question of being communal at all though the fact remains that the Congress party has the largest representation from a particular area which makes it ride on two horses at the same time - it is apparent that the Congress party today is unable to come to any definite solution. It keeps telling the members of Rayalaseema "We will keep the Capital in Kurnool, but we only propose to move to Vizagapatam for technical reasons of maintaining ourselves in office". That is the proposition that it puts before its own people. On the other hand the Congress party as such does not propose to treat the question - or does not want even to give us the benefit of doubt - as a matter that needs a solution from the standpoint of the whole of Andhra. It thinks that the Capital issue should be kept a burning problem during the next two or three years. You can keep telling the people of Vizagapatam that you propose to shift the capital there, you can keep telling the people of Rayalaseema that you are not going to shift from here as long as you are kept in office, and by a process of blackmailing and other ways you will be collecting funds for the ostensible purpose of utilising them for Vizagapatam and Srikakulam and then proceed to show that you have produced a Vamsadhara or some other project. A definite factor is involved in this process. You cannot produce a project overnight and show that it is the Congress party that has done it. In fact the Congress party in Andhra has not got the resources to come forward and develop these projects on its own account. Therefore it acquires money from the Central Government. It may be incidental that the

Central Government is also ruled by the Congress party. But I do not think that those Who conceived the five year plan proposed that the expansion of the five year plan was for the benefit of maintaining the Congress party in office and also for the good of the people. That was not the case and therefore I am sorry to say that when Delhi gives the money here we are kept in dark as the exact utilisation of those funds. For what I see, they are utilised for the purpose of not only maintaining the Congress party in office but also incensing the regional feelings. I do not feel that there is any hope or future for the Andhra Desa if the party in power or any other political party attempts to bring about regional differences either to maintain itself in power or to continue its lease of life.

I therefore revert to the theme that a political party should have a programme or view point to pursue. So far as my party is concerned, we think that a solution is necessary. Last time on the floor of this House I categorically stated, even at the expense of being misunderstood in my districts, that it is unnecesary for the town of Vizagapatam to be developed by any effort of a provincial Government. It is too strategic an area, too important an industrial centre, to require Government buildings for its development. I know I have been in difficulties for that because many responsible persons including an old colleague of mine in my party, went around in Vizagapatam and said that I am against the institution of the Capital in Vizagapatam. Of course time will record the fact as to whether this party which I represent or whether I myself had failed the district in doing some humble service which is in the power of my party. I have very little time and therefore I would like to see, so far as the question of this Capital issue is concerned, that some definite direction is made. There is no quetion of linking up the development of Rayalaseema with the Capital issue. Rayalaseema can be developed otherwise. An hon. Colleague of mine, Mr. M. V. Subba Reddy, went to the extent of saying during the capital issue question in the Madras Assembly, "We do not want capitals in Rayalaseema, but what we want is projects like Gandikota and Sidheswaram etc." To mix up capital issue with the development of particular areas sounds bad to my mind. Although I cannot categorically state that I would develop this particular area or that area, I feel that the whole of Andhra should be developed and when we have the resources at our disposal, we should develop such projects as yield the largest amount of benefit to the people. That is the stand I would take. If one part of our State is so poor that it is a total dragon the other parts of the State, such a whole cannot be healthy. If your arms or legs wither away or are diseased, your body cannot survive. There is no question of the Andhra State surviving if Vizagapatam and Srikakulam are poor or if Rayalaseema is poor. That

is what I would say to Rayalaseema. If tho Andra State is to prosper there must be total unity. Therefore I suggest that we must once and for all decide the qustion of the location of tho capital an d never raise it again in this Assembly and during the life of this Assembly, it may, be three years or one year or one day, I do not mind which, or whether there are elections tomorrow or in 1956. The capital issue must be finally closed for the benfit of the whole of Andhra Desa.

* Sri B. KRISHNA MURTHI RAO:— అధ్యక్షా! మనమందరము ప్రత్యేకముగా సుహృద్భావముతో యావదాంధ్ర క్షేమమురీత్యా విశాలాంధ్ర సముపార్జన దృష్ట్యా నిర్ణయించు కొనవలసినది ఈ ముఖ్యపట్టణ సమస్య. ఎవరు ఎన్నివాదాలు చెప్పినా రాజకీయ బలముకోసము కొందరు, రాజకీయ ప్రాబల్యం కోసం కొందరు, కపిలు సాధించడానికి కొందరు ప్రబలమగు ఎత్తులువేసి ఈ నిర్ణయానికి రావడానికి ముందు ఈ పరిస్థితి తెచ్చిపెట్టడం ఆంధ్రులకు చాలా శోచనీయము. భవిష్యత్తులో చరిత్రకారుడు సహృదయముతో ఈ చర్యను గుర్తించి ప్రారంభములో రాయలసీమకు శ్రీబాగు ఒడంబడికకు ఒక స్వరూపాన్ని ఇచ్చి రాయలసీమలో ఉండే ప్రజలకు ఉత్సాహము కల్పించి వారు ఒక త్రోవకు వచ్చినప్పుడు ముందుకువచ్చి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండిన అఖిలభారత K. L P. నాయకుడు రాయలసీమలో ముఖ్య పట్టణము ఉండవలెను అనే కోర్కెను ప్రవేశపెట్టి ఏప్రిలు నాల్గవ తేదీన మాజీ మంత్రి గారున్ను ఆనాడు శాసనసభ K. L. P. నాయకుడుగ ఉండిన గౌరవనీయులగు లచ్చన్న గారు పండిత నెహ్రూగారికి వ్రాసిన ఉత్తరం ఒక Documentary evidance. ఇది ప్రజానీకము జ్ఞాపక ముంచుకొనవలెను. ఒక ముఖ్యవిషయం మాత్రం వ్రాసినారు.

I read from the memorandum submitted to Pandit Jawaharlal Nehru dated 12-4-1953 by the Leader of the K. L. P. Legislature Party, Sri G. Latchanna, and by the leader of the K.M P. Legislature Party, Sri Y. Adinarayana Reddi :

"We are anxious that you should use your good offices with the members of the Congress Legislature Party to give the opportunity to Rayalaseema legislators to make their choice as between the Capital or the High Court in pursuance of the Sri Bagh pact. We want that our High Court should also be located in the Andhra area so that we may be free from the unfriendly atmosphere of Madras".

ఇది Documentary evidence. దానిని చూస్తే వారు ఆనాడు అంటే June 5 నుంచి జూలై 22 లోపున అనుసరించిన పద్ధతి అందరు గ్రహించవచ్చును.

శ్రీబాగు పాక్టుననుసరించి రాయలసీమలో ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని స్థాపించాలని కృషికార్ లోక్ పార్టీవారు చెప్పడం మొదలుపెట్టారు. అసలు ఈ శ్రీబాగ్ పాక్ట్‌ను మొదట తలపెట్టినవారు, అఖిలభారత కృషికార్ లోక్‌పార్టీ నాయకుడైన శ్రీ రంగాగారు. మద్రాస్‌లో జూన్ నెలలో జరిగిన ఆంధ్ర శాసనసభ్యుల సమావేశంలో కూడా శాసనసభా కృషికార్ లోక్‌పార్టీ నాయకుడూ, కృషికార్ లోక్‌పార్టీ ఉపనాయ

8th January 1954] (Sri B. Krishnamurthi Rao)

కుడా అయిన లచ్చన్నగారు "శ్రీబాగ్ పాక్ట్‌ప్రకారం రాయలసీమ ప్రజల వాంఛలను మన్నించడానికి, రాయలసీమలో ఉన్న తిరుపతిలో రాజధాని పెట్టాలనిఅన్నారు. తరువాత కాంగ్రెస్‌తోసహా సభ్యులుగా చేరుతున్నామని చెప్పి కాంగ్రెస్ చేసిన కర్నూల్ ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని అనేటటువంటి తీర్మానానికి అనుకూలంగా వ్యవహరించినారు. ఆ నిర్ణయమును అంగీకరించారు. వీరు ఇలా ఉండగా, విజయనగరంరాజాగారు ఆంధ్ర ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడనంటూ, ఇదివరలో కర్నూలుకు అనుకూలంగా ఉండి యిపుడు, వారు గుంటూరు-విజయవాడ అని అనడం మొదలుపెట్టారు. వారుకూడా మొదట కర్నూలును బలపరిచినవారే, కాని ఇపుడుమాత్రం విజయవాడ గుంటూరు అంటున్నారు.

శాసనసభా కృషిక్ లోక్ పార్టీ నాయకులు, విజయనగరం రాజాగారు ఈవిధంగానైనా, రాజకీయపు పెత్తులుఎత్తి ఈ విషయంలో కమ్యూనిస్టులతో చేతులుకలిపి వారు కూడా రాజకీయంగా కొంత పేరు సంపాదించాలని వారి అభిప్రాయం. లేకపోతే వారు ఎందుకు హఠాత్తుగా వారి నిర్ణయం మార్చుకోవలసివచ్చింది ?

దీనికి కారణం ఏమీలేదు. లచ్చన్నగారికి ఏమిటంటే సంజీవరెడ్డిగారున్నారు కాబట్టి ఈ మంత్రివర్గాన్ని పడగొట్టాలని. రాజాగారికేమో విశ్వనాథంగారు, ప్రకాశంగారు ఉన్న మంత్రివర్గాన్ని పడగొట్టాలని, ఉన్నది. మరియు వారు ఇపుడు హఠాత్తుగా విజయవాడ గుంటూరునకు రాజధానిని మార్చాలని, వారి నిర్ణయం మార్చడంలోను, కమ్యూనిస్టులతో చేతులు కలపడంలోనూ ఒక రాజకీయపుఎత్తు ఉన్నది. వీరుకూడా కమ్యూనిస్టులవలెనే రాజకీయపుఎత్తులు ఎత్తటానికి ప్రయత్నించుచున్నారు. వీరు ఎన్ని రాజకీయపు ఎత్తులుఎత్తినా వీరికి ఏమాత్రం పేరుప్రతిష్టలు రావు. మొదటనుంచీకూడా విజయవాడ - గుంటూరు అనే నిర్ణయంతోనే పట్టుపడుతున్న కమ్యూనిష్టులకే ఆ పేరు, అలాభం వెడుతుందికాని, ఇపుడిపుడే స్వలాభంకోసం గుంటూరు విజయవాడను బలపర్చే కృషిక్ లోక్ పార్టీకి గాని, రాజాగార్కిగాని రాజకీయంగా ఏమీ ప్రతిష్టరాదు. భవిష్యత్తు గూడ లేదు. అని నేను ముమ్మాటికీ చెప్తున్నాను. వారు ఇలాంటివి ఎన్నిచేసినా అధికారంలోకిమాత్రం రాలేరు. ఈ రాజధానిసమస్య వచ్చినపుడు, అఖిలభారత కృషికార్ లోక్ పార్టీ నాయకుడు రంగాగారు శ్రీబాగ్ పాక్ట్ ప్రకారం రాయలసీమలోనే రాజధానిని పెట్టాలని, అందువల్ల తిరుపతిలో రాజధానిని పెట్టాలనిఅన్నారు. వారికి ప్రత్యేకంగా ఏదో పేరు రావాలని వారు ఎవరూ తలపెట్టని తిరుపతిని నిర్ణయించారు. వారికి అపుడు గుంటూరు-విజయవాడ ప్రాంతములలో పేరు ప్రతిష్టలు లేకపోయింది. గుంటూరు ప్రాంతమువారికి పరపతిలేకపోయింది. అపుడు రాయలసీమ జిల్లాలలో కనుక రాజధాని ఉండవలెనని అంటే కనీసం రాయలసీమ జిల్లాలలోనైనా కొంచెం వారికి పలుకుబడి వస్తుందనేఉద్దేశ్యంతో వారు తిరుపతిలో రాజధాని ఉండాలనే నిర్ణయం చేశారు. అంతేకాని రాయలసీమ అంటే వారికేమీ ప్రత్యేకాభిమానం లేదు. వారు ఇపుడైనా గుంటూరు - విజయవాడను బలపరిస్తే అక్కడ వారికి కొంత పలుకుబడి వస్తుందిదేమోనని అభిప్రాయం. ఇంక విజయనగరం రాజాగారేమిటంటే ప్రకాశం పంతులుగారు, విశ్వనాథంగారు, ఉన్న మంత్రివర్గాన్ని పడగొట్టాలని రాజకీయంగా పేరు రావాలని గుంటూరు - విజయవాడను బలపర్చి, కమ్యూనిష్టులతో చేతులు కల్పుతున్నారు. వారు మాట్లాడుతూ వారి పార్టీ సభ్యులు Sri M. Venkata Subba Reddi గారుకూడా మొదట కర్నూలులో రాజధానికి వ్యతిరేకంగానే ఉన్నారని చెప్పారు. ఇపుడు

రంగాగారు గుంటూరు విజయవాడను బలపరిచినంతమాత్రాన వారికే మాత్రం రాజకీయంగా ఏమీ పేరు పల్కుబడి రావు, వారు అధికారంలోకి కూడా రావడం అసంభవం. ఈ కృషిక్ లోక్‌పార్టీని గురించి బయటవున్న పార్టీసభ్యులు ఇతర రాష్ట్రములలోని పార్టీసభ్యులు చాలా చెడు అభిప్రాయంగల్గి, వీరు చేసినపనులను నిశితంగా విమర్శించుచున్నారు. శాసనసభా కృషికార్ లోక్‌పార్టీనాయకుడు లచ్చన్నగార్కి సరిహద్దు ఆంధ్రుడు, మద్రాస్‌అసెంబ్లీ కృషిక్‌పార్టీనాయకుడు అయిన శ్రీ మునిరెడ్డిగారు "మీరు ఈవిధంగా సంచరించడంవల్ల ప్రజాస్వామ్యానికే దెబ్బకొడుతున్నారు" అని ఒక లేఖ వ్రాశారు. అది మిగతా శాసనసభ్యులకు అందరికీకూడా ఆయన పంపినట్లు తెలుస్తోంది. అయినా అందరికీ తెలియడంకోసం ఇక్కడ ఆ ఉత్తరం చదివి వినిపిస్తున్నాను.

"My dear Latchanna,

It is now 2 A. M. night. Perhaps this night will be a sleepless one· I have nothing but tears for you, Rangaji and for my moderate comrades in arms.

I could not pen this unexpected letter. your attititude is nothing but a bolt from the blue."

Sri T. NAGI REDDI :— ఆ వుత్తరం వారిచేతికి ఎలావచ్చింది ? అది అసలు ఉత్తరం ఔనా కాదా అని నా అనుమానం. ఇలాగ ఒకరు ఇంకొకరికి వ్రాసిన ఉత్తరాన్ని ఇక్కడ చదవవచ్చునా ?

Sri B. KRISHNAMURTHI RAO :— ఇది ఆయన చేవ్రాలు కల్గిన ఉత్తరమే ఇది.

Sri T. NAGI REDDI :— ఒక మిత్రులు ఇంకొకమిత్రులకు పంపిన ఉత్తరాలు ఇక్కడ చదవ వచ్చునా ? అధ్యక్షా ! మీరు చదవవచ్చును అని ruling యిస్తే నాకేమీ అభ్యంతరం లేదు. ముందుముందు మాకు ఉపయోగపడుతుంది కూడాను.

Sri K. VARADACHARI :—It is a public document and whoever has written has published it. Therefore there is no point of order.

Sri VAVILALA GOPALAKRISHNAYYA: :— ఒక మిత్రుడు మరొక మిత్రుడుకి, ఒక రాజకీయ నాయకుడికి ఇంకొక రాజకీయ నాయకుడు వ్రాసిన ఉత్తరమును ఇక్కడ చదవకూడదు. వారు ఈ ఉత్తరమును అందరు శాసనసభ్యులకు పంపించారని అందుచేత దీనిని చదివి వినిపిస్తున్నానని అన్నారు. ఇది అందరు శాసనసభ్యులకు పంపబడినాసరే ఇక్కడ చదవకూడదు. అది పత్రికలలో కనుక ప్రకటించబడి ఉంటే దానిని ఇక్కడ చదవవచ్చు. అందుచేత ఈ ఉత్తరాన్ని ఇక్కడ చదవకూడదని ruling యివ్వాలి.

Sri N. V. L. NARASIMHA RAO :— అధ్యక్షా ! ఈ ఉత్తరం ఎవరికి వచ్చిందో, ఎవరికి సంబంధించినదో వారు మాట్లాడకుండా ఉంటే, వారికిలేనిది మనకు మాత్రం ఎందుకు. అది లచ్చన్నగారికే వచ్చింది. వారు ఏమీ ఇంతవరకు మాట్లాడలేదు, దానికి సంబంధించని వారం మనకందరకూ దేనికి !

8th January 1954]

Sri G. LATCHANNA :— అది నాకు సంబంధించినదే. కాని అది చదవవద్దని object చేస్తే అందులో ఏ ముందో చదవవద్దంటున్నాడు అనుకుంటారని నేను అభ్యంరం తెలుపలేదు.

Sri V. CHIDANANADAM :— ఇది మిగతా సభ్యులకు పంపబడినాసరే దీనిని చదవడం సభామర్యాదలకు భంగమని కొంతమంది అంటున్నారు. ఇది అందరకు తెలిపినదే కనుక దీనిని ఇక్కడ చదవడంవల్ల తప్పులేదు, ఇది సభామర్యాదలకు భంగంకాదని నాఅభిప్రాయం.

CHAIRMAN (Sri G. Nagabhushanam): The letters are confidential and I therefore hold that they should not be read.

Sri B. KRISHNAMURTHI RAO :— ఇలాగ బైటమిత్రులు, రాజకీయ నాయకులు, వీరు ఇటువంటిపని చేయడం ఆంధ్రజాతికి దేశంమొత్తంపైన, చెడ్డపేరుతెస్తూ ప్రజాస్వామికానికే దెబ్బకొడుతున్నారని విమర్శిస్తున్నాను. వీరు ఈ విధంగా చేయడం వల్ల వీరికి రాజకీయంగా ఏమీ మంచిపేరురాదు. వీరు ఎత్తిన ఎత్తుఫలించదు. గుంటూరు విజయవాడకు కనుక ఒకవేళ రాజధాని మారింది అంటే అదిఅంతా కమ్యూనిష్టులకే ఆపేరు ప్రతిష్టలు వస్తాయిగాని, ఈ కృషిక్ పార్టీ, రాజాగార్లకు ఏ మాత్రంరాదు. అని నేను చెప్తున్నాను.

ఇదివరకు మాట్లాడిన మిత్రులు ముఖ్యపట్టణంలో buildings కోసరం, డబ్బు కేటాయించడం అక్రమమని, ఈకేటాయింపు వద్దని, మేము దీనిని ఆమోదింపమనిచెప్పారు 45 వ పేజిలో ఆ డిమాండ్సులో "Civil Works-Kurnool" అని ఉన్నది గాని, కర్నూలు తాత్కాలిక ముఖ్యపట్టణమనిగాని, శాశ్వత ముఖ్యపట్టణమని గాని, అక్కడ లేదు. ఒక కర్నూలు పట్టణములో "Construction of quarters for Government officers at Kurnool, Construction of buildings for housing Government offices, Construction of a State Guest Home of Kurnool" అని ఉన్నదే గాని ఆంధ్రదేశముయొక్క ముఖ్యపట్టణమైనటువంటి కర్నూలులో ఈ కార్యక్రమం ప్రారంభించుటకు అని లేదు. ఇందులో ఒకరిలో ఒకరికి అనుమానంలేకుండా ఆలోచించి చూచినట్లైతే, చాలా సులభముగా ఒప్పుకోవలసినటువంటి వ్యవహారంగా అర్థమవుతుంది. కాని ఏకారణంచేత లేనిపోని అనుమానాలు కలిగాయో తెలియడంలేదు. ఎన్నో పర్యాయాలు ప్రభుత్వం ఇది తాత్కాలికరాజధాని ,శాశ్వతరాజధాని కాదు అని అధికారపూర్వంగా ప్రకటనచేసినప్పటికి కూడ నమ్మకుండా, తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్నట్లు వాదించడానికి పూనుకొంటున్నారు. ఒక వర్గానికి ఎక్కడ ఈనాడు పలుకుబడి వస్తుందో అని, ఆ పలుకుబడి రానీకుండా, కార్యక్రమం సాగిస్తామని అంటూ రంగాగారు, K. L. P. వారు, ఈనాడు ప్రజాసోషలిస్టుపార్టీవారు, వచ్చేటటువంటి ఎన్నికలను పురస్కరించుకొని కలిశారా అనే ఒక సూటిప్రశ్న వేస్తున్నాను. ఇటు రాయలసీమ శాసనసభ్యులు అటు విశాఖపట్టణం, శ్రీకాకుళం శాసనసభ్యులు కలిసి ఏదో ఒక బ్రహ్మాండమైనటువంటి కుట్ర తయారుచేయడానికి అంగీకరించేటటువంటి విధానాన్ని అవలంభించేరు అనే వాదన తెచ్చారా అని అన్న రాజాగారికి ఈ ప్రశ్న వేయవలసిన అవసరమున్నది. ఖీూ పక్షము, K. L. P. వారు కలిసి ప్రజలలో ఈ యొక్క

పలుకుబడిని బలాన్ని సంపాదించుకోవచ్చును అని అనుకున్నారేమో గాని, మీకు ఆ పలుకుబడి రాదు. మీరు సంపాదించుకోలేరు ఈ శాసనసభలో గుంటూరు విజయవాడ తీర్మానం గెలుపొందినప్పటికిని, పేరు గౌరవం కమ్యూనిస్టుపార్టీకే గాని మీకు మాత్రం రాదు అని చెప్పుచున్నాను. ఎత్తులుపైన ఎత్తులువేసి ఏమిచేసినప్పటికిని మీకుమాత్రం ఏ గౌరవం, పలుకుబడి రాదు అని చెప్పుచున్నాను. ఒక విషయం మీకు ముఖ్యముగా చెప్పవలసియున్నది. ఈ నాడు మీరు ఒక విధమైన ఆశయాన్ని, ఒకవిధమైన ఆవేశాన్ని ఒకవిధమైన ఉద్రేకాన్ని, ఒకవిధమైన ఈర్ష్యను ఈ ప్రాంతాల ప్రజలపైన కల్పిస్తున్నారని చెప్పక తప్పదు. ఆ నాడు రాష్ట్రము రావలసివచ్చినప్పుడు వీరి సహాయం కావలసి వచ్చింది. ఈనాడు కనీసము ఒక 30 లక్షల డబ్బు ఖర్చుపెట్టుతున్నారంటే, దాన్ని వ్యతిరేకించడం జరుగుతున్నది. ఈనాడు ఇక్కడ కొన్నివేలమంది Non-Gazetted officers ఉంటున్నారు. వారిని గుడారాలలో వుంచాము. అక్కడ వారు చాలా కష్టపడుతున్నారు. వాళ్ళందరికి వసతి కల్పించి సహాయం చేయాలనే వాదన గత అసెంబ్లీ సమావేశములో ఈ ప్రతిపక్ష శాసనసభ్యులే తెచ్చారు. ఈనాడు వారికి ఇళ్ళు కట్టుతాము అంటే, ఇది ముఖ్యపట్టణము ఎక్కడైపోతుందోనని భయపడుతూ, దీనిని అంగీకరించడానికి వెనుకంజ వేస్తున్నారు. ఎందుకంత భయము? ఎందుకు ఈ ప్రాంతముపైన అంత ఈర్ష్య? ఆంధ్రదేశములో ఇది ఒక భాగముకాదా? ఇక్కడ ఉన్నటువంటిది మానవత్వం కాదా? ఒకటి మాత్రము గమనించవలసియుంటుంది. ఈనాడు 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టకుంటే, ఇక్కడున్నటువంటి ఉద్యోగస్థులకు ఇళ్ళులేకుండాచేసి, ముఖ్యపట్టణమును వేరొక ప్రాంతమునకు మార్చినప్పటికిని, ఏ ప్రాంతములోనైనా సరే, అక్కడకూడా ఈ ఉద్యోగస్థులు కొంతకాలముపాటు tents లో ఉండవలసి వస్తుందని అందరికి తెలుసును. ఈవిధంగా ఇక్కడ వారిని కష్టపెట్టడమే కాకుండా, మరల ఇంకొకచోటికి పోయి, అక్కడకూడ tents లో ఉండి పనిచెయ్యండి అంటే, ఇందులో ఈ ఆంధ్రరాష్ట్ర రాజ్యాంగము నడవాలనే దృక్పథం ఉన్నదా? లేక ఇంటిలోనే ఈ రాష్ట్రాన్ని స్తంభింపచేయాలనా మీ దృక్పథము? అనే ప్రశ్నను ప్రతిపక్ష సభ్యులను సవినయముగా అడుగుచున్నాను. విమర్శాదృక్పథంతో కాకుండా హృదయంమీద చెయ్యివేసుకొని దీనిని ఆలోచించండని చెప్పుచున్నాను. మనము ఈనాడు ఈవిషయంలో ఇంత రభస చేసుకోవడం మన భవిష్యత్తును నాశనం చేసుకోవడమే అవుతుంది, ఈవిధంగా మనము హీనులు, బలహీనులు అయిపోయామని చరిత్రకారులు అంటారు. కాబట్టి ఈవిషయాన్ని మీరందరు సాకల్యంగా జాగ్రత్తగా ఆలోచించండి. ఇప్పుడు మీరు ఈ ముఖ్యపట్టణం విషయములో ఒక నిర్ణయం జరగాలి, అంటున్నారు. మన ముఖ్యమంత్రిగారు రాబోయేటటువంటి బడ్జెటు సమావేశంలో ప్రత్యేకముగా దీనికి ఒకరోజు కేటాయిస్తామని నిన్నటిరోజు చెప్పారు. ఆనాడు ముఖ్యపట్టణము, హైకోర్టు ఇవి ఎక్కడెక్కడ ఉంచాలని నిర్ణయం చేసుకొందాము. తరువాత మనలో చేరవలసినటువంటి హైదరాబాదు తెలుగువారునూ, తదితర ప్రాంతాలలో ఉన్నటువంటి తెలుగువారున్ను మనతో సుహృద్భావంతో కలిసేటట్లు కృషిచేస్తే మనయొక్క అభివృద్ధికి వీలుంటుంది. అంతే కాకుండా ఈ డిమాండుమీద పెట్టినటువంటి Cut-motion ను నెగ్గించుకోవచ్చు, లేదా అది ఓడిపోవచ్చు. ఏదైనప్పటికినీ, దీని ఫలిత మేవిధంగా ఉంటుందో ఆలోచించుకొమ్మని కమ్యూనిస్టుపార్టి వారికి మనవిచేస్తున్నాను.

An Hon. MEMBER :— ఇతరపార్టీలుగూడ ఉన్నాయి.

Sri B. KRISHNA MURTHI RAO:—ఈనాడున్నవి రెండే రెండు పార్టీలు. ఒకటి కాంగ్రెసు, ఇంకొకటి కమ్యూనిస్టుపార్టీ. తక్కినవి మా దృక్పథంలో లేవు. తక్కినవన్నీ ఏనాటికొనాడు మారేటటువంటివే. ఒకచిన్న విషయం చెప్పుతాను. ప్రజాస్వామ్యం అని అంటున్న K. L. P. ని గురించి చెప్పవలసివస్తే, ఉమ్మడి మద్రాసురాష్ట్రంయొక్క ఆస్తి అప్పుల విభాగం సందర్భములో లచ్చన్నగారిని Adviser గాకూడా వేశారు. ఆయన కాంగ్రెసుపార్టీలో సహకారసభ్యులుగాచేరి కాంగ్రెసుయొక్క నాయకత్వాన్ని మార్చాలని, మరొక నాయకుణ్ణి పెట్టడానికి ప్రయత్నించి, ఆ ప్రయత్నం విఫలమైనటువంటి సందర్భం, కాళహస్తిలో వారు యెన్నికలకు అనుసరించిన పద్ధతి ఒకసారి జ్ఞాపకం చేసుకొమ్మని అడుగుచున్నాను. ఆ నాయకులు ఈనాడు ప్రజాస్వామ్యమును బలపరుస్తున్నామంటే, మరొక ప్రజాస్వామ్యాన్ని సృష్టిస్తామంటే ఎవరైనా నమ్ముతారా? కనుక అవకాశము వస్తుందంటే, కమ్యూనిస్టులకే రావాలి. కనుక నేను ప్రతిపక్షానికి చేసేటటువంటి విజ్ఞాపన, ఈనాడు మనకున్నటువంటి అనుమానాలన్నిటినీ వదులుకొని, వచ్చే సమావేశములో ఒకరోజు ప్రత్యేకంగా కేటాయించేటట్లు చేసుకొని ఆ రోజున ఈ ముఖ్యపట్టణముయొక్క హైకోర్టుయొక్క నిర్ణయాన్ని చేసుకొంటె బాగుంటుందని, కనుక ఈ డిమాండుకు సహకరించవలసిందని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri PRAGADA KOTAIAH :— అధ్యక్షా, నేను మొదటనుంచీ కర్నూలు రాజధానికి తగిన పట్టణము కాదని చెప్పుతూ వచ్చాను. నేను ఈ అభిప్రాయమును ప్రారంభములో చెప్పినపుడు, ఇప్పుడు కర్నూలు తగదని చెప్పేటటువంటి మన పి. వి. జి. రాజాగారు, లచ్చన్నగారు గట్టిగా నాతో దెబ్బలాడారు. నేను ఆవిధంగా చెప్పుటకు గల కారణాలు మద్రాసులో ప్రస్తుతమువున్న Heads of Departments అన్నింటిని కర్నూలులో ఉంచడానికిని, వాటి సిబ్బందికి గృహవసతి కలుగ చేయడానికిని, కర్నూలులో ఎంతతాపత్రయ పడినప్పటికిని కావలసిన వసతులు లభించవని అదే రోజున రాయలసీమ సభ్యులకు కూడ విజ్ఞప్తి చేశాను. ఇప్పుడున్నటువంటి ఈ 140 మంది శాసన సభ్యులలో 40 మంది మాత్రమే రాయలసీమవారు. సర్కారు జిల్లాలవారు నూరు మంది ఉన్నారు. వారు యీనాడు యే అభిప్రాయము కలిగివున్నప్పటికి, వారిలో ప్రాంతీయాభిమానం యేర్పడిననాడు మీకు రాజధాని దక్కదు అని చెప్పాను. కొంత కాలం గడచింది. నాయకులమధ్య, పార్టీలమధ్య ఏర్పడుతున్న వివాదాల ఫలితముగా రాజధాని చివరకు ఒక రగడ స్వరూపము దాల్చింది. ఇప్పుడు మనముందు ఉన్నటువంటి సమస్య ఏమిటి అని ఆలోచించితే ఇప్పుడు Civil Works క్రింద 59 లక్షలు కర్నూలు పట్టణములో ఖర్చుపెట్టడానికి వీలులేదు అనేటటువంటి ఆలోచన కాని ఉపన్యాసాల ధోరణి అంతాకూడా ఈ గుంటూరు విజయవాడపై అభిమానంగల యావత్తు శాసనసభ్యులను పెడదారి పట్టించడానికి చేసిన ఉపన్యాసాలుగా ఉన్నాయి.

ఎందువల్లనంటే ఈవేళ కోతతీర్మానం నెగ్గినట్లయితే ఈ ప్రభుత్వం పోతుంది. అంటే రాయలసీమకు మాత్రమే శాశ్వతంగా రాజధాని ఉంటుంది. గుంటూరు విజయవాడకు శాశ్వతరాజధాని వచ్చుటకు వీలులేదు. ఈ ప్రతిపాదన జేసిన పుండరీకాక్షాచారిగారు కాని మరెవ్వరుకాని, ఈ ప్రతిపాదన నెగ్గితే కర్నూలులో భవనాలు కట్టడము ఆగిపోవడమే జరుగుతుంది తప్ప గుంటూరు, విజయవాడలలో భవనాలు నిర్మించబోరని చెప్పడంలేదు. గుంటూరు, విజయవాడ శాశ్వతరాజధాని అవుతుందా అనేదానికి సరియైన సమాధానం రావడంలేదు. మరొక విషయం మనం ముఖ్యంగా

ఆలోచించాలి. వీరందరూ కూడా ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డ సందర్భములో ప్రజాస్వామిక సూత్రాలలో ఏమాత్రం విశ్వాసం లేని కమ్యూనిస్టులు మొదలు, కృషికార్ లోక్‌పార్టీ, ప్రజాసోషలిస్టుపార్టీ, అలాగే కాంగ్రెసువారూ ఇంకా మధ్యమేము ఇప్పటికి K. M. P. పార్టీగా ఉన్నాం (నవ్వు) నవ్వవలసిన అవసరంలేదు. ఇంకా చాలా వ్యవహారా లున్నాయి. చెబుతాను, ముఖ్యంగా మనం మనకు ప్రజాస్వామిక ప్రభుత్వం కావా లన్నాము. శాసన సభా సభ్యులంతాకూడా ఎన్నుకొన బడిన వారుండగా గవర్నరు పరిపాలన ఎందుకని అన్నాము. ఇప్పుడు మన కమ్యూనిస్టు పార్టీ సభ్యులేమంటున్నారు. మాకు ప్రకాశంగారి మీద నమ్మకం ఉన్నప్పటికి ప్రభుత్వం పడిపోతే మిగతా యావన్మంది శక్తులూ కలిస్తే మేము ప్రభుత్వం ఏర్పర్చ లేమా, మేము ప్రభుత్వం ఏర్పరచుటకు సిద్ధంగానే యున్నామని విజ్ఞప్తి చేస్తున్నారు. నేను సవాలు చేసి అడుగుతున్నాను. కృషికార్ లోక్‌పార్టీవారు మీతో సహకరిస్తారా అని మీ ఆశలు ఎప్పటికీ సఫలంకావు. ఏదో కొన్ని విషయాలపై ఓటింగులో గవర్నమెంటుకు వ్యతిరేకంగా మీతో (కమ్యూనిస్టులతో) చేతులు కలిపినంత మాత్రాన ప్రభుత్వస్థాపనలో కృషిక్‌పార్టీవారు, లేదా ప్రజాసోషలిస్టులు మీతో కలియుటకు అవకాశం ఉన్నదా అంటే ఖండితంగా ఎప్పటికీ కలవరు అని చెప్పుచున్నాను. అందువల్ల ఎసెంబ్లీ dissolution తప్పని పరిస్థితే. అందుకు సందేహము లేదు. తర్వాత ఎన్నికలు వస్తాయి. అందువల్ల భయపడుతున్నా రంటున్నారు. రాజ్యాలు కట్టాలి అనుకొనేవారికి అలాంటి భయంగాని లేనివారికి భయంలేదు. రాజ్యాంగం నిర్మించాలనేబాధ ఉన్నవారికి ఎన్నికలలో ఓడిపోవడం, మళ్ళీ మళ్ళీ ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఆలాంటి ప్రయత్నం ప్రతి పార్టీచేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీచేస్తున్నారు, కాంగ్రెసుపార్టీ చేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రదేశంలో ఉన్న అయోమయ పరిస్థితులలో ఏ ఏ సభ్యులు ఎన్నుకొన బడతారో, ఏవిధంగా పార్టీలు వ్యవహరించబోతూ ఉన్నాయో కృషికార్ లోక్‌పార్టీ గాని ప్రజాసోషలిస్టు పార్టీగాని ఏమిచేస్తారో, ఏ విధంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారో తెలియకుండా ఉన్నది. ఎన్నికల అనంతరం కమ్యూనిస్టులతో కలసైనా ప్రభుత్వం నిర్మాణం చేయాలి. లేదా కాంగ్రెసుతో కలిసైనా నిర్మాణం చేయాలి. వారు కమ్యూనిస్టులతో కలసి ప్రభుత్వాన్ని నిర్మాణంచేయడానికి అంగీకరించడంలేదు. నేను ఆంతరంగికంగా మాట్లాడినప్పుడు కాంగ్రెసుతో కలసి ప్రభుత్వం నిర్మాణం చేయాలని అంటున్నారు. అయితే కాంగ్రెస్‌తో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయుటకు ఇప్పుడు ఎందుకువీలులేదు. కాంగ్రెసులో నుంచి కొంతమంది వ్యక్తులు పోవాలంటున్నారు కొందరు. కారణం నాకు తెలుసును. ఈరోజు ఉన్న కాంగ్రెసు నాయకులలో కొందరు రేపు రాబోయే ఎన్నికలలో రారని కృషికార్ లోక్‌పార్టీ ఊహించినా, P. V. G. రాజుగారు ఊహిస్తూయున్నా అది వట్టి భ్రమఅని చెప్పాలి. ప్రజాస్వామ్యం రక్షించడమే మనలక్ష్యమైతే, మనకు అభిప్రాయభేదాలుంటే వాటిని సామరస్యంగా పరిష్కరించు కోవటానికి ప్రయత్నాలు చెయ్యాలి. Capital విషయంలో పరిష్కార మార్గమును చూపమని పూజ్యులు ప్రకాశంగారి దగ్గరకు వెళ్ళాను. సంప్రతించాను. వారి ధోరణికి అసమ్మతి తెలియజేయ వలసినంత పరిస్థితిలేదు కాని, కొంతమందికి శంకలు కల్పించే పరిస్థితిలో ఉన్నది. నిర్ణయం చేసేముందు పూర్తి అవకాశం ఇస్తారో లేదో అనేది చాలమంది సభ్యుల భయం. ఈ వేళ కర్నూలులో నెలా 15 రోజులకోసం 29 లక్షల రూపాయలు ఇళ్ళు కట్టడం కోసం ఖర్చు శాసనసభలో పెట్టకపోతేనేమి ? 54-55 బడ్జటులోనే ఎందుకు పెట్టకూడదనే ప్రశ్న శాసన సభ్యులు వేస్తున్నారు. వారికి సరియైన

సమాధానం చెప్పటకు ముఖ్యమంత్రి ప్రయత్నం చేసియుంటే ఇప్పుడు ఈ సుడిగుండంలో పడి యుండేవాళ్ళం కాదు. గుంటూరు-విజయవాడలో అభిమానం వున్న యావన్మంది సభ్యులూ యీ నాటి కోత తీర్మానమునకు దోహదం యిస్తారని నేను కూడా అనుకోనడం లేదు. ముఖ్యంగా గుంటూరు, విజయవాడ పేరుచెప్పి, ఏమో చేయాలని ఆలోచిస్తున్నారనే విషయము యావన్మంది సభ్యులూ జాగరూకతగా పరిశీలించి నప్పుడు తప్పక తెలుస్తుంది. కమ్యూనిష్టుపార్టీ, దేశంలో యున్న ప్రజాస్వామిక శక్తులను బలహీన పరచాలనే ఉద్దేశ్యం తప్ప, ఈ వేళ Capital గుంటూరు, విజయవాడ తీసుకుని వెళ్ళడం వారి ఆశయంకాదు. ప్రజాస్వామిక శక్తులలో వివాదం తెచ్చిపెట్టి, ఎక్కడ మెతక కనిపిస్తే అక్కడ నొక్కడమే వారి లక్ష్యం. [At this stage Mr Speaker occupied the chair] ప్రకాశం పంతులుగారు కూడా ప్రజాస్వామికం పేరిట, ప్రజాప్రతినిధులలో అధిక సంఖ్యాకులకు సంతృప్తికరంగా ఈసమస్య పరిష్కారం చెయ్యడానికి పూనుకుంటారని విజ్ఞప్తి చేస్తూవిరమించు చున్నాను.

Sri C. SUBBARAYUDU :— అధ్యక్షా ! ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయ డానికి జవహర్లాలునెహ్రూ ఒప్పుకున్నతరువాత ఈ రాజధాని విషయం గురించి ప్రథమంగా ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ఉండే ఆంధ్రశాసనసభ్యులు అంతాకూడా తాత్కాలిక రాజధాని మాత్రమే నిర్ణయంచేసుకోమని ఉత్తరువులు చేసిన సంగతి శాసన సభ్యులకూ, ప్రజలకూ కూడా తెలుసును. వారు తాత్కాలిక రాజధానిమాత్రమే నిర్ణయంచేసుకోమని తెలిపినవిషయం, దానిపైన మదరాసులో 4, 5 రోజులు తర్జనభర్జన జరగడం, నిర్ణయించడంకూడా జరిగింది. అదిమంత్రులందరికీ తెలుసినటువంటి విషయమే. ఆ నాడు శ్రీ బాగు ఒడంబడికను గురించి ముఖ్యంగా కృషికార్ లోక్ పార్టీవారు శ్రద్ధ తీసుకుని తీర్మానాలుచేసి, దానివిషయమై కాంగ్రెసుపార్టీలో కూడా తీర్మానం చేయించి, చివరకు ప్రకాశంపంతులుగారి దగ్గరకుపోయి వారిని ఒప్పించడం తెలిసిన విషయమే. మేమందరంకూడా, కృషికార్ లోక్ పార్టీవారి సహకారంతో తిరుపతికి capital వస్తుందనే ఉద్దేశ్యంతో తిరుపతి సూచించాము. చివరకు పెద్దలంతా యోచించి ఏకగ్రీవంగా, బహుజనాంగీకారంగా ఉండేటట్లు ప్రకాశంగారితో ఆలోచించి సంజీవరెడ్డిగారు, కోటిరెడ్డిగారు, కర్నూలు అని నిర్ణయంచేసుకువచ్చి, నిర్ణయం చేసుకున్నాం, మీరుకూడా ఆమోదించాలని మాకు ఆదేశం ఇచ్చారు. ఆ విధంగా ఒప్పుకున్నాం, జరిగి పోయింది. నెహ్రూగారు ఇంతమంది గౌరవసభ్యులను తాత్కాలిక రాజధాని నిర్ణయంచేసుకోమని, ఆనాడు ఆంధ్రరాష్ట్ర శాసనసభ ఏర్పడలేదు కనుక ఈ శాసనసభ్యులకు నిర్ణయంచేసుకోమని చెప్పిన తరువాత July 22 తరువాత మార్పు సూచించడంలో ఏ సమస్య గురించి అయినా అంతిమ నిర్ణయం ఆంధ్రశాసనసభకు వుంటుందా అనే సందేహంనాకు కలుగుతోంది. దానిపై విపరీతమైన ఆందోళన చేయడం ముఖ్యంగా రాజకీయోద్దేశాలతో చేసినదితప్ప పదవులు సంపాదించుకోడంకోసం చేసినది తప్ప నిష్కల్మషమైన హృదయాలతో చేసిన సంగతికాదు. నెహ్రూగారు చెప్పారు. ఆంధ్రులంటే అప్పటికే నగుబాట్లు పాలయ్యేస్థితి వచ్చింది. మీకు ఇష్టంవచ్చినట్లు అంతిమ నిర్ణయంచేయడానికి మీకుఇష్టంవచ్చినన్ని మారులు రాజధాని మార్చుకోవచ్చుని చెప్పారు. ఈ నాడు తిరిగి కర్నూలు వచ్చినతరువాత కర్నూలు తాత్కాలికం కాబట్టి శాశ్వత రాజధాని నిర్ణయం చేయమని వ్యాఖ్యానించడానికి ప్రయత్నం చేశారు. ఆనాడు కర్నూలు సమర్థించడానికి ఈ మహానీయులందరు కూడా విశాలాంధ్ర రెండు, మూడు

సంవత్సరాల్లో వస్తుందని అంతవరకు కర్నూలు తాత్కాలికి రాజధానిగా వుండాలని అందరూ చెప్పారు. ఇపుడు ఏ కారణాల చేతనైతేనేమి పొరపాటు జరిగింది; శాశ్వత రాజధాని గుంటూరు బెజవాడ అంటున్నారు. రేపు ప్రొద్దున్న అనధికారిక దినంఏర్పాటు చేసి తీర్మానం చేస్తారనే అనుకుందాం. అదైనా అంతిమ నిర్ణయం అవుతుందా ? తిరిగి మార్చాలనే ప్రయత్నం చేస్తారా ? ఆంధ్రప్రజానీకానికి ఆంధ్రదేశాన్ని అపఖ్యాతి పాలుచేసే విధంగా చేయవద్దని మనవిచేస్తున్నాను. High Power Commission ను ఏర్పాటుచేసారు. $1\frac{1}{2}$ సంవత్సరాల్లో తీర్పు ఇస్తారు. ఈ లోపులో శాశ్వతరాజధాని నిర్ణయం చేయకపోతే ఏమి ప్రమాదం ? 40 లక్షలు తగలేసారు; ఇంకా 30 లక్షలు తగలేయబోతున్నారు అని అంటున్నారు. అక్కడ ఎంతడబ్బుతో తాత్కాలికంగానైనా రాజధానిని ఏర్పాటుచేసుకుని ప్రభుత్వాన్ని నడపడానికి వీలువుంటుందో ఏమిత్రుడు సూచించలేదు. ఇపుడువుండే ఆర్థికపరిస్థితుల్లో ఇండియా ప్రభుత్వంవారినుంచి శాశ్వత రాజధాని నిర్మాణానికి ఏమీరాదు. చండీగర్, భువనేశ్వరువంటి రాజధానిని నిర్మించడానికి 10, 15 కోట్లైనా ఖర్చుఅవుతుంది. విజయవాడలో 20 లక్షలరూపాయిలతో శాశ్వత రాజధాని నిర్మాణంకాగలదా ? మేము చూడని గుంటూరు విజయవాడ కాదు. అక్కడవుండే వసతులు ఏమి ? పబ్లికు భవనాలు ఏమి ? కర్నూలుకు తరలిగావడానికి 6 మాసాలు అయింది. ఈ నాటికి ఏ paper చూసినా ప్రభుత్వం చర్యతీసుకోడానికి వీలులేని పరిస్థితిలో వున్నది. ప్రజాసమస్యలు పరిష్కరించాలని ఉపన్యాసాలు చేసేవారు తీసుకోవలసిన దృక్పథం ఇదేనా ? దినం రాజధానిని గురించే మాట్లాడడమా ? రోజూ అనధికార తీర్మానం చేయాలా ? ప్రజలక్షేమం మీరు నిజంగా కోరితే ఇటువంటిపనులు చేయవద్దని కోరుచున్నాను. మనరాష్ట్రంగురించి బయట రాష్ట్రాల్లో అనుకునేదిచూస్తే కడుపు మండుతుంది. హైదరాబాదు వెళ్ళినవారు మనలను గురించి అనుకునేదిచూస్తే మనమీద గౌరవప్రతిష్టలు గాని నమ్మిక గాని లేకుండా సడలిపోయాయని మనలను అసహ్యంగా చూస్తున్నారంటే జాతికంతకి ఎంత అవమానమో, మన రాష్ట్రంకోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములుగారి పవిత్ర నామమునకు కళంకం తీసుకువస్తున్నామని మనవిచేస్తున్నాను. జూన్‌లో తీర్మానం చేసినతరువాత ఆ తీర్మానానికి కట్టుబడకుండావున్నది ఎవరు ? కమ్యూనిష్టు పార్టీవారు, కృషికార్లోకు పార్టీవారు. ఈ విధంగా ఆందోళనలేపి ఆ తీర్మానం అంతిమ నిర్ణయంకాకుండాచేసి కాంగ్రెసువారిని, ఇతరులను అనడం సత్యదూరమని మనవిచేస్తున్నాను. శ్రీబాగుపాక్టుగురించి విపరీతంగా వ్యాఖ్యానం చేస్తున్నారు. రాజధానిని ఎందుకు అడుగుతున్నాంఅంటే రాజధానివుంటే కొంచెం Power వుంటుంది మేము దరిద్రంగావుండే వాళ్ళం కనుక రాజధాని ఇక్కడ వున్నట్లయితే ఏవోకొన్ని ఆసుపత్రులైనా ఏర్పాటుచేసుకొని రోగులు in - patients గా చేరే అవకాశాలు వుంటాయి. ఒక సినిమాకు లైసన్సుఇస్తే 6 నెలలుదాకా వుంటుందే ? (నవ్వు) ఇంత హీనత్వం వుంటుందా ? ఇతరరాష్ట్రాల్లో తలఎత్తుకుని తిరగడానికి వీలులేదంటే ప్రజలక్షేమం గుర్తించియే చేస్తున్నామా ? పార్టీలు బలపడడం మాత్రమే చూసుకుంటున్నాము. ఈ విధంగానేవుంటే రాష్ట్రానికి అపచారంచేసినవాళ్ళం అవుతాము. రాబోయేవాళ్ళు మనం వహించిన పాత్రనుగురించి పూజ్యంగా చూడరని చెబుతున్నాను. 35 లక్షలు ఖర్చుచేసినంత మాత్రంచేత శాశ్వత రాజధాని అనే పేరు రాగలుగుతుందా ? ఒకరంటే ఒకరు అనుమానాలు ఎందుకుపడాలి ? సంజీవరెడ్డిగారంటే ఒకరికిద్వేషం. విశ్వనాథంగారంటే ఒకరికి ద్వేషము. నిన్న మొన్నటివరకు పదవులు పంచుకోడంకోసం మద్రాసులో ఈ నిర్ణయంచేసారు అన్నారు. ఈ సాధువాళ్ళతో కలిస్తే

8th January 1954] (Sri C. Subbarayudu)

పవిత్రులు అవుతారు. కాకపోతే అపవిత్రులు అవుతారు. మిగతావాళ్ళు తప్పుడువాళ్ళు అవుతారు. విశాలాంధ్ర నిర్మాణంకోసం $1\frac{1}{2}$ సంవత్సరములవరకు ఆగే ఉదారత్వం, దూరదృష్టిలేకపోతే దీనివల్ల వచ్చేపరిణామాలు ఆలోచించకపోతే దేశానికి ఏమిచేస్తున్నామో అంతరాత్మసాక్షిగా అడిగితే జవాబువస్తుంది. ఈరకమైన వాటివల్ల లాభంలేదు. ఈ 1, $1\frac{1}{2}$ సంవత్సరాల్లో ఖర్చుపెట్టేది దండగకాదు. ఇవి అన్ని విధాలా వెనుక బడిన ప్రాంతాలు. చీమ చిటుక్కుమంటే మద్రాసుగాని బెంగుళూరుగాని పోవాలి. ఒక్క మంచి ఆసుపత్రిలేదు. బళ్ళారిలో ఒకమంచి ఆసుపత్రివుండేది. అదికూడా పోగొట్టుకున్నాం. ఇక్కడ ఖర్చుపెట్టేది విశాఖపట్నం హాస్పటలుకు ఖర్చుచేసిన దానిలో నాల్గవవంతు లేదే ? ఎందుకయ్యా నొప్పి ? దీన్ని దండుగక్రింద ఎంచడం దేనికి ? ప్రాజెక్టులు ఇస్తామంటున్నారు. అడగనిదికూడా ఇస్తామనేవాళ్ళు అడిగినది ఎంతవరకు ఇస్తారని ప్రశ్నిస్తున్నాను.

ప్రాజెక్టులనుగురించి మమ్ములను ఎదిరిస్తున్నారంటారు. ఇది నాసొమ్ము, అనుభవించండి అని చెప్పడంలో త్యాగంవుంది. మీ ఆర్థికాభివృద్ధిని మేము కోరుతున్నాము. ఈ ప్రాజెక్టులు మీరు కట్టుకొనండి, మీరు కట్టుకునేవరకు మేము పూరుకుంటాము అని చెప్పేవాళ్ళు లేరు. ఆంధ్రదేశంలో రాయలసీమజిల్లాలు నిత్యము కరువుకాటకాలతో వున్నందున కొంచెం బాగుపడతాయి. మీరు మా అభివృద్ధిని హృదయపూర్వకంగా కోరితే పరీక్షకు నిలిచినవాళ్ళవుతారు. కర్నూలువిషయంలో ప్రజాభిప్రాయం ఇంకొకచోటికి అంటున్నారు. హైకోర్టుకూడా ఆ ప్రాంతాలలోనే వుండాలంటున్నారు. హైకోర్టును మేము అడగనిదే ఎందుకిస్తామంటున్నారు ? దీన్నికూడా అక్కడే పెట్టుకోండి ఈ కట్ మోషన్ నెగ్గితే రాయలసీమకుగాని ఇతరప్రాంతాలకుగాని మీమీద ఎటువంటి అనుమానాలుకలుగుతాయో ఆలోచించండి. ఇంకా $1\frac{1}{2}$ సంIIలలో High Power Commission రిపోర్టు రాబోతూందికదా. ఈ లోగా ఈ రభస ఎందుకు ? ఈ Cut motion నెగ్గితే ఆంధ్రదేశానికి ఘోరమైన అపచారం చేసినవాళ్ళవుతారు. కాబట్టి దీనిని ఉపసంహరించుకోమని కోరుతున్నాను.

Sri K. RANGA RAO :— అధ్యక్షా, సోదర శాసనసభ్యులు ఈరోజున రాష్ట్ర సమస్యను తిరిగి చర్చించడానికి పరిస్థితులు కలుగజేయడం చాలా విచారకరం. క్రొత్తగా యేర్పరచుకున్న రాష్ట్రానికి రాజధానిని నిర్ణయించుకోవడంలో రాజకీయాలు అడ్డము వచ్చాయని అందరూ అంగీకరిస్తున్నారు. అయినా కర్నూలు రాజధానిగా మొదట్లో అంగీకరించినమిత్రులు, మన ముఖ్యమంత్రిగారుకూడా కర్నూలు శాశ్వతరాజధాని కావడానికి అర్హతలేదని చెప్పికూడా తిరిగి ఇప్పుడు ఇంకా ఇక్కడ వసతులు కల్పిస్తామనడం అన్యాయం. ఎందుకీ కుతంత్రాలు ? మద్రాసులోవున్న ఆఫీసులుకూడా వెంటనే మార్చుకోడానికి వీలైన ప్రదేశాలున్నాయికదా ? శ్రీ సుబ్బారాయుడుగారు మాట్లాడుతూ దేశంలో అపఖ్యాతి పొందబోతున్నాము, దానిని ఎట్లాగయినా పరిష్కరించడానికి వీలు కల్గించాలి అంటున్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చకపోబట్టే పొట్టి శ్రీరాములుగారు బలైపోయారు. ముఖ్యపట్టణాన్ని నిర్ణయించడంలో దేశంలో తిరస్కరించబడిన కాంగ్రెసుపార్టీ ఇటువంటి దురదృష్టకరమైన పరిస్థితులను కల్గించింది. ప్రజాస్వామిక పక్షాలని ప్రజాస్వామిక వ్యతిరేకులనే సిద్ధాంతాన్ని తీసుకొచ్చారు. ఈరోజున కాంగ్రెసుతో చేతులుకలిపిన ఇతరపార్టీలు ఆనాడు ప్రజలముందు కాంగ్రెసు విధానాలను మారుస్తామన్నారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు దీనికి సంజాయిషీ చెప్పుకోవాలి. యెన్నికలలో కమ్యూనిస్టుపార్టీతో చేతులుకలిపారు. వారి సహకారంతో గెలిచారు. కాని ప్రభుత్వాన్ని యేర్పరచడానికి, రాష్ట్ర ముఖ్యపట్టణ సమస్యలు పరిష్కరించడానికి క్రొత్త దృక్పథం అనుసరించాలంటే వారు ఒప్పుకోలేరు. ఎన్నికలలో కలవడానికి ఈ ప్రజాస్వామ్యసిద్ధాంతం అడ్డురాలేదుకాబోలు. శ్రీ అక్కల కోటయ్యగారు వగైరాలతో యేర్పాటుచేసిన ప్రణాళికను మీరు ఆమోదించారు. ముఖ్య పట్టణంసమస్య వచ్చినప్పుడు గుంటూరుకు అనుకూలుణ్ణంటూ రెండవప్రక్క విశాఖపట్టణం తీర్మానం నెగ్గటానికి అంగీకరించారు వెనక పనికిరాని కాంగ్రెసు ఈ ముఖ్యపట్టణ సమస్యలో ఎందుకు కావలసి వచ్చింది? ఎందువల్ల ఆరోజున ఆ రకమైనపద్ధతి అవలంబించి ఈ సమస్యను పరిష్కారం గాకుండా అడ్డుతగిలారో తెలియపర్చాలి. రాజధాని సమస్యలో కాంగ్రెసుపార్టీకి, కమ్యూనిస్టుపార్టీకి విభేదా లెందుకురావాలి ? భూసమస్య, బంజరు భూములసమస్య ఇంకా ఇతర సమస్యలమీద మాతో ఏకీభవించేవారు అందరికీ అంగీకారయోగ్యమైన రాజధాని సమస్యమీద ఎందుకు వ్యతిరేకిస్తున్నారు. ఆంధ్రదేశం అంతా ఎంత గగ్గోలు పెడుతోందో గమనించారా ?

మన ముఖ్యమంత్రిగారు మనందరికి కాపిటల్ సమస్యే వివరించిచెప్పి, ఆ సమస్యను అసెంబ్లీకి తీసుకురాకూడదని వద్దనిచెప్పారు. ఆ విషయం వారే విచారించుకోవలసి ఉంది. ఆర్గ్యుమెంట్స్ అన్నీకూడ సంసారపక్షంలో తేల్చుకుంటాం అనిచెప్పిన వాళ్ళు కాపిటల్ సమస్యపై చేసిందేమిటి ఇంతవరకూ వచ్చినసమస్యలను చూచినతర్వాత ఒక్కసారిగా డిమాండును బలపరచడం ఎలాగ ? ఈ డిమాండును బలపరచకపోతే ప్రభుత్వం పోతుందని మీరు తిరిగి అసెంబ్లీసభ్యులుగా వస్తారా ? అని అనేకవిధాలుగా అధికారం జూపి బెదిరించడం జరుగుతున్నది. అందువల్ల ఈ కుతంత్రాలన్నిటిని ఓడించి సమస్యలను పరిష్కరించాలంటే ఈ కట్ మోషన్ను మీరంతా బలపరచాలని కోరుతున్నాను.

Sri PRAGADA KOTAIAH :— అధ్యక్షా, పెర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ సర్. ఇంతకు పూర్వం మాట్లాడిన సభ్యులు కమ్యూనిష్టుపార్టీ నాకు ఎన్నికల్లో సహాయం చేసిందని అందుచేత ఇదివరలో నేను వారితో ఏదో ఒక ఒప్పందానికి వచ్చానని చెప్పారు. ఈ విషయంలో నేను సంతకంపెట్టిన కాగితం ఏదైన తీసుకురమ్మని నేను సవాలు చేస్తున్నాను. అంధ్రదేశంలో కాంగ్రెసునాయకుల మధ్య ఏర్పడిన విభేదాల ఫలితంగా ఏర్పడిన దురదృష్టకరమైన రాజకీయ పరిస్థితుల్లో గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెసువారు కమ్యూనిస్టు పార్టీతో ఎన్నికల్లో సహకరించాలని ఏదో ఒప్పందం చేస్కున్నారు గాని కమ్యూనిస్టులకు నాకు ఎటువంటి ఒప్పందంలేదు.

Sri PILLALAMARRI VENKATESWARLU :—ఇది పెర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద రాదు. కమ్యూనిష్టుపార్టీ విధానాలు ఒప్పందాలు ఇవన్నీ చెప్పితే ఈ చర్చ ఎక్కడికి పోతుందో ఆలోచించవలసి ఉంటుందని ఈ విషయం మీదృష్టికి తీసుకువస్తున్నాను.

Sri PRAGADA KOTAIAH:- ఈశాసనసభలో నన్ను సమర్థించుకొనేవాణ్ణి నేను ఒక్కణ్ణే కనబడుతున్నాను. కమ్యూనిష్టుపార్టీలో ఎక్కువమంది ఉండడంవల్ల వారు అందరూ మాట్లాడుతారు. అలాంటి పరిస్థితులలో అధ్యక్షులవారు ప్రత్యేకంగా నేను సమాధానం చెప్పుకోడానికి అవకాశం ఇవ్వవలసి ఉందనికూడా మనవిచేసుకుంటున్నాను.

వారు ఎప్పుడెప్పు డేయే తప్పులు చేస్తున్నారో వెల్లడించడానికి పూనుకోడమువలన, వారు వ్యక్తిగతమైన ఆరోపణలకు దిగుచున్నారు.

Sri T. NAGI REDDI.— ఇక్కడ ఉపన్యాసం చేయడానికి వీలులేదని నేను Point of order చెప్పుతున్నాను. అందుచేత దయచేసి దీన్ని ఒక order క్రింద తీస్కోవాలని చెప్పుతున్నాను.

Sri M. SUBBA REDDI :—అధ్యక్షా ! తమరు మళ్ళీ ఈ రాజధానివిషయంలో ఈ కట్ మోషన్ రూపంలో విమర్శించడానికి అవకాశం ఇచ్చినందుకు ఎక్కువ చింతిస్తున్నాను.

Sri K. KRISHNA RAO :—Speaker గారు ఒక రూలింగ్ ఇస్తే దాన్నిగురించి regret చెప్పడం సభాసాంప్రదాయాలకు విరుద్ధం. అందుచేత గౌరవసభ్యునికి మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చినందుకు Speaker గారికి విచారం తెలియచేయడం సభాసాంప్రదాయాలకు వ్యతిరేకమని అధ్యక్షులవారికి మనవిచేస్తున్నాను.

Sri V. CHIDANANDAM:— అధ్యక్షా ! ఇటువంటి రూలింగ్స్ మద్రాసులో వచ్చినప్పుడు మిత్రులు వెంకటేశ్వర్లుగారు శివషణ్ముఖం పిళ్ళైగారు పక్షపాతం చూపుతున్నారనడం బాగుందా ?

Mr. SPEAKER :— గౌరవసభ్యులు నేర్చుకొన్న సభాసాంప్రదాయాలు ఇవన్న మాట ? సభ్యులకంటె నేను ఎక్కువ విచారపడుతున్నా.

Sri M. SUBBA REDDI :— నేను కొంచెం విపులంగా ఈ ఆంధ్రరాష్ట్రం ఏర్పడకముందునుండి కూడ ఈ విషయమై చెబుతూవచ్చాను. నేను కొంచెము విపులముగా చెబుతున్నాను. యీ ఆంధ్రరాష్ట్రావతరణకు ముందుకూడా యీ రాయలసీమ ప్రజలు ఆంధ్రరాష్ట్ర విభజన విషయమై ఏవిధంగా ఖేదపడుచున్నారో కొద్దిగా చెప్ప దలచుకున్నాను. మొట్టమొదటినుంచి కూడా ఆంధ్రరాష్ట్రం రాకమునుపే, 'అయ్యా ! మేము రాయలసీమవాసులము, అల్పసంఖ్యాకులుగను, సర్కారుజిల్లాలవారు అధికసంఖ్యాకులుగను శాసనసభలో వుందుము. అందువల్ల మావారు ఏ తీర్మానము పెట్టినను అది నెగ్గదు మేము యేకొర్యము చేయబూనినప్పటికిని వీలుకాదు. అనే అందోళన మొదటినుంచి వుంటూన్నదే. పై విషయము వెల్లడి చేసుకోటానికి గూడా రాయలసీమలో రెండుసభలు వున్నవి. మొదటిది "రాయలసీమ మహాసభ", రెండవది "రాయలసీమ మహాజనసభ" మొదటిది moderate గా వుంటుంది. రెండవది reactionary force. ఒక సభవారు "మాకు రాష్ట్రం అక్కరలేదు" అంటారు. రెండవ సభవారు శ్రీ బాగ్ పాక్టు ఏదో పెట్టుకున్నాము ఆమేరకు నడుచుకుందాము అంటున్నారు. అందువల్ల మాకు యిప్పుడు ఎందుకు ప్రత్యేకరాష్ట్రము కావలె అని అనుకొనేవారము. ఆ విధంగా చాలా కాలంగా ఆందోళనచేస్తున్నప్పుడు, అగస్మాత్తుగా శ్రీ పొట్టిశ్రీరాములుగారు చనిపోవడంవల్ల మేము యేమిచేయుటకు వీలులేకపోయినది. ఈ రాష్ట్రము ఏర్పడకమునుపే, భారత రాజ్యాంగ చట్టము యేర్పడునప్పుడే సర్కారువారు అధికసంఖ్యాకులుగా ఉండి మాపైన రాజ్యముకు యేలెదరని మాకు 75 వేల మంది ప్రజలకుగాను ఒక ప్రతినిధిగావుండే చట్టము

ఏర్పరచమంటే, ప్రభుత్వంవారు ఆవిధముగా మా ప్రాంతమునకు ప్రత్యేక ప్రాతినిధ్యము యిచ్చుటకు వీలులేదన్నారు. శ్రీబాగ్ పాక్టు చట్టబద్ధకమైనదిగా, చేయమంటే అగి వీలు కాదన్నారు? కాని అది gentlemen's ఎగ్రిమెంటుగా భావించబడ తుం దన్నారు. అందువల్ల దాన్నిగురించి దాన్ని మీరు ఏమాత్రము ఆందోళన చేయవలసిన అవసరము లేదని చెప్పారు. ఆవిధంగా ఇప్పుడు రాష్ట్రమేర్పడినతరువాత ఆ శ్రీబాగ్ పాక్టులో ఏమి లేదనిన్నీ, అమలులో పెట్ట నవసరము లేదనిన్నీ, ఏరుదాటకపూర్వము ఎద్రన్నా, దాటిన తరువాత వెట్టెన్నా అన్నట్లు చేస్తువున్నారు. యీ రాజధాని సమస్య, ఆ శ్రీబాగ్ ఒడంబడిక నాలుగొవ అంశముగా వున్నది. ఆ విషయము యేమిటంటే, ఆంధ్రరాష్ట్రము ఏర్పడే పక్షములో రాజధాని ఒకచోట, హైకోర్టు ఒకచోట నెలకొల్పుకోవచ్చునని, ఆ నెలకొల్పుకోవడంలో రాయలసీమ ప్రజలు ప్రథమంలో కోరుకోవచ్చునని ఆవిధముగా జరగవలసి వుంటూవున్నది. కాని పోయిన ఉమ్మడి మద్రాసురాష్ట్ర శాసనసభలో శ్రీ N. V. L. Narasimha Rao గారు ఒక ప్రశ్న వేశారు. అదేమిటి అంటే శ్రీబాగు ఒడంబడిక ఆఖరున వుభయప్రాంతాలవారు కలసి యెప్పుడైనను సదరు ఒడంబడిక మార్చుకోవచ్చునని అందువల్ల అది ఆ ఒడంబడిక ఒక వీలుగా భావించబడవలయునని, వీలుగా భావించిన రాష్ట్రము యేర్పడకమునుపే రద్దుచేసుకొని వుండవలసినదికాని రాష్ట్రము యేర్పడినతరువాత మార్చుకొనుటకు వీలులేదు. రాష్ట్రం యేర్పడిన తరువాత, ఆ శ్రీబాగ్ ఒడంబడిక అమలులోకి వచ్చింది కాబట్టి, యిప్పుడు మార్చుకో వీలులేదు కాబట్టి, గత సంవత్సరం, మే నెలలో Gokhale Hall లో యేర్పాటుచేసుకొన్న meeting లో రాజధాని రాయలసీమలో పెడదామని రాయలసీమవారందరు ఒకతీర్మానం చేసుకొన్నారు. ఆ తీర్మానం నాయకులకు తెలియజేశాము. వారంతా సంతోషపూర్వకంగా యీ రాజధాని రాయలసీమలో నెలకొల్పవలెనని అనే నిశ్చయమునకు వచ్చారు. అది నిజము. శ్రీబాగ్ ఒడంబడికను ఒప్పుకోమని అప్పుడే చెప్పుకొన్నాము. అప్పుడే సంతోషపూర్వకంగా యీ రాజధానిని కర్నూలులో పెట్టేటప్పుడు పదేపదే చెప్పాము. ఇప్పుడు యీ రాజధానిని మారుస్తామంటే, మా ప్రాంత ప్రజలు యేమంటారు? వాళ్ళు యీ రాజధానిని యే లాగున తీసుకుపోతారో చూస్తాము అనే సమస్యకు వచ్చింది. ఈ ప్రాంతప్రజల స్వభావము మీ కందరికీ తెలిసేవుంటుంది. వాళ్ళందరు చాల బాధపడుతున్నారు. అయ్యా! యిది యెక్కడి అసంభవము. వారు మమ్మలను మీరంతా శాసనసభలో యేమి చేస్తు న్నారు? వివరంగా చెప్పండి అని అంటూవున్నారు. శ్రీ సంజీవరెడ్డిగారు రాజకీయంగా సమయానుకూలంగా ప్రభుత్వము తరఫున చెప్తున్నారు. కాని అది ప్రజలందరిని బాధించదు. ప్రజలుమాత్రము మీరంతా యేమిచేస్తున్నారు? శ్రీబాగ్ ఒడంబడిక అమలులో పెట్టండి. రాజధాని మాకు కావాలి. అని చెప్తున్నారు. పోతే చాలమంగి మిత్రులు రాయలసీమ మహాసభవారిని రాయలసీమ మహాజనసభవారిని రెండుసంస్థలను యేకముచేసి, రాయలసీమ సమ్మేళనం అనే పేరుతో గత 25వ తేదీన Cuddapah లో ఒక meeting సమావేశపరచివుండినారు. కాని postpone చేసినారు. ఇప్పుడు తమరు వేరే తీర్మానం చేస్తే, యీ ప్రభుత్వమును స్థంభింపచేస్తారు అని నేను తెలియజేయవలసివస్తోంది. కాబట్టి రాజధానిని యిక్కడే నిలపాలని నేను కోరుతున్నాను.

Mr. SPEAKER :— ఈ విషయంలో అనేకసార్లు చర్చలు, వాదోపవాదాలు జరిగినవి. తమరు ఇంకా మాట్లాడుతున్నారని చెప్పి, నేను మిమ్మలను నిలుపలేదు. మాట్లాడవలసిన వారిపేర్లలో, దాదాపు పదిమంది సభ్యులువున్నారు. నేను అందరికీ అవకాశము యివ్వవలసిన అవసరము కనబడలేదు.

8th January 1954]

Sri N. V. L. NARASIMHA RAO :— ఇది చాలా ముఖ్యమైనవిషయము. కనుక నేను మనవిచేసేది యేమిటంటే ఇంతవరకు చాలాసార్లు చర్చకువచ్చింది. కాబట్టి ఇది ఆయోమయమేఅవుతుంది. Speaker గారు, ఇది ముఖ్యమైన సమస్యగనుక, యీ పదిమందికి అవకాశమివ్వమని మనవిచేస్తున్నాను.

Sri T. NAGI REDDI: — మనం ఈ దినము యెంతసేపు కూర్చోబోతున్నామో అనేవిషయం ముందు మనం తేల్చుకుంటే బాగుంటుంది యీ దినం 6½ గంటలకు ముగింపు చేస్తామని అన్నప్పుడు, 6½ గంటలలోపల యిప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా నేను, ప్రభుత్వపక్షము తరఫున ఒకరు మాట్లాడవలసిన అవసరంవుంది. ఆ తరువాత vote చేయవలసిన అవసరంకూడా వుంది. కాబట్టి దానికి voting తీసుకొని, time కూడా మాచుకోవలసినది కాబట్టి దీనిని Close చేయవలసినదిగా నేను మనవిచేస్తున్నాను.

Sri M. VENKATASUBBA REDDI :— Point of order Sir, అన్ని పార్టీలవారికి మాట్లాడుటకు అవకాశము యిచ్చారుకాని, 9 మంది సభ్యులుగల Praja - Socialist Party కి మాత్రము ప్రత్యేకమైన అవకాశం ఇవ్వలేదు. నేను సమాధానాలు యివ్వాలి కాబట్టి దయచేసి నాకుకూడ అవకాశముయివ్వమని కోరుచున్నాను.

Mr. SPEAKER :— ఇప్పుడు యిస్తున్నాను. తమరు మాట్లాడండి.

Sri M. VENKATASUBBA REDDI:—గౌరవాధ్యక్షా ! కర్నూలులో రాజధాని కట్టడాలకు సంబంధించిన సివిల్ వర్క్సు డిమాండుపై చర్చిస్తూ కాంగ్రెసు సభ్యులగు శ్రీ దశరథరామయ్యగారు 'ఈ సమస్యపై పార్టీ క్రమ శిక్షణను వుల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేయవలసినందుకు విచారిస్తున్నా' నన్నారు. కాని నేను గూడ యిదే విషయంలో మాపార్టీ నాయకుడు కామ్రేడ్ పి. వి. జి. రాజుగారి అభిప్రాయానికి విభిన్నంగా, పార్టీప్రతిపాదించిన కోత తీర్మానానికి వ్యతిరేకంగా, ప్రవర్తించవలసి వచ్చినందులకు ఏ మాత్రమూ విచారించడంలేదు. అందుకు సంతోషిస్తున్నాను. మీదు మిక్కిలి గర్విస్తున్నాను గూడా. రాజధాని సమస్య ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన సమస్య. ఆంధ్రమహాసభ ఆదినుంచీ అన్ని రాజకీయ పార్టీలకు అతీతమైన వుద్యమం. మన దౌర్భాగ్యమా అన్నట్లు రాజధానిసమస్యను అన్నిరాజకీయ పార్టీలు తమ పార్టీ ప్రాబల్యము కొరకు వినియోగించుకుని సంకుచితమైన ప్రాంతీయ దురభిమానాలను, కులతత్వాలను రెచ్చకొట్టుచున్నారు. కాబట్టి యీ సమస్యకు సంబంధించి నంతవరకు మాపార్టీ పరిమితుల నధిగమించి, గోచరిస్తున్న గగన వీధిలో ముక్కోటి ఆంధ్రులతో కూడుకున్న సర్వాంగ సుందరమైన విశాలాంధ్రను సాధించుటకై తగిన విధంగా వ్యవహరించ వలసియుంటుంది. అందుచేత యీ విషయంలో పార్టీనాయకుని ఆజ్ఞను పాటించుటకంటె విశాలాంధ్ర స్థాపనకు అనువైన విధంగా వ్యవహరించటమే ధర్మసమ్మతమని నా వుద్దేశ్యము. ఈ వుద్దేశ్యము P. V. G. రాజు గారికి సమంజసంగా వుండక పోవచ్చును గాని అఖిల ప్రజాసోషలిష్టు పార్టీ నాతో అంగీకరిస్తుందని ఆశిస్తున్నాను. తన ఆజ్ఞను ధిక్కరిస్తున్నందుకు నాపై క్రమ శిక్షణ చర్యకు కూడ శ్రీరాజుగారు పూనుకోవచ్చును. కాని యీ విషయంలో నా యభిప్రాయాలను ఆలిండియా పార్టీకి నివేదిస్తాను. డాక్టర్ రామమనోహర్ లోహియాగారి నాయకత్వాన నిర్వహించే కంట్రోలు కమీషను నాచర్య అసమర్థనీయమని నిర్ణయిస్తే ఆనాడు పార్టీనుంచి బయటకువచ్చుటకు నేను వెనుదీయను. ఈసమస్యకు సంబంధించి మా లెజిస్లేచర్

పార్టీలో చర్చించినప్పుడు జరిగిన సంఘటనలను గురించి సుశిక్షితమైన రాజకీయ సైనికుడుగా అప్పుడే బయట పెట్టదలచుకోలేదు. ఒకే పార్టీ నాయకులై యుండికూడ శ్రీ విశ్వనాథంగారు, పి. వి. జి. రాజుగారు పత్రికల కంతా ఎగబడి పరస్పర విమర్శన లతో కూడుకున్న ప్రకటనలు చేసికుంటూ ప్రవర్తించారు. అలాబాధ్యతా రహితంగా నేను ప్రవర్తింప దలచుకోలేదు. కొరియా సమస్యపై ఎంతమంది పార్టీలనుండి రాజీ నామాలు చేయలేదు? శాంతి ఉద్యమానికి సంబంధించి ఎంతమంది రాజీనామా చేయలేదు? మత ప్రాతిపదికపై భారతదేశం హిందూస్థాన్, పాకిస్థాన్‌గా విభజించపడే సందర్భములో కాంగ్రెసునుండి రాజాజీ వెలివేయబడి తిరిగి స్వీకరించబడి గవర్నరు జనరల్ పదవిలో నుంచబడలేదా? తాత్కాలిక మద్రాసులో ఆంధ్రశాసన సభ్యుల సమావేశంలో రాజ ధాని గురించి చర్చ జరిగిన సందర్భములో కర్నూలుకు వ్యతిరేకంగా విజయవాడనే రాజధానిగా సమర్థిస్తూ రాయలసీమకు ఆర్థికాభివృద్ధి అవసరమని దాన్ని సాధించుటకై చట్టబద్ధమైన రక్షణలు సాధించుటకై 45 సర్కారు శాసనసభ్యులనుండి సంతకాలు గూడ స్వీకరించానని పరిహాసాస్పదంగా నేనేమో పరస్పర వైరుధ్యంగా ప్రవర్తించినట్లు కొందరు అన్నారు. రాజధానిరావడంతో కర్నూలులో ఏర్పాటైన ఈ విద్యుద్దీపాలను, ఎలక్ట్రిక్ పంకాలను చూచినేను పుబ్బితబ్బిబ్బు కావడంలేదు. దీనిద్వారా రాయలసీమ సామాన్య ప్రజానీకానికి జరిగిందేమిటో నాకర్థం గావడంలేదు. రాజధాని యివ్వడానికి, రెండువందల సంవత్సరముల క్షామచరిత్రలో కృంగి కృశిస్తూ, ఒక్కపూటైనా గంజినీళ్లు గానక విలపించే రాయలసీమ ప్రజల ఆర్థికాభివృద్ధి చేకూర్చుటకు వలయు ప్రాజెక్టులు పరిశ్రమలు నెలకొల్పుటకు వలయు విధానాన్ని అనుసరించుటకు ఏమిసంబంధమో నాకర్థం గావటంలేదు. ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగనంతటి తీవ్రమైన కరువు సంభవించడముతో ఆకలిచావులకు గురియైన సోదర ఆంధ్రులైన రాయలసీమ ప్రజలపట్ల మీరు ప్రదర్శించే సౌభ్రాతృత్వ మిదేనా?

వెనుకబడిన ప్రాంతాల నభివృద్ధిచేసి ఆర్థిక సమానత్వాన్ని సాధించుటకు కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీలు అనుసరించే కమ్యూనిజమ్, సోషలిజమ్ నిజస్వరూప మిదేనా?

ఈ సమస్యలో ప్రతిపక్షాన్ని వ్యతిరేకిస్తే ప్రభుత్వాన్ని బలపరచినట్లే నంటు న్నారు. ఇది ప్రభుత్వాన్ని సమర్థించటంగాదు. విశాలాంధ్రకు విఘాతం కలుగకుండా ప్రస్తుతానికి తాత్కాలిక రాజధానిని కర్నూలునుండి మార్చరాదనే అంశానికి నేనువోటు చేస్తున్నానని నా అభిప్రాయం. ప్రభుత్వాన్ని ఓడించాలి! ఓడించాలి అదే ప్రస్తుతం ప్రతిపక్షం కర్తవ్యం అంటున్నారు. ప్రతిపక్షం ప్రతివిషయంలోనూ ప్రభుత్వం ఏ కార్యంతలపెట్టినా ప్రతిఘటించడమేనా? విచక్షణతో నిమిత్తంలేదా? ప్రభుత్వాన్ని ఒక విధానం విషయంలో ఓడించండి. భూమిశిస్తుకు సంబంధించిన డిమాండుపై చర్చిస్తూ భూసంస్కరణలు ప్రవేశ పెట్టని ఒక క్షణంకూడ అధికారంఉండడానికి వీలులేదని వాదించినా కోతతీర్మానాన్ని విరమించుకోలేదు. విధానాలతోనిమిత్తంలేకుండా ప్రభుత్వాన్ని సమర్థించాలనే సభ్యులు, మంత్రులు కొందరు నన్ను కలసికొని ప్రతిష్ఠంభనను నివారించ మని నన్ను బ్రతిమలాడారు. కాని భూస్వామ్యసంస్కరణలు సోషలిస్టుపార్టీయొక్క ప్రాథమికసూత్రమని ఆవిషయంలో ప్రభుత్వంతో రాజీపడటం అంటూలేదని, విధాన విషయంలో ప్రభుత్వాన్ని కూలద్రోయుటకే ప్రయత్నించాను. మిశ్రమ మంత్రివర్గ స్థాపనా ప్రయత్నంలో ఆనాడు మా నాయకుడుగానున్న శ్రీ విశ్వనాథంగారు

8th January, 1954] (Sri M. VenkataSubba Reddi)

మద్యపాన నిషేధాన్ని కనీసకార్యక్రమంలో ప్రధానాంశముగ నాయకుడు శ్రీ సంజీవ రెడ్డిగారితో ప్రతిపాదించియుండుటచే మద్యపానంపై నా రెండవ కోతతీర్మానం విరమించుకోకుండా వత్తిడిచేశాను. 65-69 ఓట్లతో నా కోతతీర్మానం వీగిపోయింది. ఆవిధంగా విధానానికి సంబంధించి యేవిషయంలోనూ ప్రభుత్వాన్ని ఓడించుటకు వెనుదీయలేదు. ఐతే యీ సివిల్ వర్క్సుకు సంబంధించిన డిమాండులో రాజధానికట్టడాలకు సంబంధించి ఒక్క రాయలసీమలో ఒక రాగిదమ్మిడీకూడ ఖర్చు పెట్టకూడదనే వాదన ప్రాంతీయభేదాలతో, కులతత్వాలతో కూడుకొనియున్నదని, అట్టివిధానం విశాలాంధ్ర స్థాపనకు విఘాతం కలిగిస్తుందని నా విశ్వాసం. అంతర్జాతీయ వాదులైన కమ్యూనిస్టులు సోషలిస్టులు అని చెప్పుకునేవారు చేయదగిన పనికాదిది. రైతు రంగా, కూలిరంగా అని లోక్‌పార్టీని స్థాపించిన రంగాగారి లోకకళ్యాణవిధానము యిదేనా ? కర్నూలులో ఉపన్యసిస్తూ, కమ్యూనిస్టునాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు కర్నూలు రాజధానిని తాము వ్యతిరేకించలేదని; P. W. D. ఆఫీసులు రాజమండ్రిలో I. L. B. ఆఫీసులు బందరులో రివిన్యూబోర్డు ఆఫీసులు బెజవాడలో, I. G. ఆఫీసులు గుంటూరులో ఈవిధంగా చిందర వందర ప్రభుత్వంతో సైన్‌బోర్డు కాపిటల్‌గా కర్నూలు వుండుటకు తాము ఎప్పటికీ వ్యతిరేకులనీ, అట్లుగాక పదికోట్లరూపాయలు కేంద్రాన్నుంచి తీసికొని పక్కాసిటీగా అభివృద్ధిచేయుటకు తాము ఎప్పుడూ అనుకూలురేనని చెప్పారు. గత అసెంబ్లీసమావేశంలోకర్నూలు రాజధాని తీర్మానంనెగ్గగానే కొందరు ప్రముఖ కమ్యూనిష్టు శాసనసభ్యులే నావద్దకువచ్చి యిక రాజధానిసమస్య లేవదీయుట సమంజసంకాదని, ప్రజలకు సంబంధించిన అనేకసమస్యలు చర్చించబడవలసిన సందర్భంలో విశాలాంధ్ర విషయం తేలేవరకు యిక రాజధానిప్రసక్తి వదలాలి అన్నారు. సంవత్సరం రెండుసంవత్సరముల కాలంలో విశాలాంధ్రనుగురించి హైపవర్ కమీషన్‌వారు నిర్ణయించవలసియున్న ఈ తరుణంలో యింతకులోపుగానే తాత్కాలిక రాజధానిని పద్నాలుగుచోట్లకు మార్పు చేయాలని అనవసరమైన, ద్వేషపూరితమైన వాతావరణాన్ని రెచ్చగొట్టే ఈ సభ్యుల ప్రవర్తన నాకేమీ అర్థంకావడంలేదు. ఏహ్యమైన మన ఈ ప్రవర్తనను చూస్తూ విశాలాంధ్ర వ్యతిరేకప్రచారం తెలంగాణా ప్రజలలో అప్పుడే ప్రారంభమైంది. అందుచేత బాధ్యతగల శాసనసభ్యులు యికనైనా విజ్ఞతతో ప్రవర్తించి కర్నూలులో రాజధాని కట్టడాలకు సంబంధించిన సివిల్ వర్క్స డిమాండుపై ప్రతిపాదించిన కోతతీర్మానాన్ని విరమించుకోవలసిందిగా నా పార్టీమిత్రులను అభ్యర్థిస్తూ తదితరులందరూకూడ ఈవిషయంలో ఏకగ్రీవమైన నిర్ణయానికి రావాలని నా విజ్ఞప్తి.

Sri V. CHIDANANDAM:— అధ్యక్షా! ఆంధ్రరాష్ట్ర రాజధాని స్థల నిర్ణయం విషయమై యింతవరకు మూడు మారులు తర్కించబడి చర్చించబడింది. ఇది నాల్గవదఫా cut-motion గా తయారైంది. ఈ మూడు తూర్లలోనూ మొట్టమొదట ఆంధ్ర సభ్యులచే అధిక మెజారిటీతో కర్నూలు నిర్ణయించబడినది. రెండవసారి తాత్కాలికము అనే పేరుతో మద్రాసు శాసనసభలో కర్నూలును నిర్ణయించిరి. ఇండియా ప్రభుత్వము తాత్కాలికమనుటచే వారు చెప్పిన పదమును ఉపయోగించకోవడమే కాని, ఖాయమైన రాజధానిని నిర్ణయించుకోవడము చేతకాక కాదు. శ్రీబాగ్ పాక్టుప్రకారము రాయలసీమలో రాజధానిగాని, హైకోర్టుగాని, శాశ్వతముగావుండటానికి ఏదోఒకటి కోరుకోనేహక్కు ఆజిల్లాలవారికి వుందని, మద్రాసులో సభచేసి పోయినసారితీర్మానించి చెప్పుకున్నాము. ఇప్పుడుగూడాచెబుతున్నాము. అయితే

మనము విశాలాంధ్రవచ్చి హైదరాబాదుకు పోవలసినదేగాని, కర్నూలునుంచి వేరే చోటుకు యీరాజధాని పోగూడదు. మద్రాసులో యిటీవలజరిగిన ఎన్నికలకు పూర్వము 16, 17 లక్షలు ఖర్చుపెట్టి ఒక ఎసెంబ్లీహాలున్ను, ఒకహాస్టలున్ను కట్టించి మన అరవసోదరులకు విడిచిపెట్టివచ్చాము. ఇప్పుడు గుంటూరు విజయవాడ, కాకినాడ, బందరు, వాల్తేరు మొదలగుపట్టణాలలో ఎన్నోకోర్టులు, ఆఫీసులు, ఆసుపత్రులువున్నవి. వాటికి ఎన్నోకోట్లు రూపాయలు ఖర్చుఅయినవి. మద్రాసులో మన ప్రభుత్వకార్యాలయాలకోసం ఎంతో డబ్బు అద్దెలక్రింద ఖర్చుపెట్టుతున్నాము. ఆవిధంగా ఖర్చుపెట్టకుండా, ఆ ఆఫీసులన్నియు ఈ ప్రదేశాలకు తరలించితే మన ప్రభుత్వానికి రాగిదమ్మిడి అద్దెకుగాను ఖర్చుచేయటము తప్పిపోతుంది. అందువల్ల ఆ కార్యాలయాలను యిక్కడికి తరలించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇప్పుడు కృష్ణానదిమీద ఒక Rugulator bridge కట్టాలంటే 250 లక్షలు ఖర్చుచేయవలసియున్నది. జరగవలసినపనులు ఎన్నో జరిగితీరాలి. మేము అందులకు ఆక్షేపణలు తెల్పలేదు. రాజధానిలో భవన నిర్మాణసందర్భములో ఒక Cut motion ద్వారా రాజధానినగరము విషయము నిర్ణయించాలని మన మిత్రులలో కొంతమంది అభిప్రాయపడడం చాలా శోచనీయము. ఈ విధంగా భవన నిర్మాణాలను అడ్డుతగలడము ఎసెంబ్లీ కార్యక్రమము జరుగకుండా చేయడమనేది ఒక నిర్హేతుకవాదన అని అంటాను. వారికిది ఎందుకు కన్నెర్రఅయినదో తెలియదు, తెలంగాణా ప్రజలున్ను, మైసూరులోని తెలుగు ప్రాంతాలవారున్ను మనముచేసే యీపనులుచూచి మనపై అనుమానపడుచున్నారు. విశాలాంధ్రస్థాపనకు మన చర్యలు ఆభ్యంతరకరమైనవి. K. L. P. వారికి విశాలాంధ్ర యిష్టములేదు. లేకపోతే గుంటూరు 2 వ రాజధానిగా వుంటుందని రంగాగారు చెప్పవుండరు. ఇతర ఆంధ్రమిత్రులు మనలనుగూర్చి అనుమానించకుండునట్లు మనము ప్రవర్తించవలెను.

This cut motion is unjust.........

We don't threaten anybody. When we go to Hyderabad, all these bnildings can be used for regional offices. I therefore request my hon. Friends to oppose the cut motion and pass the Demand. (Laughter from Opposition Benches) You may laugh. You will be laughing, and it is a habit for you. I hope you will never commit that mistake.

Some of my friends who spoke previously were referring to Mr. Justice Wanchoo's Report. I request them to go through the same, Mr. Justice Wanchoo's Report, wherein Mr. Justice Wanchoo said that if the Sree Bagh Pact was not honoured, there would be lot of dis-satisfaction in Andhra Desa particularly in Rayalaseema. I therefore request my hon. Friends through you, Sir, not to press the cut motion and to pass the Demand.

Sri N. V. L. NARASIMHA RAO :— అధ్యక్షా! నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు అభివందనాలు. ఆంధ్రరాష్ట్రం ఎంత హఠాత్తుగావచ్చిందో ఈకర్నూలు రాజధానికూడా అంత హఠాత్తుగా వచ్చింది. మొట్టమొదట మనసభ మద్రాసులో జరిగినప్పుడు మేము రాష్ట్రానికి క్యాపిటలు వరించేము అన్నప్పుడు ఈభాగ్యనిర్ధరించ.

8th January 1954]   (Sri N. V. L. Narasimha Rao)

లేరేమో, పెద్దపెళ్ళాం వారు భరించలేరనుకున్నాము. మద్రాసు మహాసభలో జరిగినప్పుడు ప్రకాశంగారు తాత్కాలికముగా కర్నూలు తరువాత హైదరాబాదు అన్నారు. తాత్కాలికముగా అయినా కర్నూలుమాత్రం నెగ్గుతుందా గుంటూరువాళ్ళను బలము గలవాళ్ళను డబ్బుగలవాళ్ళను అని యెంచేము. కాని ఆరోజు జరిగింది సంజీవరెడ్డిగారు ఉన్నారని మాకు తెలియదు. ప్రకాశంపంతులుగారిని నమ్ముకొని వచ్చేము. పదిమంది తటస్థులుగా ఉండిపోయేరు. దాదాపు ఆయనే నెగ్గేడు. సరే బాగుంది అనుకున్నాము. మళ్ళీ కర్నూలువచ్చేక యీ యుద్ధం ప్రారంభంఅయింది. మొట్టమొదట శ్రీబాగుప్యాక్టు కాదు, ఏమీకాదు హిస్టరికాదు, జాగ్రఫీకాదు అన్నారు. శ్రీబాగు ప్యాక్టులేదన్నారు. అందుచేత మళ్ళీ గవర్నరుస్పీచి వచ్చేసరికి ఏదోవిధముగా దూరదామని ప్రవేశించాము. చాలా మహామాయలోపడ్డాము. బైటఉంటే ఒకటి సభలో ఇంకొకమాటగా ఏర్పడింది. ఈవరకి గుంటూరు చేరుకొన్నాము. కర్నూలులోనేకాదు గుంటూరులోకూడా గాడిదలు ఉన్నాయిఅంటున్నాము. గవర్నరు స్పీచితరువాత కర్నూలు అన్నాము. సంజీవరెడ్డిగారి వ్యామోహం, మాయలోపడ్డాము. అయితే ప్రకాశంపంతులుగారుమాత్రం మైలురాళ్ళలాగ ఒక్కొక్క స్టేటుమెంటు చేస్తున్నారు. ఆయన గుంటూరువాడే. గుంటూరంటే అభిమానం ఉన్నవాడే. నామీదకూడా అభిమానం ఉన్నవాడే. నన్ను ఎప్పుడు చూచినా 'గుంటూరు' అంటాడు. అయితే Blood is thicker than water అన్నట్లుగా విశ్వనాథంగారిని చూచినపుడు విశాఖపట్నం అంటాడు. ప్రకాశంగారి స్టేటుమెంటు బాగులేదంటాము. కాని ఎందుకోగాని ఒకవిధమైన మహామాయలో పడ్డాము. సంజీవరెడ్డిగారు వైజాగుఅన్నారు. సముద్రంలోపారవేశారు. మళ్ళీకర్నూలు అన్నాడు. ఆయన మహామాయ అందుచేత నమ్మడంలేదు. ఆయన గెస్టుహౌసు కడతానంటే ఇక్కడ గాడిదలుఉన్నాయి గెస్టుహౌసు ఎందుకని అనుకుంటున్నాను. దశరథ రామయ్యగారు చెప్పినట్లు కాపిటలు ఒకచోటని ఇంకా నిర్ణయంకాలేదు. గెస్టులు లేరుకాబట్టి గెస్టుహౌసులేకపోయినా అంత తొందరలేదు టెంటులు తీసివేసి ఇళ్ళు కడితే చాలును అని ఇప్పటికీ అంటున్నారు కొందరు.

ప్రకాశంగారు స్టేటుమెంటుచేస్తే ఎవరూనమ్మరు. అయితే ఆయనని నమ్ముతాము గాని ఆయన స్టేటుమెంటులు నమ్మము అనడంలో అర్థంలేదు. మేము వారి శిష్యులము. మేము ఏవిధముగాఅయినా ఒప్పుకొనడానికి సిద్ధముగాఉన్నాము. అసలు గుంటూరు బెజవాడ ఎందుకుపెట్టలేదు. ఇది అర్థంకావడంలేదు. వెనుకటికి ఒకసారి మాలోమే మనుకొన్నాము ఆంధ్రరాష్ట్రంవస్తే మన ఆంధ్రమహాసభ ఏమౌతుందని. దాని అవసరం మరి లేదుకదా మనచందాలు, భోజనాలు పోతవికాబట్టి రాష్ట్రంవద్దు అని తీర్మానము చేసుకున్నాము. అదేవిధముగా మా గుంటూరువద్దు మేము డబ్బుగలవారము లక్ష రెండు లక్షలుతీసికొని రాగలము కాపిటలుపోయినాసరే అన్నాము. క్యాపిటలు ఇక్కడకావలెనని అడిగాము. అసాధ్యంలేనప్పుడు Contracts ఏమైనాఇస్తారా లేక agitation లేవతియ్యమన్నారా అంటున్నారు. యీ ముసలాయన కావాలని నేను చెబుతున్నాను. మనది నిర్భాగ్యదేశము. ఆయనను నిలబెట్టుకోలేకపోయినాము. సరే ఇప్పుడు వచ్చేడు ఉంటాడు. యీ ముసలాడిని ఎలాగైనా నిలుపుకోవాలి.

ఈమోషను ప్యాసుచేసి కటుమోషనును క్రోసివెయ్యాలి. గుంటూరువిజయవాడకు యీ కటుమోషనుకు సంబంధములేదు.

ఆ Cut motion లో By Rs. 100 తగ్గించాలని మాత్రమే వుంటుంది. అంటే ఈ ఖర్చుకై కేటాయించ బడిన మొత్తంలో 100 రూపాయలు మాత్రం తగ్గించాలని అంతేగాని ఈ Cut motion కు, గుంటూరు విజయవాడకు ఈ రాజధానిని మార్చడానికి ఏమీ సంబంధంలేదు. అందుచేత ఇప్పుడు ఈ Cut motion పై చర్చజరిగినంత మాత్రాన శాశ్వత రాజధాని నిర్ణయం మాత్రం జరగదు. అందువల్ల ఇపుడు ఈ విషయమై ఒక ఒప్పందానికి రావలసి వున్నది. ఈ విషయంలో దశరథరామయ్య గారిచ్చిన తీర్మానంతో నేను అంగీకరించుచున్నాను. సంజీవరెడ్డి గారు, పంతులుగారు ఈవిషయమై అనేక Speech లు చేశారు. Point of order లు చేశారు. కాని దీనిలో ఏమీ Point కనిపించలేదు. ఈ విషయమై ఇంతచర్చ జరపనవసరంలేదు. ఇది గుంటూరు విజయవాడకు రాజధాని మార్చాలనే సమస్యకు సంబంధించినదికాదు. కాబట్టి దానిని గురించి చర్చించకుండా వుండడం మంచిది.

Sri T. NAGI REDDI :-అధ్యక్షా! ఈనాడు ఈ Permanent capital విషయమై మనం నిర్ణయం చేయవలసి వున్నది. ఇందాకా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ దీనిపై discuss చేయవద్దు, ఈ రోజున సభలోకి Capital విషయం తీసుకురావద్దు, మళ్ళా వచ్చే సమావేశంలో దీనికి non-official day రోజున చర్చకు అవకాశం యిస్తాము అన్నారు. సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ ఈ cut-mo'ion ఖర్చుకు సంబంధించినది అవుతుంది గాని capital ఎక్కడ పెట్టాలనే విషయమునకు సంబంధించినది అవదు, అందుచేత దీనిపై అసలు చర్చ అవసరంలేదు. ఇది ఏటేటా వచ్చే బడ్జెట్ ఖర్చును గురించి మాత్రమే చర్చించవలసి యుంటుంది కాని capital విషయం మాత్రం చర్చించడానికి వీలుండదు అన్నారు. తాత్కాలికంగా ఇక్కడ రాజధాని పెట్టామంటూ ఇక్కడపనులకు ఈ బడ్జెట్ డిమాండులో ఇంత పెద్ద మొత్తమును కేటాయించారు. శాశ్వత రాజధాని విషయం ఎత్తకుండా ఇచ్చట buldings కట్టుటకుగాను ఈ డిమాండ్ లో చాలా పెద్ద మొత్తం కేటాయించబడింది. ఈ డబ్బును ఇచ్చట ఖర్చుపెట్టినట్లయితే అనవసరమైపోతుంది. ఈ డబ్బును Permanent Capital నిర్ణయించుకొని అక్కడ వినియోగించడం సక్రమమైన పద్ధతి అని చెప్తున్నాను. ఇక్కడ Buildings నిమిత్తమై 5 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టుటకు అంచనా వేయబడింది. అందుచేత ఇక్కడ buildings కట్టకుండా Permanent Capital స్థల నిర్ణయం జరిగిన తరువాత ఈడబ్బును ఖర్చుపెట్టవలసి యుంటుంది. ముందు Permanent Capital స్థల నిర్ణయం జరిగితీరాలి. ఈ Permanent Capital ఇపుడే, మరల తిరిగి రాకుండా నిర్ణయం చేయబడాలి. ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుగారు ఈ విషయమై వచ్చే సమావేశంలో non-official day ఇచ్చి ఆరోజున Permanent Capital decide చేద్దామని అన్నారు. క్రితం సమావేశంలో కూడా ఇలాగే non-official day యిస్తామన్నారు, యిచ్చారు. ఆ రోజున వారు 3, 4 ప్రకటనలు చేశారు, ఈమధ్య మంత్రివర్గంలోని కొంతమంది పత్రికలలో ఈ విషయమై ప్రకటనలు చేశారు. ఒక ప్రకటనకు మరొక ప్రకటనకు సంబంధంలేదు. ఈ విషయమై క్రిందటి సమావేశంలో రాద్ధాంత సిద్ధాంతాలు జరిగాయి. అందుచేత యీ అవకాశాన్ని పురస్కరించుకొని ఈ Permanent capital సమస్యను చర్చించి పరిష్కరించాలి. ఈ సమస్యపై తిరిగి రాద్ధాంతాలకు తావివ్వకుండా వెంటనే పరిష్కరించినట్లైతే బాగా ఉంటుందని నా అభిప్రాయం. ముఖ్యమంత్రిగారు ఇందాకా ఈ రాజధాని సమస్యకైనా విసుగుండాలి, లేకపోతే మనకైనా విసుగుండాలి, అన్నారు,

అందువల్లనే ఈ సమస్యను తిరిగి ఈసభలోరాకుండా పరిష్కరించాలి. ఈనాడు దీనిని పరిష్కరించినట్లైతే ఈ సమస్య మరల మనను విసిగించదు. వారు ఒక ప్రక్క ఈ సమస్య మీద చాలా రాద్ధాంతసిద్ధాంతములు జరిగాయి అంటూ, ఈ సమస్యను ఇప్పుడు ఇక్కడకు తీసుకురావద్దు, వచ్చే సమావేశంలో దీనిని పరిష్కరించుటకు గాను ఒక non-official day యిస్తాము అని చెప్పారు. క్రిందటి సమావేశంలో అలాగేఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన ప్రకారం non-official day యివ్వడం జరిగింది. సరే non-official day రోజున దీనిని చర్చించడానికిఅంగీకరించాం. కాని ఆరోజున ఒకప్రకటనచేశారు.' మళ్ళీ ఆప్రకటన మసిఆరకుండానే ఇంకొకప్రకటనచేశారు. అలాగ 3 ప్రకటనలు చేశారు. మొదటప్రకటన non - official day రోజున ఏతీర్మానమునకు ప్రవేశపెట్టాలా అనేసమస్య గురించి చేయబడినది. non-official day రోజున ప్రవేశపెట్టడానికి వచ్చిన అన్ని తీర్మానములను బాలట్ వేయడం జరిగిందని, ఆ బాలట్‌లో కాంగ్రెసు పార్టీ తరఫున లక్ష్మణదాసుగారు యిచ్చిన తీర్మానం వచ్చిందనీ, దానిలో 1956 ఏప్రిల్ నాటికి ఇక్కడినుండి రాజధానిని విశాఖపట్టణమునకు మార్చాలని వుందనీ ప్రకటించారు. ఆ ప్రకటన మసి ఆరకుండానే మరల 1956 ఏప్రిల్‌కు కాకుండా, 1955 October నెలకే యీ రాజధాని విశాఖపట్టణమునకు మారాలని ఒక ప్రకటన వచ్చింది. యీ ప్రకటనలకు ముందుగా వారుచేసిన ప్రకటనలో 1953 April 1 వ తేదీకి, అనగా విశాలాంధ్ర అప్పటికే రాక హైద్రాబాద్ విశాలాంధ్రకు రాజధాని కాకపోతే ఈ రాజధాని విశాఖపట్టణమునకో గుంటూరు - విజయవాడకో అప్పటి పరిస్థితులనుబట్టి మారవలయునని యున్నది. వారు ప్రకటనల మీద ప్రకటనలు చేశారు. ఒక ప్రకటనకు, ఇంకొక ప్రకటనకు సంబంధంలేదు. చివరకు non - official day నాడు · ఆ తీర్మానముకు చాలా సవరణలు వస్తే, ఆ సవరణ లన్నిటిలోనూ విశాఖపట్టణమునకు సంబంధించి, కొంచెం కాలం తేడావున్న సవరణ ముందుగా ప్రవేశపెట్టి దానిని ఓటింగుకు పెడితే అది నెగ్గిందని చెప్పి అసలు తీర్మానం నెగ్గిందని చెప్పారు. క్షణ క్షణమునకు మార్పులు చేస్తూ ఈ విషయమై ప్రకటనలమీద ప్రకటనలు చేయడంవల్ల దేశంలో రాజకీయ ప్రతిష్టంభనకు దారితీస్తుంది. అందుచేత ఏమాత్రం కాలహరణం చేయకుండా యీ సమస్యా పరిష్కారానికి పూను కోవాలి. ఈనాడు అవకాశం వచ్చింది కాబట్టి యీనాడే దీనిని పరిష్కరించాలి. ఈ విషయంలో కమ్యూనిష్టు పార్టీ నాటినుంచి నేటివరకు ఒకటే నిర్ణయంలో వుంది. కమ్యూనిష్టు పార్టీ మొదటినుంచీ గుంటూరు - విజయవాడలోనే రాజధాని వుండాలి అనే దృక్పథం తోనే వున్నది. ఒకరు మొదటినుంచీ గుంటూరు విజయవాడలలో రాజధాని కావాలంటో ఆ విషయంలో కమ్యూనిష్టులతో ఏకీభవిస్తూ యీనాడు యీసమస్య గురించి చర్చించడానికి అవకాశంలేదు, ఇపుడు బడ్జెట్ డిమాండ్‌ను పాస్‌చేయ డానికి మాత్రమే వీలుంటుందనీ, కమ్యూనిష్టులు యీ విషయంలో తప్పుదోవ త్రొక్కుతున్నా రనీ అన్నారు. వారు చాలా జాగ్రత్తగా మాట్లాడుతారు. వారు ప్రిగడ కోటయ్యగారు. వారు రాజధాని గుంటూరు - విజయవాడలకు మార్చాలనే విషయంలో రహస్యంగా కమ్యూనిష్టులతో చేతులు కలిపి నపుడు పాపం వారికి తెలీదా అని నాప్రశ్న. ఈ నాడు వారు రాజధాని సమస్యను చర్చించడమేమంచిది కాదంటున్నారు. వారు యీ విధంగా చెప్పడానికి కారణమేమిటి ? వీరు యీ విధంగా నడుచుకోవడం బాగాలేదు. వీరు యీవిధంగా నడుచుకోవడానికి కారణం నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. యీ రాజధానివిషయంలో M, Venkatasubba Reddi గారు, వారంతా రాజధాని

రాయలసీమలోనే వుండాలని అంటున్నారు. వారి పార్టీ నాయకులు మాత్రం కర్నూలులో రాజధానికి వ్యతిరేకంగా గుంటూరు - విజయవాడలో రాజధాని కావాలంటున్నారు. Sri Subbareddi గారు కూడా యీ విషయంలో ఖచ్చితంగా నిర్ణయం లేక మార్చు కున్నారు. వీరందరిలోకి శ్రీ చల్లా సుబ్బారాయుడుగారు మాత్రం వారినిర్ణయమును మార్చుకుండా ఆనాటినుంచి నేటివరకూ ఒకేనిర్ణయంతో వున్నారు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు చెప్పినమాటపై నిలబడినాడు. కర్నూలే రాజధాని గాని, అటు waltair కాదు, ఇటు విజయవాడ కాదని చెప్పినమాటమీద నిలబడి నందుకు హర్షిస్తున్నాను. వారిని తప్పకుండా అభినందిస్తున్నాను. అటువంటి అభినందన వారికి ఇవ్వగలను. కాని మాటలు మాత్రము చాలా గొప్పగా చెప్పి, సమయం వచ్చి నప్పుడు, మాటలు తప్పేటటువంటివారి చరిత్ర చాలా కలుషితము, కళంకము అయి ఉంటుంది, అనే విషయము జ్ఞాపకము ఉంచుకోమ్మని వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పకుండా వారు జ్ఞప్తి ఉంచుకొంటారని నేను అనుకొంటాను.

ఇకపోతే బిల్డింగుల విషయమై సంజీవరెడ్డిగారు చాలా గట్టిగా చెప్పారు. ఇప్పుడున్నవి చాలా చిన్న buildings అనీ, వీటిలో ఉండి పనిచేసుకొనుట అందరికి చాలా కష్టంగా ఉన్నదని చెప్పారు. నిజమే, కష్టంగా ఉన్న విషయము మాకుకూడ తెలుసు. తొడలమీద కాగితాలు పెట్టుకొని వ్రాసుకోవలసి వస్తున్నదనికూడ నాకు తెలుసు. దాన్ని బయటపెట్టాలనే నాఅభిప్రాయము. కాని అస్థళనిర్ణయం చేయకముందు ఏది ఎక్కడ ఉండవలెను అనే నిశ్చితాభిప్రాయానికి రాకముందు, ఈ విధముగా temparory కట్టడాలకని ఖర్చుపెట్టడం ఎందుకంటున్నాను, అందరు ఈ విషయములో ఏకగ్రీవంగా ఒక నిశ్చయానికివచ్చి, Capital ఎక్కడ హైకోర్టు ఎక్కడ. అని నిర్ణ యించుకొని, ఇక్కడ హైకోర్టుకు కావలసినటువంటి కట్టడాలను, Permanent కట్ట డాలనే కట్టుదాము, Temporary కట్టడాలెందుకు హైకోర్టు సిబ్బందికి కావలసినటు వంటి ఇళ్ళుకూడ permanent గా కట్టుకొందాము. ఇక రెండు సంవత్సరముల తరువాత Capital ను మారుస్తామని మీరే అంటున్నారు. అలాంటప్పుడు, ఈ బిల్డిం గులు ఇప్పుడు కట్టడమెందుకంటున్నాను?

Sri S. NARAYANAPPA :— నాగిరెడ్డిగారు అనంతపురంలో హైకోర్టు పెట్టుదామని వాగ్దానాలుచేశారు. మరల ఇపుడు కర్నూలని అంటున్నారు.

Sri T. NAGI REDDI:- అవును. అనంతపురమని చెప్పినమాట వాస్తవమే ! కర్నూలులో హైకోర్టు ఉండవలెనని అనంతపురం ప్రజలేచెప్పారు. వారిఅభిప్రాయాన్ని కనుక్కొనే చెపుతున్నాను. మొన్న అనంతపురంలో నేను ఉపన్యాసం చేసినప్పుడు, ఎన్ని వేలమంది నా ఉపన్యాసాన్ని విన్నారో, ఎన్ని వేలమంది నా సలహాను హర్షించారో నారాయణప్పగారికి తెలియకపోవచ్చు, వారు అప్పుడు అక్కడ ఉండలేదు. ఆ సంగతి తెలుసుకోమ్మని నారాయణప్ప గారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

కాబట్టి ఇప్పుడున్నటువంటి సమస్య ఏమిటంటే, మీరు ఫలానాదానికని నిశ్చ యించి permanent buildings కడతామంటే మా అభ్యంతరంలేదు. లేక కర్నూలు పట్టణాన్ని అభివృద్ధి పరుస్తామంటే మాకు అభ్యంతరంలేదు.ఇక్కడ Drainage Schemes ప్రారంభిస్తామని చెప్తుంటే, ఒప్పుకొంటాను, నీటి సరఫరాపని ప్రారంభిస్తామనంటె

8th January 1954] (Sri T. Nagi Reddi)

ఒప్పుకొంటాము, కాని కర్నూలు అభివృద్ధి అనేపేరుపెట్టి, తాత్కాలిక రాజధాని పేరుతో, యీ విధంగా ఖర్చుపెట్టడం సబబుగాదు. హైకోర్టు ఎక్కడ ఉంటుందో ఇంతవరకు ఎవరుచెప్పలేరు. ఎవరికి తెలియదుకూడ. అది ఆఖరు క్షణంలో వాల్తేరుకే పోతుందో లేక మద్రాసులోనే ఉంటుందో తెలియదు. కర్నూలు తీర్మానం ఏ విధంగా అయితే మద్రాసులో కడపటిఅర్థరాత్రి బయటికి వచ్చిందో, అదేవిధంగా దీనితీర్మానముకూడ రావచ్చు. దీన్ని ఇంతరహస్యంగా ఎందుకు ఉంచుకోవడం! రహస్య సమాలోచనలు జరుపుకొని, యీ విషయాలమీద ప్రజలకు తమ అభిప్రాయాలను చెప్పకుండావుంటే యీ పద్ధతి సవ్యంకాదని యీ నాడు వారికి సూటిగా చెప్పుచున్నాను.

తరువాత కమ్యూనిష్టులతో కలిస్తే చాలాప్రమాదకరమని, వారికొక principle లేదని ఏమేమో చెప్పారు. కాని మేము యీవిషయములో మొదటనుండి ఒకేమాటమీద, ఒకే అభిప్రాయంమీద, ఒకే principle మీదనే ఉన్నామనిచెప్పుచున్నాను. మొదటనుంచిగూడ మేము విజయవాడే Capital కావాలని చెప్పుతున్నాము. యీఅభిప్రాయముగలవారు ఎవరైనాసరే మాతోచేతులుకలిపితే, మేముచేతులు కలుపుతాము, విజయవాడ కావాలనేవారు ఎవరైనాసరే యీ విషయములో మాతోచేతులు కలిపితేమాకు అభ్యంతరంలేదు. మేముకూడ చేతులుకలుపుతాము. యీ కార్యక్రమంలో మేము సహకరిస్తామని చెప్పి, తరువాత కాదని చెప్పడం ధూర్తుల లక్షణము అవుతుంది, సజ్జనునియొక్క లక్షణముకాదు. మేము ఒకేమాటమీద నిలబడ్డాము. అంతేకాని ఏదో రాజకీయ ప్రతిష్టంభన తప్పించుకోడానికి చెప్పినమాట తప్పించుకోవడంలేదు.

తరువాత కమ్యూనిష్టులసంగతి మాట్లాడుతూ వారితో చేతులు కలపడంవల్ల ఏమేమో అయిపోతుందని భయభ్రాంతులు వెల్లడిచేస్తూ మిత్రులు ప్రగడ కోటయ్యగారు మాట్లాడారు. యీ సందర్భమున ఒకసంగతి చెప్పుచున్నాను. వారికి ఎన్నికలసమయంలోనే కమ్యూనిష్టుల సహకారం కావలసివచ్చింది. అప్పుడు వారు, కమ్యూనిష్టుపార్టీవారు కలిసి పెట్టినటువంటి General meeting లో, అప్పుడు మా సహకారము అవసరమైంది. యీ నాడు అవసరంలేకపోయింది. ఇదంతా నేనుఎందుకుచెప్పాలి. ఆయనకుతెలిసిందే. ఆ ప్రాంతములో మీరుమేము కలిసి పనిచేసింది ప్రజానీకానికి తెలియకపోలేదు. కనుక చెప్పినమాటమీద నిలబడనటువంటి ప్రమాదకరమైన యీ మార్గమును అనుసరించడంమాత్రము మంచిదికాదని చెప్పుచున్నాను. ఎక్కడ మెరకగావుంటే అక్కడ సర్దుకోవడం మాపద్ధతికాదు. అది ప్రగడ కోటయ్యగారిపద్ధతి. ఆనాడు వాల్తేరు మెరకగాకన్పించింది. అందుకు దాన్ని హృదయపూర్వకంగా ప్రతిపాదిస్తున్నానని అన్నారు. అదినిష్ప్రయోజనంఅయిపోయింది. మెత్తగాఉంటేచోట పోకూడదనికాదు. ఖచ్చితంగా చెప్పవలసినటువంటి విషయము. అయితే ఒకే మాటపైన నిలువమని చెప్పుతున్నాను. మేము చెప్పినటువంటిదే చెప్పాము. మెతకగా ఉన్నచోటకు జారేది మాపనికాదు. అది భావ్యంకాదు. కనుక దాన్ని సవరించుకొమ్మని కోరుతున్నాను.

తరువాత నరసింహారావుగారు చేసినటువంటి ఉపన్యాసములో, ఇక్కడ గాడిదలు, పందులుఉంటే, గుంటూరులో లేవా అనిచెప్పారు. ఇక్కడఉన్నవి అక్కడలేవని అక్కడఉన్నవి ఇక్కడలేవనేదిగాదుసమస్య. ఆసమస్యను పరిష్కరించనవసరంలేదు. ఒకరికి ఒకపట్టణం మంచిదైతే, ఇంకొకరికి ఇంకొకపట్టణం మంచిదికావచ్చు. ఒక్కొక్కపట్టణానికి కొన్నికొన్ని లక్షణాలు ఉండవచ్చు. ప్రతిపట్టణాన్ని అభివృద్ధిపరచవలసిందే.

అయితే, ఏ పట్టణములో పెడితే బాగుంటుంది. ఎక్కడ ఏ అభివృద్ధి కావలసి యుంటుంది. ఎక్కడ పెడితే అభివృద్ధి అవుతుంది. అనేటటువంటివిగి ఆలోచించవలసి యుంటుంది. ఇక్కడ ఒకదానికున్న అనుకూల పరిస్థితులు మరొకచోట లేకపోవచ్చు. కనుక ఆవిధంగా చేయాలని కోరుతున్నాము.

అందుచేత, ఇక్కడ ఉన్నటువంటి Cut-motions గురించి ఏలాంటి Motive-attribute చేయవలసిన అవసరంలేదు. మేము పెడుతున్నటువంటి Cut-motions లో అసెంబ్లీ కట్టవద్దని, Secretariat నిర్మాణం వద్దని, ఇక్కడ ఇకముందు మనం ఉపయోగించకపోయేటటువంటివిమాత్రము వద్దని హైకోర్టుకు అవసరమైనటువంటి buildings, permanent గా ఉండగలిగేటటువంటివే కట్టవలసిందని చెప్పుతున్నవి.

తక్షణం పరిష్కరించవలసిన సమస్య మనముంగున్నది. ఈ సమస్య పరిష్కరించేందుకు అవసరమైన విధానం అనుసరించడం చాలా ప్రధానమని నేనంటున్నాను. కట్టకడపట ఒక విషయం మాత్రం చెప్పాలి. మొన్న పత్రికలలో కాంగ్రెస్ Legislature పార్టీ తీర్మానం పడింది. ఆ తీర్మానం చేసిన సమయం, చేసినపద్ధతి చూస్తే ఏవిధంగానైనా సరే ఈనాడు ప్రతి motion నెగ్గించుకొనుటకు పడే తాపత్రయం కనిపించుచున్నది. సంజీవరెడ్డిగారు ఒకటే చెప్పారు వారు మొదటినుంచీ ఒకటే చెప్పుచున్నారు. కాని అది సక్రమమైనదా కాదా అనే దృష్టిలో చూస్తే ప్రజాస్వామికం అని పేరుపెట్టి ఎన్నికలలో గెలిచారు. ఏర్పాటుచేసిన ప్రభుత్వం కూలిపోయినతరువాత, కాంగ్రెస్‌పార్టీకన్న పెద్దపార్టీ ఉన్నా, అది కమ్యూనిష్టుపార్టీ ఐనంతమాత్రంచేత ప్రభుత్వం ఏర్పరచకూడదని చట్టంలో వ్రాసిపెట్టి ఉన్నదా ? కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి రాకూడదని చట్టనిబంధన ఉంటే కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలలో పాల్గొనవలసిన అవసరం ఏముంది ? ఒకచట్టం చేశాం. అది ప్రజాస్వామికచట్టం. ఆచట్టం ప్రకారం మిమ్మల్ని ఎన్నుకుంటే ప్రజలు మీరు, మమ్మల్ని ఎన్నుకుంటే మేము ప్రభుత్వం ఏర్పాటుచెయ్యాలన్న మిత్రులే ఇంత గాభరాపడితే ప్రయోజనం ఏమిటి ? ఎన్నికలని భయపెట్టి, President rule వస్తుందని పేరుపెట్టి, ఎన్నికలు వస్తే ఎన్నోలక్షల రూపాయిలు ఖర్చుపెట్టాలనే తాపత్రయం ప్రజలకు కల్గజేసి, మమ్మల్ని ఓడగొడితే ప్రెసిడెంటు rule వస్తుందనీ లేకపోతే కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందనీ యీనాడు M. L. A లను బెదరించి, ప్రజాస్వామికం ఈ రీతిగా నడుపుచున్నారు. ప్రజల అభిప్రాయం ప్రజాస్వామిక పద్ధతులలో తెలుసుకోవాలి అని advisory board లువేసిన రోజులు వెళ్ళాయి. ఇది ప్రజాస్వామికమా ? యీరోజు జరిపిన కార్యక్రమం అపవిత్రమైన కార్యక్రమం. అది ప్రజాస్వామిక విరుద్ధం. ఇక్కడఉన్నవారికి ప్రజాస్వామికం మీద నమ్మకం ఉన్నా వారికి తెలియకపోలేదు. ఇట్టి అపవిత్రమైనది చెయ్యాలని ప్రయత్నం చేస్తున్నారే ! అది మంచిదికాదు. అది సాగదు. యీ మంత్రివర్గం వచ్చి రెండు నెలలైనది. పొరపాటు. మూడునెలలైనది. యీ మూడు నెలలలో క్రొత్తక్రొత్తరూపాలు పొందింది. యీ మంత్రివర్గం ఓడిపోయినంతమాత్రాన, ఇంకో మంత్రివర్గం వచ్చుటకు వీలులేదని చెప్పడం పొరపాటు. 48 మంది యున్న మీరే ఒక మంత్రివర్గం స్థాపించుటకు వీలుపడితే మేము 49 మంది అనవచ్చును. బహుశః మేము చేర్చుకుంటే చేరతారేమో కాని నాలుగణాలిచ్చినవారిని చేర్చుకోము, అందువల్ల మాకుచేరరు. ఒక కార్యక్రమానికి కట్టుబడి ఆకార్యక్రమాన్ని ఆచరణలోపెట్టుటకు ప్రభుత్వంఏర్పరచుటకు సాధ్యమవుతుందో అదిజరిగే వటకూ కమ్యూనిస్టుపార్టీ పోరాడుతుంది. యీ ప్రజాస్వామికసూత్రంమీదే, మీరు పెట్టిన limitations కు లోబడియైనా మేము పోరాడుతాము. మా చేతికివస్తుందని ఖచ్చితంగా

చెప్పుచున్నాను. ఈ మంత్రివర్గంపోతే తప్పకుండా ఈనాడు ప్రతిపక్షంలోయున్న పార్టీ మంత్రివర్గం స్థాపించితీరుతుంది. ఎన్నికలుజరుపుతామన్నారు. కమ్యూనిస్టుపార్టీ ఎన్నికలకు భయపడదు. Communist party Wanchooకు మెమోరాండంఇస్తూ ఒకసంగతిచెప్పింది నిజాయితీ ఐన పార్టీ, ఎన్నికలలో ఆత్మవిశ్వాసంతో ప్రజలమధ్యకు పోగల పార్టీ కనుకనే ఆనాడు Wanchoo వచ్చినప్పుడు ఆంధ్రరాష్ట్రంవచ్చినవెంటనే ఉన్నప్రతినిధులతో ఎసెంబ్లీ ఏర్పాటుచేసి, ఒక సంవత్సరంలోపల ఎన్నికలు జరపాలని చెప్పాము. బెదిరింపుతో ఇక్కడున్న శాసనసభ్యులను భయపెట్టడం ప్రజాస్వామికలక్షణం కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక పోతే ప్రభుత్వం పడిపోతుందేమోనని ప్రతి amendment కూ, ప్రతి cut-motion కూ ప్రభుత్వంతో చేతులుకలుపుటకు ప్రయత్నంచేస్తున్నవారుంటే వారికొక విజ్ఞప్తిచేస్తున్నాను, ప్రతిమనిషీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించినంత మాత్రాన మనంప్రజలకు చేస్తున్న మేలుఏమిటి? బంజరుభూములు పంచాలంటున్నాము. ప్రభుత్వంతరఫునవోటుచేస్తే, రేపుప్రొద్దున ప్రభుత్వంఓడిపోతేఏమవుతుంది? అంటే యీప్రభుత్వంపడిపోకూడదు. యీ ప్రభుత్వం పడిపోకుండాఉండుటకు ప్రభుత్వంతో ఓటుచేస్తూ ఉంటాను కాని ప్రభుత్వం చేసేది నాకు కష్టంగాఉంది అనేవారున్నారు. వీరిద్వారా ప్రజలకు మనంచేయగలిగింది ఏమీలేదు. మనమధ్యనున్న weakness అండగా తీసుకొని మన vacillating position అండగా తీసుకొని మన బెత్తంతో మనల్నే కొట్టే పరిస్థితి కల్పించవద్దు. అందువల్ల ఆంధ్రప్రజలను క్లిష్టపరిస్థితులలో పెట్టడమవుతుందని మనవిచేస్తున్నాను. ఈ సమస్య జాగ్రతగా ఆలోచించాము. ఒక అభిప్రాయానికి రాలేకపోయాం. ఎక్కడ హైకోర్టు పెట్టాలో తెలియదు. ఎక్కడ రాజధానిపెట్టాలో తెలియదు. మదరాసులో ఉండే ఆఫీసులు ఎక్కడపెట్టాలో తెలియదు. Madras లోయుండే హైకోర్టు ఏమవుతుందో తెలియదు. కనీసం మనమైనా వారికి తెలియజెప్పి ఆచరణలో పెట్టించవలసిన అవసరం ఉన్నది. అందరూ యీ cut-motion కు అనుకూలంగా ఓటుచేసి యీ cut-motion నెగ్గించి ఆంధ్రదేశంలో సక్రమ పరిపాలన సుగమంచేసేపద్ధతి అవలంభించాలని ఇక్కడ ఉన్న M. L. A. లకు విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

Mr. SPEAKER:— M. R. అప్పారావుగారు తాను మాట్లాడుటకు అవకాశం ఇవ్వమని కోరారు.

Sri G. LATCHANNA:—అయ్యా! మాకు కూడా అవకాశం ఇప్పించమని కోరుతున్నాం.

Mr. SPEAKER:—ఇంతదూరం వచ్చిన తరువాత చెప్పకపోవడం బాగాలేదు. వేసిన ప్రశ్నే వేస్తూ వుంటే వుద్రేకాలు పెరిగి పోతూ వున్నాయి. అనవసరమైన వాగ్వాదాలు పెరిగి పోతూయున్నవి. వారికి ఒక్కరికే ప్రత్యేక పరిస్థితులలో మాట్లాడుటకు అవకాసం ఇస్తానని చెప్పాను. ఇంకెవరికీ అవకాశం ఇవ్వదలచుకోలేదు.

Sri M. R. APPARAO:—అధ్యక్షా, యీ Capital విషయంలోనే మాట్లాడుదాం అనుకున్నాను. ఇపుడు Congress లో వున్న మేము కొంతమంది రాజధాని విషయంలో differ అయినాము. ఇపుడు ఎందుకు differ అయినాము అంటే Congress ను Vote down చేయాలి అని కాదు. అక్కడవుండే ప్రజాభిప్రాయం ప్రకారం గుంటూరు-విజయవాడ ప్రాంతంలో రాజధాని వుండాలని వున్నది. కాబట్టి ఇది వరలో మేము ఆ ప్రాంతానికి అనుకూలంగా కాంగ్రెసుపార్టీ వారమైనా వోటు

చేశాము. Cut motion Pass అయితే గుంటూరు విజయవాడ రాజధాని రాదు; కర్నూల్లోనే వుంటుంది. గవర్నరుగారి పరిపాలన వస్తుంది. గవర్నరుగారి పరిపాలన వచ్చిందంటే మళ్లా ఎలక్షన్లు వచ్చే వరకు రాజధాని సమస్య తేలదు. ఇక్కడే వుంటుంది. యీ పరిస్థితుల్లో మా కర్తవ్యం ఏమిటి అని ఆలోచించుకున్నాము. ప్రకాశంపంతులు గారు చెప్పినట్లు మళ్ళీ సమావేశంలో non - official day ఏర్పాటు చేసుకుని మనం బెజవాడ గుంటూరుకు వోటు చేస్తే రాజధానిని కర్నూలు నుంచి విజయవాడ గుంటూరుకు తీసుకు వెళ్ళవచ్చు ననుకుంటాను. నావోటుతోనే గెలిచినట్లూ ఓడినట్లూ అనుకుంటున్నారు. అటువంటి భారంపడే అదృష్టం ఎవరికోగాని రాదు. నేను చేసుకున్న నిర్ణయానికి ప్రజలు misunderstand చేసుకోనకుండా చెబుతున్నాను. వోటు చేసేటప్పుడు Conscience బట్టి చేయాలి కాబట్టి గవర్నమెంటు పక్షం తదితర పక్షం అని కాకుండా Conscience బట్టి మాత్రమే వోటు చేస్తున్నాను. Non-official day నాడు కర్నూలు నుంచి విజయవాడ గుంటూరు మారడానికి వోటు చేస్తానని non - official day నాడు వోటుకు పెట్టనిచో No Confidence Motion అయినా support చేస్తానని, non - official day నిర్ణయం binding కాదంటే మనకు మార్గాలు వున్నాయని, యీ వేళ గవర్నమెంటును నేను support చేయదలచుకొన్నానని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

* The Hon. Sri N. SANJEEVA REDDI :— అధ్యక్షా, సంతోషకరమైన యీవార్త విన్నతరువాత ఎదైనా వుపన్యాసం ప్రత్యుత్తర రూపంగా అవసరమా అని నాకు తోస్తోంది. నేను వుపన్యాసం చెప్పడం ద్వారా, యీ చుట్టు ప్రక్కలనున్న వారిని మార్చడం సాధ్యంకాని విషయం. ఇటుప్రక్క వారిని మార్చడానికి కృషిచేద్దామని అనుకున్నాను. యీమార్పు ఇప్పుడు జరగడంవల్ల 2, 3 పాయింట్లకు మాత్రమే సమాధానం ఇస్తున్నాను. ప్రతివారు శ్రీబాగు పాక్టు గురించి మాట్లాడుతున్నారు. శ్రీబాగ్ పాక్టు అనే సంజీవరెడ్డి విశాఖ పట్నానికి ఎందుకు వోటుచేశాడు. శ్రీబాగ్ పాక్టు ఎక్కడకు పోయింది. అంటున్నారు. ఎన్నిపర్యాయాలు చెప్పినా దీన్ని గురించి తిరిగితిరిగి చెబుతున్నారు. ఇందులో ఏదో కుతంత్రం వున్నది అంటున్నారు. ఎవరైనా ఎదైనా అభిప్రాయం చెబితే అది కుతంత్రం, వారి అభిప్రాయాలు మాత్రమే పవిత్రం. నాగిరెడ్డి అనంతపురంలో హైకోర్టు పెడతామని ఇప్పుడు కర్నూలు అంటే అది ప్రజాభిప్రాయం. ఎంతో స్పష్టంగా చెప్పాను. బహిరంగంగా సభలో చెప్పాను. అందులో కుతంత్రం ఏమివుంది? ఇపుడు మళ్లీ చెబుతున్నాను. ఏమిటి యీ ప్రజాభిప్రాయం. ఏమైనా కొలబద్ద, (Scale) థర్మామీటరు వున్నాయా అని అడుగుతున్నాను.

Sri T. NAGI REDDI:— ప్రజలదగ్గర వున్నాయి. మనదగ్గర లేకపోవచ్చు.

The Hon. Sri N. SANJEEVA REDDI :— ప్రజలతరఫున యీ సవాలును తీసుకుంటున్నాను.

Sri K. VEKATANARAYANA DORA:. మీరు అధ్యక్షస్థానానికి వచ్చినప్పుడు చేతుల్లోంచి పైకులులాక్కున్నారు. ఇపుడు అలాంటి దుర్ఘటన జరుగకుండా వుంటుంది అని ఆశిస్తాను.

8th January 1954]

The Hon. Sri N. SANJEEVA REDDI:— వెంకటనారాయణ దదోగారికి అలాంటి అనుమానం ఏమీ అక్కరలేదు. నేనూ నాగిరెడ్డి 20 సంవత్సరాలబట్టి Violent differ అయినా అలాంటి దుర్గతిమాత్రంపట్టలేదు.

Sri K. VEKATNARAYANA DOAR :- ఎవరికి వచ్చినా రాకపోయినా మీ ఇద్దరికి పట్టకూడదని నా అభిప్రాయం.

The Hon. Sri N. SANJEEVA REDDI :— శ్రీబాగ్ పాక్టులోని అంశాలు చదవుకున్నారా అని అడుగుతున్నాను. అందులో రాయలసీమవారి అభిప్రాయం ప్రకారం రాజధాని, హైకోర్టులలో, ఒకదానినివారు కోరుకునే హక్కువున్నది. ఆఅభిప్రాయం వారు నిర్ణయించాలి. రాయలసీమనుంచి ఎన్నికైన 40 మంది సభ్యులువున్నారు. వీళ్ళందరూ కలిసి మాకు రాజధాని కావాలన్నారు. వీరు ప్రజలుకారా ? ప్రజాభిప్రాయాన్ని ప్రకటించడంలేదా అంటున్నాను. కర్నూలు రాజధాని నిర్ణయమైనది. ప్రజాస్వామిక పక్షాలన్నీకలిసి నిర్ణయించుకున్నాయి. 30 వోట్ల మెజారిటీతో కర్నూలునిర్ణయం నెగ్గింది. ఇందులో కుతంత్రం ఏమివున్నదని అడుగుతున్నాను. తరువాత అవినీతిపరులు కొందటి మారడంద్వారా యీగతి పట్టింది యీసమస్యకు. కాంగ్రెసు మారలేదు. యీనాం వరకు అలానేవున్నది. మార్చుకోవలసివస్తే శ్రీబాగ్ పాక్టు ననుసరించే మార్చుకుందాం అన్నాను. రాయలసీమవారిని ఒప్పిస్తాను, వారిసమ్మతితో, ఆంధ్రరాష్ట్రం శ్రేయస్సుకు ఆంధ్రప్రజలశ్రేయస్సుకు, అవసరమైతే మరొకచోటికి మారుదాంఅన్నాను. ఈవూళ్ళో రాజధానిపెడితే గెడ్లుఅంతా బంగారం భోంచేస్తారనే అభిప్రాయంలో వున్నవాణ్ణికాను. నాగిరెడ్డిగారికి తెలుసును. ఆనాడు విశాఖపట్నం పెడతా అని చెప్పాను. ఎంతమంది రెడ్లుఅయినా గుంటూరు, కృష్ణాజిల్లాలలోని ఒక జమీందారుకు సరికారని తెలుసును. మనకు బిల్డింగులకు ఇబ్బందులులేకుండా, తారు అదీ రోడ్లకుపోయకుండా, క్రొత్తరాష్ట్రానికి ఏమీ ఖర్చులేకుండా విశాఖపట్నం రాజధానిగా చేసుకుందాం అని నాగిరెడ్డిగారికి చెప్పాను. ఇది కుతంత్రమా ? ఏ వ్యక్తిఅయినా దీనిని కుతంత్రంఅని ఎలాఅంటాడో నాకు అర్థంకావడంలేదు. విశాఖపట్నం సభ్యులను చీలదీయడానికి విశాఖపట్నం అన్నాను, అని అనడంలో అర్థంవున్నదా అంటున్నాను. నేను ఎక్కడమారాను? జూన్ నెలలో నేను చెప్పాను. అప్పటికి మంత్రినికాను. శాసనసభ్యుణ్ణికూడా కాను. ఆనాడు వినలేదు. పట్టుదలవస్తే విజయవాడ రావాలి. మూడుగంటలసేపు విన్నాను. జవాబుచెప్పడానికి 10 నిముషాలైనాకావాలి. ఎక్కడైనా కుతంత్రం, అవినీతి ఉన్నదనిచెబితే మీరు చెప్పినశిక్షకు తల ఒగ్గుతాను. మొన్న లచ్చన్నగారితో చెప్పాను. •త్మణదాసుగారు Resolution బహిరంగంగానే ఇచ్చారు. రహస్యంలేదు. Speaker గారి చేతికిచ్చారు. 47 తీర్మానాలు మీవి ఒకటిమాది. మాది మొదటవచ్చింది. అదికూడా కుతంత్రమా ? మూడు స్టేటుమెంట్సు చేశారన్నారు. 3 గ్గురు Candidates ఎలక్షన్లో నిలిస్తే ముగ్గురూ గెలుస్తారని చెప్పగలరా ? 3 గ్గురిలో Choose చేసుకుందాంఅని చెప్పాను. ఒకతీర్మానం ఇచ్చాం విశాఖపట్నం, గుంటూరు, విజయవాడలో ఏదో ఒకటి Choose చేసుకుందాం అని, కాదు ఇప్పుడే Choose చేసుకోవాలంటే విశాఖపట్నం పోదాం అన్నాను. "ప్రజాభిప్రాయం" అంటున్నారు. అది మీ Monopoly కాదు. మేమూ ప్రజాప్రతినిధులమే. మమ్ములనూ ప్రజలే ఎన్నుకున్నారు. ప్రజాభిప్రాయానికి తలఒగ్గడానికి సిద్ధంగాఉన్నాను. మాకూ బాధ్యతవున్నది. ఏదో పొరపాటువల్లనో ప్రమాదంవల్లనో కొంతమందిని ఎన్నుకున్నంతమాత్రంచేత అది మీ సొత్తుకాదు, మేమూ జవాబుచెపుతాం.

జవాబుచెప్పడానికి అవకాశంరావాలని ఎదురుచూస్తున్నాం. నాగిరెడ్డిగారు వాంఛూగారికి నివేదిక సమర్పిస్తూ ఒకసంవత్సరంవరకు ఎలక్షన్లు పెట్టవద్దు అన్నారు. అంటే ఒకసంవత్సరంవరకూ ఎలక్షన్లకు వారు సిద్ధంగా లేరన్నమాటేగా.

Sri T. NAGI REDDI :— ఒక సంవత్సరంవరకుసాధ్యంకాకపోవచ్చుఅన్నాను.

The. Hon. Sri N: SANJEEVA REDDI :— అది ఒప్పుకుంటాను. Slight language మార్పు.

Sri T. NAGI REDDI :— On a point of personal explanation, మేము వాంఛూగారితో చెప్పిందేమిటంటే క్రొత్తగా యేర్పడే రాష్ట్రానికి ప్రభుత్వం వుండితీరాలి. కాబట్టి వున్నసభ్యులతోనే అసెంబ్లీని యేర్పాటుచేసి ఒకసంవత్సరంలోగా యెన్నికలు జరిపించాలని అన్నాము.

The Hon. Sri N. SANJEEVA REDDI :—I accept what he says. వాళ్ళు మాట్లాడినంతసేపూ నేనేమీ contradict చెయ్యలేదు. నాకు అవకాశం వస్తుందికదా సమాధానం చెప్పదామని వూరుకున్నాను.

Mr. SPEAKER :— Please finish early.

The Hon. Sri N. SANJEEVA REDDI :— మంత్రిగావున్న నన్ను పూర్తిగా సమాధానం చెప్పకుండా కూర్చోమనడం భావ్యంకాదు. ఈ కాగితం నిండా ఎన్నో విషయాలు వ్రాసుకున్నాను. కొన్నిటికైనా బదులుచెప్పాలికదా! అక్కరలేదంటే కూర్చుంటాను.

Mr. SPEAKER :— మీకు సావకాశం యివ్వడంకోసమే మిగతాసభ్యుల ఉపన్యాసాలు తగ్గిద్దామనుకుంటే, ప్రతిసభ్యుడు లేవడం, మాటిమాటికి personal explanation అంటూ చెప్పడంజరుగుతోంది. సరే మీయిష్టంవచ్చినంత time తీసుకోండి.

The Hon Sri N. SANJEEVA REDDI :— చాలాత్వరలో ముగిస్తాను. వాంఛూగారికేమి చెప్పిందీ వారుచెప్పారు. మేముచెప్పిందేమిటంటే ఇప్పుడున్న సభ్యులతో ప్రభుత్వాన్నియేర్పరచడంకష్టం, కాబట్టి వెంటనే యెన్నికలు జరిపించమని కోరాము. ప్రజాభిప్రాయాన్ని సేకరించి యెన్నికలకు తయారవుతున్నాము. శాశ్వతంగా ఓడిపోతామని అనుకోవద్దు. చక్రం తిరుగుతున్నప్పుడు ఒకప్పుడు మీరు నెగ్గవచ్చు తిరిగి అదిమాపక్షంకావచ్చు. గుణపాఠంనేర్చుతామని గమనించండి. బిల్డింగులకు ఖర్చుచేసిందంతా waste అంటున్నారు. హైకోర్టు ఇక్కడికి రావాలంటున్నారుకదా అప్పుడు Guest House waste అవుతుందా, గుమాస్తాలకు కట్టినయిళ్ళు వేస్టవుతాయా. వూరికేఅన్నారుగాని తీరామేము పెడతామంటే మీరు కాదంటారు. ఏఅనంతపురమో కావాలంటారు. మేము నిర్భయంగా భవిష్యత్తును గురించి ముందుగాచెప్పి తిట్లుతింటున్నాము. మీరు చెపితే దేశాభ్యుదయానికంటారు. మేము చెపితే దేశద్రోహమవుతుంది.

మేము యెన్నికలలో ఓడిపోతామనే భయం లేదు. తగాదాలు లేకుండా జాగ్రత్తగా వ్యవహరిద్దామనుకుంటున్నాము. కాట్రగడ్డవారు Capital విషయమై తీవ్రంగా మాట్లాడారు. సవ్యమైన నిర్ణయం చేసుకోమన్నాను. బెజవాడ

గుంటూరులు వప్పుకోమని అంటున్నారు. 30 వోట్ల మెజారిటీతో చేసిన మా నిర్ణయం సవ్యమైనది కాదుట! ఎవరు నిర్ణయించాలి? సభ నిర్ణయించాలికదా, 30 వోట్ల మెజారిటీతో చేసిన నిర్ణయాన్ని ఎవరు మార్చగలరు? మార్చిలో వచ్చే బడ్జటు సమావేశంలో తిరిగి చర్చిద్దాము. యీ ప్రభుత్వాన్ని పడగొట్టి మీ ప్రభుత్వాన్ని స్థాపిద్దామని మీ ఉద్దేశ్యము. కమ్యూనిష్టులు ప్రభుత్వంలోకివస్తే భూమి పంపకాలు ఎంతమందికిచేస్తారోచూదాము. మేము అన్నింటికీ సిద్ధంగానేవున్నాము. Opposition లో వుండడానికి మేము సంసిద్ధంగా వున్నాము.

శ్రీ పి. వి. జి. రాజుగారు మాట్లాడారు. వారు మాట్లాడింది వారికే తెలియదు. రాయలసీమవారికి మేము ద్రోహం చేస్తున్నామని మద్రాసులో ఒక స్టేటుమెంటు యిచ్చారు. బెజవాడ రాగా భావాలు మార్చుకున్నారు. ఆయన ఏదైన మాట్లాడితే ఎంతో నియమంగా చక్కగా మాట్లాడతారు. ప్రభుత్వాన్ని యేర్పరచడానికి మీతో వస్తారేమో రాజీకిరండి. అదిజరిగే పని కాదు. హైకోర్టు విషయం ఇంకా ముసుగులోవుంది. ఏదో ఒక నిర్ణయానికి వచ్చేవరకు వుండకపోతే యెట్లా? దీల్లో ఎన్నో Complicated decisions వున్నాయి. 3, 4 గంటలు కూర్చున్నా ఒక్కొక్క విషయం తేలడం లేదు. ఏ decisions తీసుకుంటే యే ప్రమాదం వస్తుందోనని ఆలోచిస్తున్నాము. వచ్చే ఫిబ్రవరిలో దీనినిగురించి తప్పకుండా అసెంబ్లీలో పెడతాము. Cabinet decisons ఏది ఎప్పుడు తీసుకోవాలి అనేదానిమీద శ్రీ నాగిరెడ్డిగారు చెప్పారు. ఇంకా నీతిని గురించి మాట్లాడారు. వారిలో ఎంత నీతి వున్నదో ఇతరులలోకూడా అంతే నీతివున్నదని వారు గ్రహించాలి! 'నేను సత్యహరిశ్చంద్రుణ్ణి' అనుకోవడం తప్పు. తప్పులు చేయడం మానవ సహజం. కాని అవినీతిగా ప్రవర్తించకండి. ఫలానా విషయంలో నువ్వు తప్పు చేశావు అని చూపండి సమాధానం చెపుతాను. విశాఖపట్టణానికి Capital ను మార్చడానికి మనకి హక్కుంది. విశాఖపట్టణానికి ఎంతమంది వోటుచేశారో మీకు తెలుసు. రాయలసీమవారి సహకారంతోనే మేము విశాఖకుమారుస్తామని చెప్పాము. దానికి వారు అంగీకరించారు. శ్రీబాగ్ ఒడంబడికలో కూడా ఆవిషయం స్పష్టంగా వుంది. ప్రజలముందుకు పోవడానికి వారికి నచ్చచెప్పడానికి మే మెప్పుడూ జంకలేదు. యీ శాసనసభ వున్నా లేకపోయినా platforms వున్నాయి.

యీ అసెంబ్లీ ఉన్నా లేకపోయినా ప్రచారం చేస్కోడానికి platforms ఉన్నాయి. అక్కడ ఎవరిబలాలువారు చూపించవచ్చు. యీ ప్రభుత్వంతరఫున ఉన్నవాళ్ళు అవసరంవచ్చినప్పుడు వారి బలాబలాలు చూపించడానికి జంకరు. అందుచేత యీ సమస్యను ప్రాజెక్టులు విషయంతో ముడిపెట్టవద్దని నేనుకోరుతున్నాను. మార్చినెల్లో ఎప్పుడో బడ్జెట్ సమావేశానికి వచ్చినప్పుడు తగాయిదాలు ఏమైనాఉంటే తీర్చుకుందాం అని చెపుతున్నాను. ఏ issue అయినాసరే straightగా చెప్పండి అంటున్నాను. ఇప్పుడు మేము ఇళ్లుకడుతున్నాంఅంటే చిన్న ఉద్యోగస్తులకు, గుమాస్తాలకోసం కడుతున్నాం. యీ నాడు మీరు గుమాస్తాలకు ఇళ్ళు అక్కరలేదనడానికి కారణం ఏమిటి? ప్రాజెక్టుల issue అని straightగా వచ్చిననాడు నాఅభిప్రాయం ఇదిఅని చెప్పండి. కాని దీన్ని డొంకతిరుగుడుగాపెట్టి తీసుకురావడం ఏమి న్యాయం? అందుచేత యీ cut-motions

withdraw చేసోక్కండి. దీనివల్ల ప్రమాదం ఏమీలేదు. అలాచేయమని మిమ్మల్ని అందరిని ప్రార్థిస్తున్నాను.

The Hon. Sri T. PRAKASAM :— నేను విస్తారం మాట్లాడనవసరంలేదు. అలా మాట్లాడానికి ఇష్టంలేదు. కాని కొన్ని సంగతులు సభ్యులకు చెప్పవలసిన అవసరం కనిపించింది. ఇది ప్రాజెక్టులకు సంబంధించిన cut-motion దీనివిషయమై విస్తారం తీవ్రమైన చర్చ చేసుకుంటూ వెళ్ళారు. దాన్నుంచి బైటపడ్డం కష్టంఅవుతుంది. యీ cut motion విశ్వాసంతో కూడుకొన్నది ఔనా? కాదా? అని నేను మిమ్మల్ని అడుగుతున్నాను. ఉన్న అభిప్రాయాన్ని యీ స్టేజిలో మార్చుకోకూడదని నేను చెప్పడంకాదు. ఏ విషయానికావిషయం ఏ నిముషంలోఅయినా మార్చుకోవచ్చునని చెప్తున్నాను. నామట్టుకు నేను అప్పుడే 3 పర్యాయాలు మారిపోయానని నాగిరెడ్డి గారికి చెప్పాను. నేను ఏసందర్భంలో ఏమిచేస్తానోనాకే తెలియదు. యీ డిమాండ్పై cut motions ఇచ్చినవారందరు ఏదో తీవ్రంగా మాట్లాడుతూ నేవున్నారు. గవర్నమెంట్ మీద విశ్వాసానికి దీనికి ఏవిధమైన సంబంధంలేకుండా యీ ప్రాజెక్టుల విషయంపై మాట్లాడుతున్నారని చెప్తున్నాను. గవర్నమెంటును పడగొట్టడమే మా వుద్దేశంఅని మిగిలినవాళ్ళుకూడా మాట్లాడారు. అందుచేత ముఖ్యంగా ఆలోచించుకోవలసింది ఒక్కవిషయం మాత్రమే. గవర్నమెంటుమీద, యీపైపున ఉన్నవాళ్ళమీద నమ్మకం ఉందా లేదా అనిఇక్కడవున్న వాళ్ళను నేను అడుగుతున్నాను.

నామీదను విశ్వాసంలేదని మీరు ఇదివరకు చెబితే అది వేరే సందర్భం. చాలా మందికి విశ్వాసంలేదని మాతోసంబంధంలేదని కూడా పేపర్లలో వ్రాసుకొన్నారు. అందుచేత ఈకట్టుమొషన్ మీద ఓటింగ్ తీసుకోనకపూర్వం నామీద విశ్వాసం లేదనేతీర్మానానికి వచ్చారు కనుక విశ్వాసం లేకుండా నేను ప్రభుత్వంలోఉండే వాడినికాను. ఆ విశ్వాసం ఉందోలేదో అని మేము దీనిని మీ అందరిముందు పెట్టాము. మీరు విశ్వాసం లేదని తీర్మానంచేస్తే యీ గవర్నమెంట్ కు నాకు సంబంధంలేదని దీనికి కావలసిన కాగితాలు మీ ముందు దాఖలుచేసి పోతాను. అందుకు మేముసిద్ధంగా కూర్చున్నాం. వాడెవడో యీ గవర్నమెంట్ పోతే ఇంకోగవర్నమెంట్ ఏర్పడుతుందని చెప్పాడు. ఏర్పరచుకోండి వచ్చి. మీకు ఇవ్వడానికే సిద్ధంగాఉన్నాం. బ్రహ్మాండంగా మేము కమ్యూనిస్టుపార్టీ వాళ్ళం అని చెప్పేప్పుడు దానికి భిన్నంగా మీరు యీ వేళనడుచుకొన్నారు. కనుక యీవేళ మీముందు తీసుకురావలసిన కార్యక్రమం ఇది అని మనవిచేస్తున్నాను. నేను vote of confidence లేదనేమాట అనవసరంగావాడాము. ప్రధాన Law Pointsఏవైనా చూచుకున్నాగాని యీవిషయంలో ఏమీ అభ్యంతరంలేదు. విశ్వాసం ఉందాలేదా అని నిర్ధారణ చేసుకున్న తరువాత యీ cut-motion ను ఓటుకు పెట్టమని కోరుతున్నాను.

8th January 1954]

Mr. SPEAKER :—ఇప్పుడు యీ cut-motion ను యిచ్చినటువంటి శ్రీ పుండరీకాక్షాచార్యులుగారు, దానినివారు, యీ cut-motion ను గవర్నమెంటు మీద విశ్వాసరాహిత్య తీర్మానముగా తలుస్తున్నారా? లేకపోతే ordinanry cut-motion గా తీసుకువస్తున్నారా ?

Sri K. KRISHNA RAO:-On a point of order, Sir, యిది No-Confidence motion గా treat చేయడానికి Specific గా rules వున్నవి. దానికి notice యివ్వాలి. దానికి ముందు 25 మంది నిలబడాలి. ఇప్పుడు యీపరిస్థితులలో no - confidence motion గా తీసుకోవడానికి, యిది rules కు విరుద్ధమని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

Sri K. VARADACHARI :— No - Confidence motion కు rules వేరే వున్నవని అందరికీ తెలుసు. Cut motions తెచ్చినప్పుడు, no - confidence కాదు, కాని Censure Motion గా భావించాలి. When you think like that, 'you should ascertain whether the mover deems it as a Censure mottion or a writen motion.

Sri T. NAGI REDDI :— అధ్యక్షులవారు యీ తీర్మానం మీద ఒకరు ఆపార్టీ (Government) తరఫున చెప్పించినంత మాత్రమునసే తెలియదు. యీ తీర్మానము మీద vote చేయవలసిన వాళ్ళము చాలమంది వున్నాము. దానినిగూర్చి మీరు అడిగే ప్రశ్న పంతులుగారు అడగాలి. ఇతరులు యెవ్వరూ అడుగుతే బాగుండదు. దీనిమీద యితరులు యితరుల అభిప్రాయాలుకూడా అధ్యక్షులవారుగమనించి తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri G. LATCHANNA :— యీ ప్రశ్న యిదివరకు మన budget సాంప్రదాయాలు, శ్రీ వరదాచారిగారు చెప్పినపుడు "Reduced by Rs. 100" అనే సాంప్రదాయం వుంది, "Reduced to Rs 100" అని మరొక సాంప్రదాయం వుంది. అధ్యక్షుల వారు రాజ్యాంగ నియమావళి చర్చించి, వారు చెప్పవలసిన విషయం కాని, దీనికి సంబంధించి మా ఆచారిగారు ప్రతిపాదించిన cut-motion యొక్క object ను మనవి చేస్తున్నాను. రాజధాని సమస్య pending లో వుండిపోయింది కాబట్టి, దానినుంచి యీ బడ్జటు ప్రతిపాదనలు చేసుకున్నప్పుడు యిది అంతా పరిష్కారము అయ్యేటట్టుగా చేయాలనే ఉద్దేశ్యము తప్ప, యీకట్టడాలకు యిక్కడ వ్యతిరేకము వుండగా, యిప్పుడు యిది "No-Confidence" అవుతుందో, "Confidence" అవుతుందో అనే ఆలోచన, ఏ హక్కున్నా దీనితో నిమిత్తములేదని మనవిచేసున్నాను. అందుచేత మీరే "Reduced by" అనేదానికి "Reduced to" అనేదానికి తేడా నిర్ణయించ వచ్చునని అంటున్నాను.

Mr. SPEAKER :— I have not given permission to the Hon. Member.

Sri C. V. K. RAO :— On a point of order, Sir.

Mr. SPEAKER :— I have already heard the point of order.

Sri C. V. K. RAO :— I have got a right to raise a point of order.

Mr. SPEAKER :— Yes, but it is not for obstructing the business of the House.

Sri C. V. K. RAO :— Without listening to me, I humbly beg to submit, you connot say like that.

Mr. SPEAKER :— I am calling Sri P. Pundarikakshacharyulu to speak.

Sri. P. PUNDARIKAKSHACHARYULU :— అధ్యక్షా, శ్రీ సంజీవరెడ్డి గారు ఒక demand ను ప్రవేశపెట్టారు. దానిపైన నేను ఒక cut - motion యిచ్చాను. కొందరు దానిని బలపరిచారు. కొందరు వ్యతిరేకించారు దానిమీద పూర్తియైన చర్చజరిగింది. అయితే ఇప్పుడు అప్రస్తుతమైన notice లేకుండా ముఖ్యమంత్రి గారు వారిమీద Confidence Motion, No - Confidence Motion అనే Point తెచ్చారు. ప్రకాశంగారు చేసిన సూచనకు నా cut-motion కు, దానికి దీనికి యెట్టి సంబంధమూలేదు. అందుచేత Confidence Motion గాని, No - Confidence motion గాని rule out చేసి, Cut motion ను vote కు పెట్టమని నేను కోరుచున్నాను.

Sri T. N. Venkatasubba Reddi :— On a point of information, Sir, I would like to know from the Chair if any defeat by the Government on the Demand is a vote of Censure or not.

Mr. SPEAKER :— I am now putting the cut - motion of Sri P. Pundarikakshacharyulu to the vote of the House.

The question is :

"That the allotment of Rs 55,09,700 under Demand XXXVII-Capital outlay on Civil Works be reduced by Rs. 100". the motion was declared lost. A poll was demanded and the House divided thus:

AYES

1. Sri G. Latchanna
2. Sri N. V. Rama Rao
3. Sri B. Gangayya Naidu
4. Sri P. Pundarikakshacharyulu
5. Sri K. Appala Naidu
6. Sri M. Rajeswara Rao
7. Sri Kavali Narayana
8. Sri P. Bapu Naidu
9. Sri A. Venkatasubramaniam
10. Sri D. Dasaradharamaiah Naidu
11. Sri N. Venkatayya
12. Sri M. Pentannaidu

(Ayeas—cont.)

13. Sri T. Nagi Reddi
14. Sri Pillalamarri Venkateswarlu
15. Sri M. Hanumantha Rao
16. Sri K. Venkaiah
17. Sri C. Pulla Reddi
18. Sri G. Bapanayya
19. Sri C. V. K. Rao
20. Sri K. Rajagopala Rao
21. Sri K. Krishna Rao
22. Sri Vavilala Gopalakrishnaiah
23. Sri P. Suryachandra Rao
24. Sri P. V. R. Gajapathi Raju
25. Sri M. Veerabhadram
26. Sri G. Satyanarayana
27. Sri K. Govinda Rao
28. Sri G. Yellamanda Reddi
29. Sri D. Seetharamaiah
30. Sri T. Potha Raju
31. Sri P. Venkatasivaiah
32. Sri Saka Venkata Rao
33. Sri T. Lakshminarayana Reddi
34. Sri G. C. Kondayya
35. Sri K. V. S. Padmanabha Raju
36. Sri V. Sri Krishna
37. Sri Chandra Ramalingaiah
38. Sri M. Lakshmanaswami
39. Sri N. Sivarami Reddi
40. Sri B. Sankarayya
41. Sri G. Rama Rao
42. Sri P. S. Ramachandra Rao
43. Sri K. Subba Reddi
44. Sri M. Bapaiah Chowdary
45. Sri G. Suryanarayana
46. Sri A. Venkatarama Raju
47. Sri V. Rama Rao
48. Sri B. Lakshminarasa Raju
49. Sri P. Rama Rao
50. Sri G. Anjaneyulu
51. Sri G. Joseph
52. Sri M. Narayanaswamy
53. Sri K. Malakondayya
54. Sri K. Pattabhi Ramaiah
55. Sri S. Kasi Reddi
56. Sri D. Lakshmayya

57. Sri K. Ranga Rao
58. Sri P. Syamasundara Rao
59. Sri C. Prabakara Chowdary
60. Sri G. Nageswara Rao
61. Sri P. Narasimha Reddi
62. Sri R. Venkatajagga Rao
63. Sri M. Kune Rao
64. Sri S. Vemaiah
65. Sri K. Venkata Kurmi Naidu

NOES

1. Hon. Sri T. Prakasam
2. Hon. Sri N. Sanjeeva Reddi
3. Hon. Sri K. Koti Reddi
4. Hon. Sri T. Viswanatham
5. Hon. Sri D. Sanjivaiah
6. Hon. Sri S. B. P. Pattabhirama Rao
7. Hon. Sri P. Thimma Reddi
8. Sri N. Sankara Reddi
9. Sri Raja Meka Rangayya Appa Rao Bahadur
10. Sri N. Ramabhadra Raju
11. Sri P. Ranga Reddi
12. Sri T. N. Venkatasubba Reddi
13. Sri L. Lakshmana Das
14. Sri K. V. Vema Reddi
15. Sri B. Krishnamurthy Rao
16. Sri K. Varadachari
17. Sri K. Balanarayana Reddi
18. Sri A. Venkataramaiah
19. Sri Ch. S. R. V. P. Murthi Raju
20. Sri N. V. L. Narasimha Rao
21. Sri K. Venkatanarayana Dora
22. Sri Srimathi Thamma Kotamma Reddi
23. Sri Krishnam Raja Bahadur, Raju V. V.
24. Sri V. C. Chudamani Deo
25. Sri P. Sangam Naidu
26. Sri H. Ramalinga Reddi
27. Sri P. Satyanarayana Reddi
28. Sri G. Nagabhushanam
29. Sri P. Venkataswami Reddi
30. Sri T. Malayya
31. Sri Y. V. Krishna Rao
32. Sri K. V. Ramesam
33. Sri K. Adikesavalu Naidu

(Noes—cont.)

34. Sri D. Ramabrahmam
35. Sri H. Satyanaryana Dora
36. Sri T. C. Atchannaidu
37. Sri K. Suryanarayana
38. Sri P. Gopalakrishna Reddi
39. Sri K. Chenchurama Naidu
40. Sri D. Narayana Raju
41. Sri D. Basivi Reddi
42. Sri Srungarm
43. Sri R. B. V. Sudarsana Varma
44. Sri M. Doraikannu
45. Sri P. Gunnayya
46. Sri P. Venkatasubbayya
47. Sri Thota Ramaswamy
48. Sri G. Sivasankara Reddi
49. Sri S. Narayanappa
50. Sri K. Santhappa
51. Sri Ch. Indrayya
52. Sri K. Shanmugam
53. Sri K. Bapanna Dora
54. Sri K. Srinivasulu
55. Sri K. Ramaiah Chowdary
56. Sri Y. Audinarayana Reddi
57. Sri R. Lakshmi Narasimham Dora
58. Sri P. Kotaiah
59. Sri M. Venkatasubba Reddi
60. Sri K. Veeranna Padal
61. Sri C. Subbarayudu
62. Sri Raja Sagi Suryanarayana Raju
63. Sri P. Chinnamma Reddi
64. Sri K. Ramaiah
65. Sri V. Chidanandam
66. Sri K. Ramamurthy
67. Sri M. Sudba Reddi
68. Sri Bojja Appalaswami
69. Sri B. Ramakrishna Reddi
70. Sri K. Venkata Setty.

NEUTRAL

1. R. Siddanna Gowd.

Ayes : 65; Noes ; 70;

The motion was lost.

Mr. SPEAKER :— The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 55,09,700 under Demand XXXVII - Capital Outlay on Civil Works"

The motion was carried and the Demand made.

Mr. SPEAKER :— I now adjourn the House to meet again at 9 A. M. on Saturday, 9th January 1954.

The House then adjourned.

III PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

U. O. Note. 15251-A/53-6, Development Department, dated 5th January 1954. Statement showing the assets and liabilities of the three apex institutions, the Andhra State Handloom Weavers' Co-operative Society, Limited, the Andhra Co-operative Bank, Limited and the Andhra Co-operative Central Land Mortgage Bank, Limited.

G. V. CHOWDARY,
Secretary to the Assembly.

APPENDIX

[Vide answer to question No. 59 asked by Sri T. Lakshminarayana Reddi at the Meeting of the Legislative Assembly on 8th January 1954, page 145 supra.]

The following are the non-official visitors to the sub-jails in the Anantapur district noted against them.

Sri Sreenivasulu Dr. Sanduru Sreeramulu	Sub-jail, Anantapur
Sri K. Thirumala Rao Sri K. Virupakshappa	Sub-jail, Kalyandrug
Sri D. T. Subramanyam Sri Sanda Narayanappa	Sub-jail, Uravakonda
Sri G. Ramaiah Sri K. B. Gnanananda Sarma	Sub-jail, Gooty
Sri G. Subbarayadu Sri P. Sadasivaiah	Sub-jail, Tadpatri
Sri A. Ramaseshaiah Sri Jagga Babiah	Sub-jail, Dharmavaram
Sri K. Hanumantha Rao Sri C. Nagendriah	Sub-jail, Penukonda
Sri T. Jayakeerthi Sri D. Bheemiah Setty	Sub-jail, Hindupur
Sri K. Vasudeva Rao Sri M. Abdul Rashid	Sub-jail, Madakasira
Sri T. Suryanarayana Chetty Sri S. Khasim Sahim	Sub-jail, Kadiri

PAPER LAID ON THE TABLE OF THE HOUSE

DEVELOPMENT DEPARTMENT.

Kurnool, December 21, 1953.

On 3rd December 1953, when the Andhra State Co-operative Societies (Reconstitution and Formation) Bill, 1953, was taken up for consideration, the Minister for Planning and Public Health assured the members of the Assembly that the assets and liabilities of the three apex institutions, the Andhra State Handloom Weavers' Co-operative Society, Limited, the Andhra Co-operative Bank, Limited and the Andhra Co-operative Central Land Mortgage Bank, Limited, as on the date of their constitution will be furnished to the members. The statements of these institutions are accordingly appended.

S. G. APPA RAO NAIDU,
Deputy Secretary to Government.

APPENDIX.

FINANCIAL STATEMENT OF THE ANDHRA CO-OPERATIVE BANK ON 5TH SEPTEMBER 1953.

CAPITAL AND LIABILITIES.

		RS.	A.	P.
1	Share Capital	8,70,000	0	0
2	Statutory Reserve Fund	23,02,286	9	0
3	Bad Debts Reserve	55,599	2	0
4	Building Fund	27,493	12	6
5	Dividend Equalisation Fund	14,504	2	0
6	Common Good Fund	15,458	2	6
7	Reserve Fund Deposits of Central Banks ...	20,48,415	5	7
8	Fixed Deposits	5,28,020	0	0
9	Call and Short Deposits	2,00,000	0	0
10	Current accounts	8,08,533	7	8
11	Staff Security Deposits	33,350	0	0
12	Loan transferred from Madrass State—			
	(*a*) Co-operative Bank (A/C. Demand Loan form R. B. I.)	1,35,23,767	5	5
	(*b*) Co-operative Bank (A/C, Procurement Loans from I.B.I.)	12,28,260	5	0
	(*c*) Co-operative Bank (Ch. Manure Loans from I.B.I.)	2,89,000	0	0
13	Loan due to Madras State Co-operative Bank Limited	1,33,43,159	1	6
14	Interest payable on C/Deposits ...	713	8	0
	Interest payable on C.B. Res. Fund Deposits	10,224	12	0
	Interest payable on staff security deposits...	222	4	0
	Interest payable on fixed deposits ...	1,683	12	0
	Interest payable on call deposits ...	727	6	0
15	Overdue interest suspense	0	9	0
16	Subsidy payable to Central Banks ...	8,500	0	0
	Total ...	3,53,09,922	8	2

FINANCIAL STATEMENT OF THE ANDHRA CO-OPERATIVE BANK, LIMITED, VIJAYAVADA.

AS ON 5TH SEPTEMBER 1953.

PROPERTY AND ASSETS.

		RS.	A.	P.
1	Loans to Central Banks	51,44,195	5	0
2	Loans to Societies	25,20,000	0	0
3	Hundi Loans to Central Banks	2,21,41,500	0	0
4	Overdrafts	40,37,438	7	2
5	M. C. C. L. M. Bank debentures	11,45,505	0	0
6	Shares :			
	Iudustrial Finance Corporation, New Delhi	80,000	0	0
	Co-operative Fire and General Insurance Society, Madras	62,500	0	0
7	Interest Receivable :			
	On Madras Co-operative Central Land Mortgage Bank debentures	13,288	4	0
	On Hundi Loans	95,345	13	0
	On other Loans	49,122	11	0
	On overdrafts	18,643	11	0
8	Dividend accrued on shares	2,383	5	0
	Total ...	3,53,09,922	8	2

FINANCIAL STATEMENT OF THE ANDHRA HANDLOOM WEAVERS CO-OPERATIVE SOCIETY, LIMITED, VIJAYAVADA, AS ON 31ST AUGUST 1953

Serial number	Properties and Assets.	Amount. RS.	Total RS.
(1)	Cash due from Madras State Handloom Weavers' Co-operative Society, Limited.		1,61,233
(2)	*Investments*—		
	1. Government Securities at cost (face value Rs, 4,53,000 reserve provided for deduction of Rs, 28,992) ...	4,52,110	
	2. Debenture in Co-operative Land Mortgage Bank, Limited, at cost (face value Rs. 3,55,000 — Reserve provided for reduction of Rs. 44,730	3,53,875	
	3. Reserve Fund invested	2,70,863	
	4. Shares in other institutions ...	15,30,000	
	5. Shares in Guntakal Mills adjusted from Madras Co-operative Spinning Mills	7,59,900	
			33,66,748
(3)	*Outstanding Income*—		
	Interest accrued on investments ...		8,019
(4)	Lorry account		4,185
(5)	Furniture and Fittings Account ...		86,063
(6)	*Stocks on Hand*—		
	1. Yarn stock at emporia and godowns	12,95,496	
	2. Cloth stock at emporia and godowns	15,02,766	
	3. Yarn in transit	68,066	
	4. Cloth in transit	26,414	
			28,92,742
(7)	*Sundry debtors*—		
	Rent advance		1,256
(8)	Branch Accounts		2,43,105
(9)	Value of un-used stationery		2,500
(10)	Shares in Assets doubtful of realisation and amount claimed set apart and due from re-constituted society		2,31,573
(11)	*Loss upto* 31-8-1953.		
	Excess liabilities over assets		2,03,517
		Total ...	72,00,941

FINANCIAL STATEMENT OF THE ANDHRA HANDLOOM WEAVERS' CO-OPERATIVE SOCIETY VIJAYAVADA, AS ON 31st AUGUST 1953.

Serial number and capital and liabilities.	Amount.	Total.
	RS.	RS.
(1) Share Capital		2,39,936
(2) *Amouut overdrawn from banks—*		
1. Imperial Bank of India loan on Government guarantee ...	15,00,000	
2. Imperial Bank of India loan on the security of Government Bonds and Debentures of C.L.M.B. ...	6,06,673	
3. Reserve Bank of India loan through Madras State Co-operative Bank, Madras	13,90,000	
4. Cash Credit from Madras State Co-operative Bank, Madras ...	6,21,166	
		41,17,839
(3) Security Deposits of Employees and others		1,33,453
(4) Branch Accounts		7,290
(5) Bad Debts Funds		1,67,185
(6) Scholarship and Research Fund ...		69,487
(7) Price Fluctuation Fund		17,20,103
(8) Undisbursed profits of previous years ...		10,387
(9) Common Good Fund		12,001
(10) Reserve Fund		4,00,236
(11) *Reserve Accounts.*		
1. General Reserve	1,75,566	
2. Bad Debts Reserve	38,102	
3. Reserve for outstanding liabilities ...	9,739	
4. Reserve for Government Promisory Notes	28,992	
5. Reserve for C.L.M.B. Debentures ...	44,730	
6. Reserve for Wool	5,488	
7. Reserve for Furniture and Fittings	20,287	
		3,22,904
(12) Employees Welfare Fund... ...		120
		72,00,941

ASSETS AND LIABILITIES OF THE ANDHRA CO-OPERATIVE CENTRAL LAND MORTGAGE BANK AS ON 31st AUGUST 1953

LIABILITIES.

Particulars.	Rs.	A.	P.
Share Capital—Banks	10,67,900	0	0
Share Capital—Individual	12,700	0	0
Debentures	2,76,94,000	0	0
Deposits.			
Reserve Fund of Banks	3,71,737	13	3
Bad debts Reserve of P.L.M.Bs. ...	6,519	13	5
E.P.F. of P.L M.Bs.	76,711	6	1
Loan Deposits of P.L.M.Bs.	11,470	14	10
Security Deposit of P.L.M.Bs.	45,233	15	7
Security Deposit of C.L.M.B. staff ...	11,440	0	0
Building Fund of Banks	...		
Loans from Revolving Fund	13,245	10	0
Loans from Government Temporary Accommodation	25,13,613	0	0
Interest Payable (Debentures)	3,06,940	10	0
Accrued Interest on Depreciation on Rebate	17,023	4	9
Unclaimed interest Warrants	...		
Unclaimed interest D. Warrants ...	...		
Sundries Suspence due by bank ...	2,224	13	9
Share depreciation of P.L.M.Bs	...		
Debenture Remn. Suspence	100	0	0
Bills due (Contingencies)	...		
Cost of Government staff	...		
Cost of audit	...		
Deficit to E.P.F.C L.M.B.	...		
Madras State Co-operative Bank Overdraft ...	...		
Reserves			
Statutory Reserve	10,70,362	12	7
Bad debt Reserve	1,84,023	0	5
Depreciation Reserve	1,04,631	12	2
Debenture Redemption Reserve... ...	1,12,250	0	0
Other Funds-Equalistion Fund	5,578	0	6
Common Good Fund	1,791	0	3
Reserve for Telephone	...		
Fund for subsidies	6,511	5	6
Total ...	3,36,36,009	5	10
Profit for 1952-54 and for 2 months in 1953-54 Bouns and dividend	1,94,384	11	0
	3,38,30,394	0	10
Plus * ...	1,01,283	2	7
Total ...	3,39,31,677	3	5

* Represents surplus allotted to the Andhra Co-operative Central Land Mortgage Bank consequent on the break up of figures in the Balance Sheet.

ASSESTS AND LIABILITIES OF THE ANDHRA CO-OPERATIVE CENTRAL LAND MORTGAGE BANK AS ON 31st AUGUST 1953—*cont.*

ASSETS

	Particulars.	Rs.	A.	P.
(1)	Cash on hand (Banks)	...		
(2)	Loans to Banks from Rev. Fund	2,48,58,345	11	3
(3)	Loans to Banks (Reserve Fund)	11,953	8	3
(4)	Investments Sinking Fund Security ...	66,75,754	3	11
(5)	Cash	41	1	4
(6)	Accrued Investment on loans	4,58,842	4	0
(7)	Overdue Interest	25,885	5	0
(8)	Government Subsidy	36,190	8	0
(9)	Suspense recoverable	1,924	6	5
(10)	Sinking Fund a/c accrued investment ...	57,091	2	0
(11)	Reserve Fund Investment Securities ...	8,45,351	15	6
(12)	Cash Investment Securities	15	13	7
(13)	Shares	2,25,000	0	0
(14)	Deb. Redemption Investment (Security) ...	1,01,000	0	0
	Cash	25	0	0
(15)	General Security	6,43,491	8	0
(16)	Cash	67	0	3
(17)	Accrued Interest R. F. A/c	10,185	5	0
(18)	Accrued on call deposits	...		
(19)	Furniture	6,397	11	11
(20)	Brokerage	...		
(21)	Shares-CCP-Works and Fire and General Insce.	...		
		3,39,57,562	8	5
	Less everdue Interest	25,885	5	0
	Total ...	3,39,31,677	3	5